RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :197 శుక్రవారం , నవంబర్ 07, 2025, పేజీలు -20 వెల :5/-

## మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్



ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరిక

తెలంగాణ పత్రిక ప్రతినిధి :న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ విజయం సాధించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఎందుకంటే మమ్దానీ ఓటమికి శయశక్తుల కృషి చేశారు. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. -మిగతా2లో

## అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు



చర్చలు ఫలించకుంటే యుద్ధం తప్పదన్న ఖవాజా ఆసిఫ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి :ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్ననేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల తో 2లో

## నాకే ఈ పరిస్థితి ఎదురయితే..



సామాన్యుల గతేం కాను: మెక్సికో అధ్యక్షురాలు

మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులకు గురైన విషయం తెలిసిందే. మిచొకాన్‌లో ప్రజలతో మాట్లాడుతుండగా..వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి బహిరంగంగా తాకుతూ ఆమెను ముద్దుపెట్టుకోవడానికి ప్రయత్నించాడు.దేశ అధ్యక్షురాలు -మిగతా2లో

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

### గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు

### గెలవడం కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లకే అవసరం

### ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్‌ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్‌ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్‌ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్‌ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. -మిగతా2లో









## డీఎస్పీలకు శిక్షణ కార్యక్రమం

### ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు.రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు. -మిగతా2లో



## చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని సాధించారు

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్‌ను టీమిండియా కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ముంబాయి వేదికగా జరిగిన ఫైనల్ పోరులో దక్షిణాఫ్రికా టీంను 52 పరుగులతో తేడాతో ఇండియా చిత్తు చేసింది. దీంతో మహిళల జట్టుపై దేశవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. అదే విధంగా బుధవారం పీఎం ప్రధాని మోడీ టీం సభ్యులను ఆహ్వానించి అభినందించారు. తాజాగా భారత్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఉమెన్స్ టీంను ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించి అభినందించారు. చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని సాధించారని కొనియాడారు. -మిగతా2లో

## చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య




తెలంగాణ పత్రిక ప్రతినిధి : అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపో తు ఒంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్న ంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచి వేస్తో ంది.ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమ స్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపో యినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకో వడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? మిగతా2లో

# చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తగదు

- జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి
- చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు
- ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
- బిఆర్‌ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం

వివరాలు2లో



## డ్రగ్స్ ఓవర్ డోస్‌తో వ్యక్తి మృతి

- రాజేంద్రనగర్‌లో విషాద ఘటన

తెలంగాణ పత్రిక ప్రతినిధి : డ్రగ్స్ భూతం యువతను పట్టిపీడిస్తోంది. ఎంతో భవిష్యత్తు ఉన్న అనేక మంది డ్రగ్స్ భూతానికి బలైపోతున్నారు. తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటూ తల్లి దండ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారు. -మిగతా2లో




## బండి బోరబండ ప్రచారానికి అనుమతి నిరాకరణ




- పోలీసుల తీరుపై మండిపడ్డ బిజెపి శ్రేణులు

తెలంగాణ పత్రికప్రతినిధి:జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా చేయనున్న ప్రచారంలో భాగంగా బోరబండలో బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మీటింగ్‌కు పోలీసులు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం బండి సంజయ్ మీటింగ్ గురువారం సాయంత్రం కొనసాగాల్సి ఉంది. తాజాగా ఆయన మీటింగ్ కు పర్మిషన్ -2లో

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

### తిరిగటి 12న జరపాలని నిర్ణయం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. -మిగతా2లో

## తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే: తుమ్మల



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు-2లో

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎసిబి సోదాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. పలు ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఎపిలో ఇప్పటికే పెద్ద ఎత్తున సోదాలు సాగాయి. ఈ క్రమంలో నగరంలోని మూసాపేట్, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో డాక్యుమెంట్స్ రైటర్స్ లేనిదే రిజిస్ట్రేషన్ పక్రియ జరగట్లదవే వరుస ఫిర్యాదుల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనీఖీలు నిర్వహించినట్టు తెలిపారు హైదరాబాద్ ఏసిబి డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.. ప్రజల నుంచి వచ్చిన కంప్లైంట్ లకు బలం చేకూరే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనీఖీలు చేసే సమయంలో 15మందికి పైగా డాక్యుమెంట్ రైటర్స్ ఆఫీస్ లోనే స్లాట్ బుకింగ్ కన్నా పదుల లంఖ్యలో ఎక్కువ డాక్యుమెంట్స్ తో ఉండడంపై అధికారులు దృష్టి పెట్టారు. ఒక డాక్యుమెంట్ రైటర్ వద్ద దొరికిన 10వేల రుపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో అన్నకోణంలో దర్యాప్తు చేస్తున్నామని,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ ఉండడంపై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నినాద్



# డీఎస్పీలకు శిక్షణ కార్యక్రమం

**-మొదటి పేజీ తరువాయి:** ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రెట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్స్‌లెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని సాధించారు

**-మొదటి పేజీ తరువాయి:** అంతిమ పోరులో విజయం సాధించిన టీంతో ఉండటం చాలా ఆనందంగా ఉందని, ప్రపంచ వ్యాప్తంగా టీమిండియా విజయాన్ని భారతీయులు వేడుకగా జరుపుకుంటారని, జట్టు సభ్యులంతా ఇదే ఆటతీరతో దేశానికి కీర్తీ ప్రతిష్ట మరిన్ని తీసుకురావాలని తాను ఆశిస్తున్నానని భారత మహిళల క్రికెట్ జట్టుతో అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము అన్నారు. ఆ తర్వాత టీమిండియా జెర్సీని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బహుమతిగా టీం సభ్యులంత కలిసి అందజేశారు.

## చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య

**-మొదటి పేజీ తరువాయి:** వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది.ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

**-మొదటి పేజీ తరువాయి:** దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

# చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తగదు

**-మొదటి పేజీ తరువాయి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది.ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.

# మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్

**-మొదటి పేజీ తరువాయి:** 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ విజయం సాధించాడు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ చైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుందని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బ్జడెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.

## నాకే ఈ పరిస్థితి ఎదురయితే..

**-మొదటి పేజీ తరువాయి:** దేశ అధ్యక్షురాలు నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. ఈ ఘటనపై క్లాడియా తాజాగా స్పందించారు. ఈ మేరకు తనపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు పెట్టారు. ఈ ఘటన మెక్సికోలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులను ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. 'పురుషాధిక్యత, లైంగిక వేధింపులతో దేశంలోని మహిళలు ఇప్పటికీ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈరోజు దేశ అధ్యక్షురాలైన నాకే ఇలా జరిగితే.. మన దేశంలోని యువతుల పరిస్థితి ఏంటి..? మహిళల వ్యక్తిత్వాన్ని దుర్వినియోగం చేసే హక్కు ఏ వ్యక్తికీ లేదు' అని క్లాడియా పేర్కొన్నారు.

## అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

**-మొదటి పేజీ తరువాయి:** శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్-పాక్ మధ్య మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన శాంతి చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా 11 మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ క్రమంలోనే తాలిబన్ సైన్యం పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దాంతో పాకిస్థాన్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగింది. అప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

# డ్రగ్స్ ఓవర్ డోస్‌తో వ్యక్తి మృతి

**-మొదటి పేజీ తరువాయి:** ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో తరచుగా డ్రగ్స్ పట్టుబడటం కూడా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో ఒక విధంగా సిటీలోకి డ్రగ్స్ ఎంటరవుతూనే ఉంది. తాజాగా డ్రగ్స్ తీసుకుని ఓ వ్యక్తి మరణించడం సంచలనంగా మారింది. డ్రగ్స్ ఓవర్ డోస్‌తో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. రాజేంద్రనగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మొబైల్ రిపేర్ బిజినెస్ చేస్తున్న అలీ డ్రగ్స్‌కు బానిసగా మారాడు. డ్రగ్స్ తీసుకోకుండా ఉండలేని పరిస్థితికి వచ్చాడు. ఈ క్రమంలో నిన్న ఒక అపార్ట్‌మెంట్‌లో అలీ డ్రగ్స్ సేవించాడు. అయితే డ్రగ్స్ ఓవర్ డోస్‌గా తీసుకోవడంతో అలీ ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలిసిన వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు అలీకి డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరి దగ్గర తీసుకున్నాడు? అలీకి డ్రగ్స్‌ను ఎవరు విక్రయించారు? అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## బండి బోరబండ ప్రచారానికి అనుమతి నిరాకరణ

**-మొదటి పేజీ తరువాయి:**తాజాగా ఆయన మీటింగ్ కు పర్మిషన్ ఇవ్వకపోవంతో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణుల మండిపడుతున్నాయి. కాంగ్రెస్ తమపై కుట్రలు చేస్తోందని, కనీసం ప్రచారం చేసుకోనివ్వకుండా ఇలా పర్మిషన్ కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే తమ సభకు అనుమతి ఇచ్చి రద్దు చేయడమేంటని బీజేపీ ఎన్నికల ఇంఛార్జీ ధర్మారావు ప్రశ్నించారు. కచ్చితంగా సాయంత్రం బోరబండలోనే మీటింగ్ జరిపి తీరుతామని స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వెల్లడించారు.

## నేటి కేబినేట్ భేటీ వాయిదా

**-మొదటి పేజీ తరువాయి:** నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

# 38వరోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

**-40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కక పోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడింది.

## రేవంత్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఆగ్రహం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ముస్లింల పట్ల బెదరింపు ధోరణితో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, అతనిపై చర్య తీసుకోవాలని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, మహ్మద్ షకీల్, బీఆర్ఎస్ నేతలు ప్లలె రవికుమార్, కిశోర్ గౌడ్, సల్మాన్‌ఖాన్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ మైనార్టీ నేతలు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలపై జరుగుతున్న దాడులు, ముస్లింలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు. ముస్లింలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డికి వేర్వేరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మైనార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.

## తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే: తుమ్మల

**-మొదటి పేజీ తరువాయి:** పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం (నవంబర్ 6) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల.. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.

# కామారెడ్డి కలెక్టరేట్‌లో ఓ మహిళా హల్ హల్ చల్

**-మహిళపై పోలీస్ కేసు నమోదు**

కామారెడ్డి , నవంబర్ 6, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఇంఛార్జి కలెక్టర్ హోదాలో వచ్చానంటూ నకిలీ ఉత్తర్వులతో ఓ మహిళ హంగామా సృష్టించిన ఘటన కామారెడ్డి కలెక్టరేట్ లో చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఇ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్ కు చెందిన ఓ మహిళా మంగళవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి తన తండ్రి, ఇతర కుటుంబ సభ్యులతో వచ్చింది. తనను కామారెడ్డి కలెక్టర్ గా నియమించారని తన ఛాంబర్ ఎక్కడ అంటూ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగింది. కార్యాలయంలో ఉన్నతాధికారులు ఎవరు లేకపోవడంతో కిందిస్థాయి అధికారులు డీఆర్వో మదన్ మోహన్ కు సమాచారం అందించారు.



ఆయన వచ్చాక సదరు మహిళ వద్ద ఉన్న ఉత్తర్వులను పరిశీలించగా నకిలీ ఉత్తర్వులుగా అనుమానించారు. దానితో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సదరు మహిళపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఉత్తర్వులను ప్రభుత్వానికి పంపించామని, పై నుంచి ఆదేశాలు వచ్చాక తమ నిర్ణయం చెబుతామని డీఆర్వో మహిళకు తెలిపారు. కాసేపు ఛాంబర్‌లో కూర్చొని వెళ్లిపోయాక అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి సీసీ కెమెరాల ఆధారంగా తూప్రాన్ వద్ద మహిళను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో 2020 నుండి గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అవుతుందని, ఉద్యోగం వచ్చిందని కుటుంబ సభ్యులను నమ్మించేందుకే ఈ ప్రయత్నం చేసిందని తేలింది. దీంతో మహిళ పై చీటింగ్ కేసు పెట్టి ఆమెకు నోటీసులిచ్చి పంపించారు. ప్రస్తుతం ఈ ఘటన కామారెడ్డి తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించింది. గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యే ఒక మహిళా ఏకంగా కలెక్టర్ గా పోస్టింగ్ ఇచ్చారని ఏకంగా కలెక్టర్ కార్యాలయంలోనే హంగామా సృష్టించడం సంచలనం రేపింది.

# షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోలో చేరికలు

కామారెడ్డి, నవంబర్ 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాబర్ అయన అనుచరులు బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాధన్ మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య ,



రాజేందర్ , డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి , హాజ్ కమిటీ చైర్మన్ కుశ్రు పాషా , మాజీ డిప్యూటీ మేయర్



బాబా ఫసిఉద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యాభిషేకాలు

మఠంపల్లి, నవంబర్ 6(తెలంగాణ పత్రిక)

మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు గురువారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి. కార్తీక మాస సందర్భంగా స్థానిక శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు విశేష అర్చనలు



నిర్వహించబడినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. దేవాలయం అన్నదానంలో 130 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను ప్రభుత్వంచెల్లించాలి

కామారెడ్డి, నవంబర్ 6, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిష్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి పరిపాలన అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు, స్కాలర్షిప్లను విడుదల చేయకపోవడంతో ఒకవైపు విద్యార్థులు మరొకవైపు యాజమాన్యాలు,అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని,వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్ ఫీజుబకాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు పోరు యాత్రలో స్వయంగా పాల్గొని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ వ్యతిరేక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని,వెంటనే ప్రభుత్వం ఆత్మ విమర్శ



చేసుకుని పూర్తి ఫీజు బకాయాలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు,వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారికి సంబంధించిన సర్టిఫికెట్లను కళాశాలల నుండి పొందలేకపోతున్నారని యాజమాన్యాలు బకాయిలు వచ్చిన తర్వాత సర్టిఫికెట్లను ఇస్తామని అంటున్నాయని దీనివలన ఉన్నత ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతున్నారని అన్నారు. వేలాదిమంది అధ్యాపకులు వివిధ కళాశాలలో పనిచేస్తున్నారని వారికి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందుల్లోకి వెళ్లిపోవడం జరిగిందని ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బకాయిల విడుదల కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రకటించి కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.విజిలెన్స్




దాడుల పేరుతో కళాశాలలను బెదిరించడం సరికాదని ఫీజుబకాయలను పూర్తిగా చెల్లించిన తర్వాత ఎలాంటి దాడులు చేసిన విద్యార్థి సంఘం స్వాగతిస్తామని అన్నారు ఫీజుల బకాయిలు అడిగినప్పుడు మాత్రమే విజిలెన్స్ దాడులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుకు వచ్చాయా మరి రెండు సంవత్సరాల నుండి ఎందుకు దాడులు చేయలేదని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల ద్వంద వైఖరిని మానుకోవాలని లేకపోతే టిఆర్ఎస్ పట్టిన గతే కాంగ్రెస్ పార్టీ పడుతుందని విషయాన్ని గుర్తుతెరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ బాధ్యులు మోతె రాజిరెడ్డి,రాష్ట్ర నాయకులు చౌట గణేష్,తోట మనోహర్ పటేల్, జహీరాబాద్ పార్లమెంట్ బాధ్యులు అంజల్ రెడ్డి,సతీష్,రాజు,నవీన్, సందీప్,రమేష్,నందకిషోర్ లు పాల్గొన్నారు

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం

**- అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి.**

**- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 6.

ఈరోజు కొండాపూర్ డివిజన్, శ్రీరామ్ నగర్ కాలనీలోని రామాలయం ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బిక్ష ఏర్పాటు చేసిన శ్రీకాంత్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చెప్పట్టి నిత్య పూజలు, ధ్యానాలతో ఆ స్వామి వారి కృప కటాక్షాలు అందరిపై ఉంటాయన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటేపల్లిరమణారెడ్డి



భిక్నూర్, నవంబర్ 06, ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదిగా కళ్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల ను లబ్ధిదారులకుపంపిణీ చేశారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో 34చెక్కులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది, ఈకార్యక్రమంలో ఎమ్మార్వో సునీత, ఆర్ ఐ ,బాలయ్య, మండల పరిషత్ సూపర్డెంట్, రవీందర్ కుమార్, భిక్నూర్ గ్రామ పంచాయతీ కార్యనిర్వణ అధికారి, మహేష్ కుమార్ గౌడ్ , బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, ఉపాధ్యక్షులు అరిగే నర్సింలు ,జిల్లా కోశాధికారి రెడ్డిగారి రమేష్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్ ,పొన్నల రంజిత్, నరేందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మదన్మోహన్

కామారెడ్డి ,నవంబర్ 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి కి సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్ లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు శుభాకాంక్షలు తెలి పారు.

## సేవా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలి

**-జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్**

**-పదోన్నతిపై జిల్లాకు వచ్చిన హెడ్ కానిస్టేబుళ్లు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు**



జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) నవంబర్ 6

పదోన్నతి బదిలిలో బాగంగా నిజామాబాద్ ,అదిలాబాద్ జిల్లాల ను0డి జగిత్యాల జిల్లా కు బదిలీ అయిన 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు ఈ రోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్,నవంబర్ 6, (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బోరబండ పరిధిలో మధురానగర్ కాలనీలో బూతులలో గడప గడపకు ప్రచారంలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నేతలందరూ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కడియం పరమేష్, బాలేముల సైదులు, పాల్వాయి నాగరాజ్,పూజారి నరసయ్య కాంగ్రెస్ నాయకులందరూ గెలుపు కొరకు మద్దతుగా ప్రచారం చేయడం జరిగింది.

## జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆతికం రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి కంటెస్టేడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణ పరామర్శ

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 06, తెలంగాణ పత్రిక



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్ లో జర్నలిస్ట్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ , కుటుంబానికి ఇటీవల వారి నాన్న మరణించగా కంటెస్టేడ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్,ప్రవీణ్ రాజ్ ,రాజేష్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ళైన కాంగ్రెస్ సర్కార్ ఒక్క మంచి పని చేయలేదు

-ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్‌పల్లి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డితో కలసి గురువారం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ వారు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని, రెండేళ్లు గడిచిన ఒక్క మంచి పని చేయలేదన్నారు. కాంగ్రెస్ చేస్తున్న విధ్వంసాన్ని ప్రజలు ఇప్పటికే గమనించి తిరిగి కేసీఆర్ పరిపాలన రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎల్ఎండి కాలనీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు

తెలంగాణ పత్రిక నవంబర్ 6 కరీంనగర్ జిల్లా ప్రతినిధి




ఈరోజు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా స్థాయి రగ్బీ పోటీలలో ప్రతిభ కనబరిచిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీ లో పదవ తరగతి చదువుతున్న నిర్విఘ్న అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది అలాగే పదవ తరగతి చదువుతున్న శృతి అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రొక్కం భాస్కర్ రెడ్డి గారు పిడి బన్సీ లాల్ ను మరియు విద్యార్థినులను అభినందించారు.

## రోడ్ల కి ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించండి



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 06

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నుండి వేములవాడ నుంచి లక్ష్మీపురం,అయ్యోరుపల్లి నుంచి రామన్నపేట, రత్నంపేటకు వెళ్లే రహదారి మధ్యలో రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా పనికిరాని తుమ్మ చెట్లు, పిచ్చి చెట్లు రోడ్డుకు ఆనుకొని ఉండడంవల్ల ఇటువైపుగా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు, ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాత్రి సమయంలో అయితే పెద్ద వాహనాలు వస్తే ద్విచక్ర వాహనదారులకు వెళ్లే పరిస్థితి లేకుండా ప్రమాదాలకు నిలయంగా మారే పరిస్థితిలు ఇక్కడ దాపురించినాయి. జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికార యంత్రాంగం రోడ్డుకు ఇరువైపులాఉన్న పనికిరాని చెట్లను తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రభుత్వ అధికార యంత్రంగానికి, రోడ్ల భవనాల శాఖ అధికారి యంత్రాంగానికి పత్రికా ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురుజాల శ్రీధర్,విజ్ఞప్తి చేయడం జరుగుతుంది..

## జన్నారెడ్డి గీతారెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యాస జనతా రెడ్డి

నూతనకల్ నవంబర్ 6 (తెలంగాణ పత్రిక)



నూతనకల్ మండలం పెద్దనెమిల గ్రామానికి చెందిన దేశముఖ్ కీర్తిశేషులు జన్నారెడ్డి సుధీర్ రెడ్డి సతీమణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి మాతృమూర్తి కీ,,శే,, గీతా రెడ్డి ఇటీవల మరణించినారు. అందులో భాగంగా హైదరాబాద్ లో వివేక్ రెడ్డి నివాసంలో గీతా రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యాస జనతా రెడ్డి, సోమిరెడ్డి మల్లారెడ్డి,సామ రాజశేఖర్ రెడ్డి మరియు JVR(కాంగ్రెస్) యువసేన నాయకులు భాషపంగు వినయ్ ,భాషపంగు మహేష్ ,వెంపటి ప్రశాంత్, వెంపటి అభిరామ్,బత్తుల గణేష్, వెంపటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల కి ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించండి

-మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి..

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 06, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నుంచి లక్ష్మీపురం,అయ్యోరు పల్లి నుంచి రామన్నపేట, రత్నంపేటకు వెళ్లే రహదారి మధ్యలో రోడ్డుకు ఇరువైపులా ఇష్టానుసారంగా పనికిరాని తుమ్మ చెట్లు, పిచ్చి చెట్లు రోడ్డుకు ఆనుకొని ఉండడంవల్ల ఇటువైపుగా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు, ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాత్రి సమయంలో అయితే పెద్ద వాహనాలు వస్తే ద్విచక్ర వాహనదారులకు వెళ్లే పరిస్థితి లేకుండా ప్రమాదాలకు నిలయంగా మారే పరిస్థితిలు ఇక్కడ దాపురించినాయి. జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికార యంత్రాంగం రోడ్డుకు ఇరువైపులాఉన్న పనికిరాని చెట్లను తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రభుత్వ అధికార యంత్రంగానికి, మరియు రోడ్ల భవనాల శాఖ అధికారి యంత్రాంగానికి పత్రికా ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురుజాల శ్రీధర్,విజ్ఞప్తి చేయడం జరుగుతుంది..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపిని గెలిపించండి కేంద్రమంత్రి

- ప్రచార కార్యక్రమంలో కేంద్ర సహాయక మంత్రి శ్రీనివాస్ వర్మ.
- ప్రచారంలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 6.





ఓయూ కాలనీ లోనీ ,ఎంప్రెస్ టవర్స్, స్వత్తవ మాగ్నస్ అపార్ట్మెంట్ వాసులతో నిర్వహించిన ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కేంద్ర సహాయక మంత్రి శ్రీనివాస్ వర్మ , చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా షేక్ పేట్ డివిజన్, ఓయూ కాలనీ లోనీ ,ఎంప్రెస్ టవర్స్, స్వత్తవ మాగ్నస్ అపార్ట్మెంట్ వాసులతో నిర్వహించిన ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కేంద్ర సహాయక మంత్రి వర్యులు శ్రీనివాస్ వర్మ,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ గత పదేళ్ల లో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లు ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు, ఈ కాంగ్రెస్ గడిచిన 2 ఏళ్ల పాలనలో పేద ప్రజలను హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సెటిలెంట్లు , దందాకు పాల్పడుతున్నారు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు, దేశం , రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న, అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్న, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని, సంస్కరణలను , బడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఓటు వేసే ముందు ఒకసారి ఆలోచించి ప్రతి అపార్ట్మెంట్ వాసులు, గేటెడ్ కమ్యూనిటీ వాసులు ముందుకు వచ్చి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని, మీతో పాటు మీ బంధువులు, సన్నిహితులు , శ్రేయోభిలాషులు అందరికి చెప్పి ఓటు హక్కు ను వినియోగించుకుని , మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తు పై వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, స్థానికనాయకులు, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు. సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.

## బీసీ యువజన సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులుగా గంధసిరి బిక్షపతి నియామకం

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (నవంబర్ 6)



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రనికి చెందిన గంధసిరి బిక్షపతి ముదిరాజ్ ను బీసీ యువజన సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులుగా నియమిస్తూ నిమక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంధసిరి బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ గత 3 సం. నుండి ముదురాజ్ కుల సంఘాములో పని చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చినందుకు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్, బీసీ యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు గొట్టె మహేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కమలాపూర్ మండలంలో బీసీ కులాలను ఐక్యం చేసి మండలంలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ తాను స్వచ్ఛందంగా సేవలందిస్తానని ఆయన తెలిపారు.

# పురాతన దేవాలయ జీర్ణోద్ధరణ ప్రారంభం

-సనాతన ధర్మ విశిష్టత భావితరాలకు స్ఫూర్తి

AIOTRT

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 6 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని సారాయి ప్రాంతంలో, పోస్ట్ ఆఫీస్ పక్కన గల సుమారు వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన దేవాలయ కట్టడ జీర్ణోద్ధరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని అఖిల భారత ప్రాచీన దేవాలయాల జీర్ణోద్ధరణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. భావితరాలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మ విశిష్టతను తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. జీర్ణోద్ధరణ పనులను సంస్థ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డా. సమత ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ జాతీయ కన్వీనర్ రవికుమార్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శుభారంభం చేశారు. ఈ మహోన్నత కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జీర్ణోద్ధరణ కమిటీ సభ్యులు, పారిశ్రామిక ప్రముఖులు, భక్తులు పాల్గొని దేవాలయ పునరుద్ధరణలో భాగస్వాములుగా మారారు.

# చీమల భయంతో యువతి ఉరివేసుకుంది

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 6 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. నవ్య హోమ్స్‌లో నివసిస్తున్న ద్యావనపెల్లి మనీషా (25) అనే యువతి చీమల భయంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ౹ 2022లో మనీషా వివాహం మంచిర్యాల వాసి చిందం శ్రీకాంత్ (35)తో జరిగింది. దంపతులకు మూడేళ్ల కుమార్తె అన్వి ఉంది. ఉద్యోగ కారణంగా రెండున్నర సంవత్సరాల క్రితం దంపతులు అమీన్పూర్‌లోని నవ్య హోమ్స్‌కు వచ్చి నివాసం ఉంటున్నారు. మనిషాకు చిన్నప్పటి నుంచే చీమలంటే తీవ్ర భయం (మైర్మేకోఫోబియా) ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం శ్రీకాంత్ విధులకు వెళ్లగా, సాయంత్రం ఐదు గంటల ముప్పై నిమిషాల సమయంలో ఇంటికి చేరి చూసేసరికి మెయిన్ డోర్ లోపల నుండి గడియపెట్టి ఉండడంతో చుట్టుపక్కల వారి సహాయంతో తలుపు బద్దలు కొట్టి లోనికి వెళ్లగా మనీషా ఫ్యానుకి చీరతో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. ప్రక్కనే ఒక పేపర్‌పై “శ్రీ, ఐ యామ్ సారీ… ఈ చీమలతో బ్రతకడం నా వల్ల కాదు. అన్వి జాగ్రత్త. అన్నవరం, తిరుపతి 1116 రూపాయలు. ఎల్లమ్మ వడి బియ్యం మర్చిపోకు” అని రాసి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మా అనాథ వృద్ధులకు దినసరి వినియోగ వస్తువుల వితరణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 6




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అభాగ్యుల అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రతి దినం వృద్ధులకు అవసరమైన వస్తువుల కిట్లను చీకోడు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ సాయబు గారి నారాగౌడ్ గురువారం వృద్ధులకు కిట్లను వితరణతో పాటు ఉదయం అల్పాహారం పండ్లు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అన్ని సేవల కన్నా వృద్ధుల సేవ చాలా పవిత్రమైనదని, కష్టమైనదని ఇలాంటి సేవ చేయడం అందరికీ సాధ్యం కాదని ఆశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత నర్సయ్యగౌడ్ ఆశ్రమమును స్వచ్ఛందంగా నడుపుతున్నందుకు అభినందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బంగ్లా సుదర్శన్ గౌడ్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# బైపాస్ రోడ్డు పనులు ఆలస్యం ... ప్రజలకు ఇబ్బందులు

**ఇల్లంతకుంట, నవంబర్ 6 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బైపాస్ తారు రోడ్డు ఆనుకుని రెండు వైపులా చేపట్టిన సీసీ రోడ్డు పనులు నెలలు గడిచినా పూర్తి కాలేదు. పనులు నత్తనడకన సాగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వివేకానంద చౌరస్తా నుంచి ఎస్సీ కాలనీ చివరి వరకు రహదారి పనులు సగం వరకు మాత్రమే పూర్తి కాగా, వాహనాలు ఎదురెదురుగా రావడం ప్రమాదాలకు దారితీస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మండలానికి వచ్చినప్పుడు ఈ రహదారి దుస్థితి గమనించలేదా అని గ్రామస్తులు ప్రశ్నించారు.





రోడ్డుపై పేరుకుపోయిన మట్టి, దుమ్ము కారణంగా రహదారి పక్క ఇళ్లలోకి దుమ్ము చేరి ప్రజలకు ఇబ్బందిగా మారిందని వారు తెలిపారు.పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరినా స్పందన లేకపోవడంతో గ్రామస్థుల్లో అసంతృప్తి నెలకొంది. సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పత్తి కొనుగోలు చేయక పోవడం తో రైతుల ఆందోళన

**వాంకిడి, నవంబర్ 6 (తెలంగాణ పత్రిక):-**

పత్తి కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోడ్డెక్కారు. మండల కేంద్రంలోని పాత ఆర్టిఓ చెక్‌పోస్ట్ సమీపంలోని జివిపి జిన్నింగ్ మిల్ వద్ద సిసిఐ అధికారులు 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తిని కొనరని తెలపడంతో రైతులు 363 రాజీవ్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. అకస్మాత్తుగా వచ్చిన వర్షాల వల్ల తేమ శాతం పెరిగిందని, 10 నుండి 20 శాతం తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చేవరకు వెనక్కి తగ్గబోమని



హెచ్చరించారు. దీంతో రోడ్డు మీద తీవ్ర ట్రాఫిక్ జాం కావడంతో పరిస్థితి దిగజారిపోయింది. సమాచారం అందుకున్న ఎస్సై దుర్గం మహేందర్ పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకుని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. అనంతరం సిసిఐ అధికారులతో చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రైతుల కష్టాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ బండే తుకారాం మరియు మండల రైతులు కోరారు.

# బీసీ రిజర్వేషన్లు సాధించేదాకా పోరాటం ఆగదు







**-బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష**

**పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష**

**పెద్దపల్లి,ఆర్సి నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)**

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలైన బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా చేపట్టిన ఉద్యమం పట్ల పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష తన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు.బీసీ మౌన దీక్షతోపాటు పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ నూతన కమిటీ నియామకం సందర్భంగా గురువారం పట్టణంలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,అనంతరం మౌన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, బీసీలందరూ అంతర్గతంగా తమ బలాన్ని గుర్తించుకుని,ఐక్యతను చాటాలని,ఒక్క తాటి మీదకి వచ్చి గల్లీల నుంచి ఢిల్లీ వరకు తమ గొంతును బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు.42% శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.కొందరు తమ హక్కులను కాలరాసేందుకు,ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజనాల పేరిట ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని విమర్శించారు.బీసీలు అందరూ మేల్కొని,తమ హక్కులైన 42 శాతం రిజర్వేషన్లను తామే సాధించుకునే శక్తిని నిరూపించాలని ఉద్ఘాటించారు.ఈ ఉద్యమాన్ని గ్రామ,గల్లీ స్థాయి నుంచి ప్రతి గడపకూ తీసుకువెళ్లేందుకుగాను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లవేణి శంకర్,జిల్లా మహిళా కన్వీనర్ గా సిరవేన స్వప్న,జిల్లా కన్వీనర్లుగా శైలేంద్ర కొమరయ్య యాదవ్,దెల్ల భూమేష్, గుడ్ల సమ్మయ్య,మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్ ను నియమించినట్లు ప్రకటించారు. ఈ మేరకు వారికి దాసరి ఉష నియమాక పత్రాలను అందజేశారు.రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.ఈ మౌన దీక్షకు జిల్లా దళిత సంఘాల నాయకులు కూడా పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ నాయకులు నల్లవేణి శంకర్,శిలారపు పర్వతాలు యాదవ్, సలేంద్ర కొమురయ్య, సిలవేరు స్వప్న,మంద భాస్కర్ యాదవ్,శివంగారి సతీష్,కావేటి రాజగోపాల్,బొంకూరి సురేందర్ సన్నీ, ఆక్కపాక తిరుపతి,తాండ్ర సదానందం,కంకటి శ్రీనివాస్, భూమేష్,మిట్టపల్లి శ్రీనివాస్,పోసాని శ్రీనివాస్,జ్యోతి,సిపల్లి రవీందర్ తోపాటు తదితర బీసీ,ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**-జిల్లాలో 70 శాతం మార్క్ ఔట్ పూర్తి**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-తంగళ్ళపల్లి మండల పరిధిలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం**

**తంగళ్ళపల్లి నవంబర్ 06(తెలంగాణ పత్రిక)**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.తంగళ్ళపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్,మండేపల్లి,చింతలపల్లి,రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,కేకే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని,దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు



చేస్తున్నదని తెలిపారు.ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మిగతా లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని,త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు.

**అందుబాటులోకి తీసుకురావాలి**

తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న తహసీల్ కార్యాలయ భవనాన్ని ఇంచార్జి కలెక్టర్



పరిశీలించారు.త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అలాగే రాళ్ళపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు.ఎంతమంది విద్యార్థులు ఉన్నారు.విద్యార్థులకు అందిస్తున్న బోధన,మౌలిక సదుపాయాల తీరుపై ఆమె ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి,వైస్ చైర్మన్ నర్సింగ్,హౌసింగ్ పీడీ శంకర్,మండల ప్రత్యేక అధికారి,డీపీఓ శర్ఫుద్దిన్,తహసిల్దార్ జయంత్,ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో

# జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**భిక్నూర్, నవంబర్ 06 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కిసాన్ విభాగం అధ్యక్షులు కుంట లింగారెడ్డి, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, ఈ నేపథ్యంలో శ్రీనగర్ కాలనీ లో పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఐటీ శాఖమంత్రి దుద్దిర్ల శ్రీధర్ బాబు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపునకు పార్టీ నాయకులు కృషి చేయాలని తెలుపుతూ, ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు హైస్కూల్ లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణి



**(తెలంగాణ పత్రిక)కూసుమంచి, నవంబర్ 6:**

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, బ్రీత్ హాస్పిటల్ ప్రముఖ వైద్యుడు డాక్టర్ గోపగాని సురేందర్ గురువారం పరీక్ష ప్యాడ్స్ లను పంపిణి చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్స్ లను పంపిణి చేసినట్లు సురేందర్ తెలిపారు. పాఠశాలలో చదువుకుని డాక్టర్ అయ్యానని, ప్రభుత్వ పాఠశాలలో చదువు తల్లి ఒడి లాంటిదని చెప్పారు. విద్యార్థి దశలోనే కష్టపడి చదవాలని, తద్వారా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపగాని కమలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకు పోరాడుదాం



**తెలంగాణ దినపత్రిక నవంబర్ 6.**

సిపిఐఎంఎల్ మాసలైన్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మల గంగాధర్ మాట్లాడుతూ 1 00 సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో స్వాతంత్రియ సాధన కోసం లక్షలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. డీవీకే కృష్ణన్న. కామ్రేడ్ యాదగిరి. రాయల. రవన్న. రాయల చంద్రశేఖర్.శావలం సాయిల్ అన్న పిట్ల ఎల్లన్న కుమారస్వామి. పడాల రాములు భూమి,భక్తి విముక్తి కోసం పోరాడారు కొన్ని ఫలితాలు సాధించుకున్నారు. ఆ క్రమంలోనే దేశానికి స్వతంత్రం వచ్చిందని కానీ ఆ ఫలితాలను దేశంలోని కొద్దిమందిగా ఉన్న పెట్టుబడిదారులు, దోపిడీదారులు స్వార్థపరులు అనుభవించడం ఇది బాధాకరమైన విషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దేశంలోని సమస్యలు ముఖ్యంగా రైతు ,కార్మిక , యువజన పరిష్కారం కాలేదు తమ హక్కుల కోసం రైతులు రైతు కూలీలు అందరు ఐకమత్యమై ఉద్యమంలో పాల్గొని భవిష్యత్తు ఉద్యమాలకు సహకరిస్తారని కోరుతున్నాం ఇందులో సిపిఐ ఎంఎల్. ప్రజా పందా మాస్ లైన్. బోధన్ డివిజన్ నాయకులు. పుట్టి నాగన్న. పార్వతి రాజేశ్వర్. సుల్తాన్ సాయిలు. షేక్ నసీర్. సిద్ధ పోశెట్టి ఎడపల్లి.మండల. నాయకులు శ్రీపతి మల్లేష్. కాషా రవి. కొండంగల. సుదర్శన్ . పశువుల గోపాల్. కొంద్ర భూమయ్య. తో పాటు. తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు.



ఏటూరునాగారం(ములుగు) నవంబర్6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

గురువారం వెంకటాపూర్ మండలములోని లక్ష్మీదేవిపేట గ్రామము నందు గల ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా నడుపుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, దళారులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని, ఎప్పటికప్పుడు ట్యాబ్ నందు రైతుల వివరాలు నమోదు చేసి మద్దతు ధర మరియు బోనస్ ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాప్యం చేసినచో తక్షణమే చర్య తీసుకోకపోవడం జరుగుతోందని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు బి.రాంపతి, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో నిబంధనలు ఉల్లంఘించిన టిప్పర్ సీజ్

-అదనపు ఎస్పీ శేషాద్రిణి రెడ్డి ముమ్మర తనిఖీలు



వేములవాడ, నవంబర్, 06, తెలంగాణ పత్రిక:



వేములవాడ పట్టణ పరిధిలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా, నిర్లక్ష్యంగా టిప్పర్‌లో డస్ట్ తరలిస్తూ ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఒక వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్‌కి తరలించడం జరిగిందని, ఎంవీ యాక్ట్ (మోటారు వాహనాల చట్టం) ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి తెలిపారు. భారీ వాహనాల్లో డస్ట్, గ్రావెల్, కంకర తరలించే సందర్భాల్లో అవి ప్రజలపై పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, లేని యెడల వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆమె వెంట వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి రాజంపేట గాలి పోచమ్మ ఆలయ అభివృద్ధికి జగ్గారెడ్డి రూ . 1లక్ష 116. విరాళం



సంగారెడ్డి నవంబర్ 06 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి:

సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట గాలి పోచమ్మ ఆలయ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి రూ. 1 లక్ష 116 రూపాయల విరాళం అందించారు ఈ విరాళాన్ని ఆలయ కమిటీ కి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబలపల్లి శ్రీనివాస్థార అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు జగ్గారెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ రాజంపేట అభివృద్ధికి ఆలయ సహకారం ఉండాలని ఆకాంక్షించారు ఈ సంగారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారికి రాజంపేట ఆలయ నిర్వహించారు రుణపడి ఉంటామని అలాంటప్పుడు ఆయన చేసిన సహాయాన్ని మర్చిపోలేము అని రాజంపేట కాలనీవాసులందరూ కలిసికట్టుగా పని చేస్తామని కూడా హామీ ఇచ్చారు. ఇలాంటి ఆలయానికి జగ్గారెడ్డి విరాళాలు ఇవ్వడం మూలంగా గాలి పోచమ్మ దేవాలయం కూడా ఆయనకు చల్లగా చూడాలని వారు ఆరోగ్యంగా ఉండాలని రాజంపేట లోని ప్రజలందరూ కోరుకున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

-పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి

కోదాడ : నవంబర్ 06(తెలంగాణ పత్రిక)



ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి డిమాండ్ చేశారు. స్థానిక లాల్ బంగ్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో డి రవి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు అండదండగా ఉంటామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలలు గడుస్తున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం దేనికి నిదర్శనం అని వారు ప్రశ్నించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల గురించి చూసి చూడనట్లు వివరించడం మూలంగా విద్యార్థులు యువకులు కలిసి టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు నేడు అదే విధానాలు కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థి యువకులు కలిసి రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. విద్యార్థులకు రావాల్సినటువంటి 8200 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలు, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల ఉద్యమాల మూలంగా దసరా, దీపావళి సందర్భంగా కొత్త బడ్జెట్ విడుదల చేస్తామని చెప్పి యాజమాన్యాలను మభ్యపెట్టిన ప్రభుత్వం నేటి వరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించటం అంటే విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యా సంస్థలు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) పూర్తి మద్దతు తెలియజేసి ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మెనూ ప్రకారం భోజనం లేదు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 06:



ఏనుకూరు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం అందించడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం నాడు వెజిటబుల్ కర్రీ తో మరియు సాంబార్ తో వడ్డించగలరని మెనూలో ఉండగా సాంబార్ మాత్రమే పిల్లలకు ఇస్తున్నారని పిల్లలు తెలిపారు. ప్రతిరోజు వేర్వేరు రకాల పప్పులు, కూరలు, గుడ్లు అందించాలన్న నియమాలను పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. విద్యార్థులు “గుడ్లు ఇస్తామంటారు కానీ తరచూ ఇవ్వడం లేదు” నెలకి ఒకటి రెండు సార్లు మాత్రమే గుడ్డు ఇస్తున్నారని తెలిపారు. పాఠశాల యాజమాన్యం దీనిపై స్పందించకపోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు అధికారులు వెంటనే విచారణ జరిపి, మెనూ ప్రకారం భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పౌర హక్కుల సంఘం 3వ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ను

-ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వి. సంగం అడ్వకేట్, ఆవిష్కరణ

తెలంగాణ దినపత్రిక నవంబర్ 6



రాష్ట్ర పౌర హక్కుల సంఘం, ( సి ఎల్ సి ) తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు నవంబర్ నెల 8, 9 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన నేపథ్యంలో భోధన్ గురువారం రోజున పౌర హక్కుల సంఘం 3వ రాష్ట్ర మహాసభ పోస్టర్స్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వి. సంగం అడ్వకేట్ ఆవిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వి. సంగం అడ్వకేట్, ఉపాధ్యక్షులు గుర్రం జలంధర్, విరభద్రయ్య, న్యాయవాది, భోధన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వి.సంగం మాట్లాడుతూ పౌర హక్కుల సంఘం గత ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో బలమైన పౌర హక్కుల ఉద్యమాన్ని నిర్మిస్తూ త్యాగాలతో ముందుకు సాగుతున్నదని. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యమం ఒకవైపు నిర్బంధాన్ని ఎదుర్కొంటూనే, హక్కుల ఉద్యమాన్ని నిర్మించడంలో ముందు వరుసలో ఉన్నదని అన్నారు. హక్కుల ఉద్యమంలో పోరాడుతూ ఎంతోమంది నేతలు ప్రాణా లర్పించారు. రాజ్యం భూటకపు ఎన్కౌంటర్. లలో ఉద్యమకారులను హత్యలు చేసిందని, ఇప్పటి వరకు జరిగిన ఎన్కౌంటర్ లపై సుప్రీం కోర్టు న్యాయమూర్తిచే విచారణ చేయించాలని, వాటికీ కారకులైన వారిపై కేసులు నమోదు చేయాలని అన్నారు. జీవించే హక్కు ,భావ ప్రకటనా స్వేచ్ఛకై పౌర హక్కుల సంఘం పోరాడుతున్నది. మరోవైపు ప్రభుత్వ.వర్గాలు ప్రాంతం,జాతి,మతం, కులాల పేరుతో కొనసాగిస్తున్న అన్ని రూపాల్లోని అణచివేతను హక్కుల సంఘం ప్రశ్నిస్తూన్నది మధ్యభారత ఆదివాసి ప్రాంతాల్లో ఎయిర్ బాంబింగ్ ద్వారా అమాయక ఆదివాసీలను, ఆదివాసీ మహిళల పట్ల అరాచకాలను పౌర హక్కుల సంఘం. ఖండిస్తున్నది. మధ్య భారత దేశంలో దట్టమైన అడవుల్లో విస్తారమైన కనిజ సంపదను దోచుకోవడానికే ఆదివాసీలను అడవి నుండి తరిమివేయడానికే ప్రభుత్వం భూటకపు ఎన్కౌంటర్స్ పాల్పడుతుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన 1/70 చట్టం, ఐదవ షెడ్యూల్ పేసా చట్టం అమలు చేయాలని ప్రభుత్వం ఉల్లంగిస్తున్నదని అన్నారు. మరోవైపు ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా, ఆదివాసీ ప్రాంతాలలో మొహరించిన పోలీస్ బలగాలను ఎత్తివేయాలని పోరాడుతున్న ప్రజల న్యాయమైన డిమాండ్ ను గౌరవించని డిమాండ్ చేస్తుంది. రాజ్యాంగం కల్పించిన హక్కులకు ప్రభుత్వాలు జవాబుదారీగా ఉండి అమలు చేయాల్సిన నైతికత ప్రభుత్వాలపై ఉంది. నవంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులపాటు జరిగే 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థులు,ప్రజలు, ప్రజాస్వామిక వాదులు హక్కుల కార్యకర్తలు, పౌర సమాజం పాల్గొనాలని పిలుపునిచ్చారు .

# సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు యుఎస్ఎఫ్ఐ విద్యార్థుల మహాధర్నా

సంగారెడ్డి నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)ప్రతినిధి:




సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ యొక్క ధర్నా మా యొక్క ఫీజు రియంబర్స్మెంట్ సగం అన్న ఇచ్చేవరకు కళాశాలలు నడవనివ్వమని వారు డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఇష్టం ఇస్తామని మోసం చేస్తున్న ప్రభుత్వానికి గుర్తింపు ఉండేలా తగిన గుణపాఠం చెప్తాను మనీ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం మహాధర్నా నిర్వహించడం జరిగినది. యొక్క కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపకార వేతనాల బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. విద్యార్థులతో ఆడుకోవడం ఏమిటని రాష్ట్ర ప్రజలు కూడా గమనించాలని ఇలాంటి అప్పుడు అందరు సహకరించి విద్యార్థులకు మేలు చేసే విధంగా ఉండాలని ఉపకార వేతనాలు బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహించవద్దని ఎప్పటికప్పుడు విద్యార్థులు తప్పకుండా ఉపకార వేతనాలు కానీ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ తప్పకుండా చెల్లించి తీరాలని వారు డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. అనంతరం సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు.

# జేత్వన్ బౌద్ధ విహార్‌లో ఉచిత ట్యూషన్ ప్రారంభం

వాంకిడి, నవంబర్ 6 (తెలంగాణ పత్రిక):-





వాంకిడి మండల కేంద్రంలోని జేత్వన్ బౌద్ధ విహార్‌లో మంగళవారం రాత్రి 8 గంటలకు బోధిసత్వ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని “పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ” ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. విద్యార్థుల విద్యా ప్రగతికి తోడ్పడే లక్ష్యంతో ఈ ట్యూషన్ సెంటర్ ప్రారంభించామని (బోధన గురువు) దుర్గం సందీప్ తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6.00 గంటల నుండి 7.00 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ఈ ట్యూషన్ సెంటర్‌లో అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బోధన అందించబడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ట్యూషన్ అనంతరం బుద్ధ వందన కార్యక్రమాన్ని రమేష్ ,దేవాజీ ఆధ్వర్యంలో చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ,ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్, సమాజ అధ్యక్షులు , శ్యామ్ రావు లహుజి దుర్గం,ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు దుర్గం కిరణ్, విఠల్ , డోంగ్రే రమేష్, మహాత్మా దేవాజి, విద్య సాగర్ ,దుర్గం మిలింద్, రాంటెకే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

**-ఫీజు బకాయిలు వచ్చేవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాం**

**-రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్06,తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి పరిపాలన అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు పర్లపల్లి రవీందర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గడిచిన నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు, స్కాలర్షిప్లను విడుదల చేయకపోవడంతో ఒకవైపు విద్యార్థులు మరొకవైపు యాజమాన్యాలు,అధ్యాపకులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని,వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్ ఫీజుబకాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు పోరు యాత్రలో స్వయంగా పాల్గొని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ




వ్యతిరేక విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని,వెంటనే ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకుని పూర్తి ఫీజు బకాయాలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు,వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారికి సంబంధించిన సర్టిఫికెట్లను కళాశాలల నుండి పొందలేకపోతున్నారని యాజమాన్యాలు బకాయిలు వచ్చిన తర్వాత సర్టిఫికెట్లను ఇస్తామని అంటున్నాయని దీనివలన ఉన్నత ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోతున్నారని అన్నారు. వేలాదిమంది అధ్యాపకులు వివిధ కళాశాలలో పనిచేస్తున్నారని వారికి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందుల్లోకి వెళ్లిపోవడం జరిగిందని ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బకాయిల విడుదల



కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రకటించి కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.విజిలెన్స్ దాడుల పేరుతో కళాశాలలను బెదిరించడం సరికాదని ఫీజుబకాయలను పూర్తిగా చెల్లించిన తర్వాత ఎలాంటి దాడులు చేసిన విద్యార్థి సంఘం స్వాగతిస్తామని అన్నారు ఫీజుల బకాయిలు అడిగినప్పుడు మాత్రమే విజిలెన్స్ దాడులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుకు వచ్చాయా మరి రెండు సంవత్సరాల నుండి ఎందుకు దాడులు చేయలేదని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల ద్వంద వైఖరిని మానుకోవాలని లేకపోతే టిఆర్ఎస్ పట్టిన గతే కాంగ్రెస్ పార్టీ పడుతుందని విషయాన్ని గుర్తుతెరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ బాధ్యులు మోతె రాజిరెడ్డి,రాష్ట్ర నాయకులు చౌట గణేష్,తోట మనోహర్ పటేల్, జహీరాబాద్ పార్లమెంట్ బాధ్యులు అంజల్ రెడ్డి,సతీష్,రాజు,నవీన్, సందీప్,రమేష్,నందకిషోర్ లు పాల్గొనడం జరిగింది.

# సంగారెడ్డిలో టీపీసీసీ అధ్యక్షుడు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం

సంగారెడ్డి నవంబర్ 06 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి:

సంగారెడ్డి లోని ప్రభుత్వ అతిథి గృహం వద్ద బుధవారం రాత్రి జరిగిన సదర్ సమ్మేళనంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ, గొల్ల కురుమలకు సుడా చైర్మన్ పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంజనేయులుకు సుడా చైర్మన్ పదవి ఇచ్చేందుకు సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మరియు మంత్రివర్యులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. అట్టహాసంగా జరిగినటువంటి సదర్ సమ్మేళనంలో జగ్గారెడ్డి దున్నపోతును ఎక్కి కార్యకర్తలను ఉత్సవ పరిచారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి కార్యకర్తలను ఉత్సవ పరుస్తూ అనంతరం ఆయన ముత్యాలు చేస్తూ చిందులేస్తూ శ్రీకృష్ణుని కీర్తిస్తూ పాటలు పాడారు. ఈ సదర్ సమ్మేళనం వైభవంగా సంగారెడ్డిలో జరగడం ఇది మొదటిసారి



అని ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొని సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి అప్పుడు ప్రతి సంవత్సరం జరిగే సమ్మేళనంలా



కాకుండా ఈసారి అట్టహాసంగా జరగడం ఘనంగా సంగారెడ్డి పట్టణ ప్రజలు ఉత్సవంగా పాల్గొన్నారు. గొల్ల కురుమలకు జరిగే ఈ సదరు ఉత్సవాలను కార్తీక పౌర్ణమి రోజు పెట్టడం ఆనందంగా ఉందని కూడా సంతోషం వ్యక్తం చేశారు.

# పాలిటెక్నిక్ కళాశాల తరలింపును ఆపాలి

**-గిరిజన విద్యార్థులకు అన్యాయం చేస్తే ఊరుకోం.**

**-మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గా ..**

మణుగూరు నవంబర్5, తెలంగాణ పత్రిక

మణుగూరు లోని జి.ఎం.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల ను వచ్చే విద్యా సంవత్సరం కృష్ణసాగర్ అడవి ప్రాంతానికి తరలించేందుకు ప్రయ త్నాలు జరుగుతున్నాయని,మాజీ జడ్పి టిసి పాల్వంచ దుర్గ ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనకకు తీసుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి, రాష్ట్ర సాంకేతిక విద్యా కమిషనర్ కి,ముఖ్య మంత్రి కార్యాలయానికి, విద్యాశాఖ మంత్రి, గవర్నర్ కు వినతి పత్రాలు అందజేసి నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా దుర్గ విలేకరులతో మాట్లాడారు. కళాశా లలో తరలిస్తే విద్యార్థులకు దూరాభారం



అవుతుందని, గ్రామీణ విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడం కోసం ఏర్పాటుచేసిన కళాశాలతో విద్యార్థులకు సింగరేణి, బి టిపిఎ స్, వంటి సంస్థల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇండస్ట్రియల్ ఎక్స్పోజర్ లాంటి అవకా శాలు సమృద్ధిగా లభిస్తున్నాయన్నారు. కానీ కాలేజీని అడవి ప్రాంతానికి తరలిం చడం విద్యార్థుల భవిష్యత్తును అంధకా రంలోకి నెట్టుతుందన్నారు. సరైన రవా ణా,ఇంటర్నెట్, మొబైల్ సిగ్నల్,వైద్య స దుపాయాలు అందుబాటులో లేక పోవ డం విద్యార్థిని లకు రాత్రి వేళలో భద్రతా సమస్యలు తలెత్తుతయన్నారు. మరో వైపు పరిశ్రమల దూరం వలన ప్రాక్టికల్ శిక్షణకు విద్యార్థులు ఇబ్బందులు ఎదు ర్కొంటరన్నారు. బీటిపిఎస్ పరిశ్రమ నుం డి రూ. 1.30 కోట్ల సిఎస్ఆర్ అభివృద్ధి నిధులతో ప్రారంభమైన కళాశాలను మరో మండలానికి తరలించి స్థానిక విద్యార్థు లకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబో ని హెచ్చరించారు. ఈ చర్య న్యాయ బద్ధం కాదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యాశాఖ కళాశాల తరలింపు నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మణుగూరు లోనే కళా శాలను యధావిధిగా కొనసాగించేం దు కు చర్యలు తీసుకోవాలని, గిరిజన విద్యా ర్థుల భవిష్యత్తును కాపాడాలని అధి కారులకు విజ్ఞప్తి చేశారు.

# బాధ్యతగా వ్యవహరిద్దాం-రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

**-ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి**

**-మద్యం సేవించి,నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**-వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి,పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలి**

**-వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్**

వేములవాడ, నవంబర్, 06, తెలంగాణ పత్రిక.

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు,వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమలపై దిశ నిర్దేశం చేసిన వేములవాడ అదనపు ఎస్పీ.ఈసందర్భంగా వేములవాడ అదనపు ఎస్పీ మాట్లాడుతూ.ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరిస్తు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు



ప్రమాదాలు నివారించాలని పిలుపునిచ్చారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం,కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు.ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం ,కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే సందర్భల్లో సరైన విశ్రాంతి తీసుకోవాలని దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చని,ప్రతి వాహనదారుడు వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ



చేసుకోవాలి.పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని,మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని, అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు.ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో అగ్నిప్రమాదాల నివారణపై ఎస్పీ పర్యవేక్షణలో మాక్ డ్రిల్



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 6 తెలంగాణ పత్రిక

పరిశ్రమల్లో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలపై అవగాహన కల్పించేందుకు పాశమైలారం పారిశ్రామిక వాడలోని అపియోరియా ఫార్మా యూనిట్-V ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో “మాక్ డ్రిల్” కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు నిర్వహణ బృందం) శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన తక్షణ చర్యలు, సిబ్బంది సురక్షితంగా బయటపడే మార్గాలు, రక్షణ బృందాల సమన్వయం వంటి అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ బృందం ద్వారా ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించబడిందన్నారు. పరిశ్రమల్లో అగ్నిప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి సేఫ్టీ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత కీలకమని ఆయన సూచించారు. విభిన్న శాఖల సమన్వయంతో ఈ మాక్ డ్రిల్ విజయవంతంగా పూర్తయిందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఫైర్ అధికారులు, పటాన్చెరువు డీఎస్పీ ప్రభాకర్, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, లాలు నాయక్, పరిశ్రమల శాఖ అధికారులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత క్రీడలో రాణించాలి

**-యువకులకు వాలీబాల్, నెట్ అందించిన దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు**




హుజురాబాద్ నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)

శ్రీరాముల పల్లి గ్రామంలో స్పోర్ట్స్ ఆడుకునేటువంటి గ్రామ యువకులకు వాలీబాల్,నెట్ బహుకరించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామీణ యువత అన్ని రంగాలలో ముందు ఉండాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు.తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం గ్రామ యువకులు రాకేష్, వరుణ్,నాగరాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలి

**- పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరీ రాము, డిమాండ్**

హుజురాబాద్ నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పత్తి పంట ను సిసిఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి ని కొనుగోలు చేయాలని డిమాండ్.జమ్మికుంటలో తెలం గాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరీ రాము, మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విధించిన నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రైతుల నుండి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనడం రైతులను మోసం చేయడమేనని ప్రభుత్వమే నిర్ణయించిన నిబంధనలను ప్రభుత్వమే నీరుగార్చుతూ కార్పొరేట్ వ్యాపారులకు లాభాలు చేకూర్చేందుకు కుట్ర పన్నుతున్నదని కష్టించి పనిచేసిన రైతుల కడుపు కొడుతున్నారని ఈ నిర్ణయం సరైంది కాదని దీనివల్ల రైతులు తమ పంటను అమ్ముకునే పరిస్థితి లేదని ఇదే అదునుగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతుల కడుపు కొట్టే ప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని ఎకరాకు 12 క్వింటాల పత్తిని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వాతావరణం అనుకూలించక సీసీఐకి రైతులు తీసుకొస్తున్న పత్తిలో అధిక తేమ శాతం పేరుతో తక్కువ ధరను రైతుకు చెల్లించి రైతుల కడుపు కొడుతున్నారని ప్రభుత్వం స్పందించి తేమశాతం నిబంధనలను ఎత్తివేయాలని కొరారు.రైతులకు ఇబ్బందికరంగా మారిన కంపాస్ కిసాన్ యాప్ వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ వారు పునః పరిశీలించి పాత పద్ధతి ద్వారానే రైతులకు అనుకూలమైన నిర్ణయాన్ని తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## పటాన్‌చేరు అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 6 తెలంగాణ పత్రిక




పటాన్‌చేరు మరియు పరిసర ప్రాంత అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం, ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాదికూడా బీహెచ్‌ఈఎల్ డిపో నుండి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం కొరకు సూపర్ లగ్జరీ, రాజధాని ఏసీ బస్సులను నడుపుతున్నట్లు బీహెచ్‌ఈఎల్ డిపో మేనేజర్ శ్రీమతి సుధ తెలిపారు. ఈ బస్సులలో బుకింగ్ చేసుకున్న ఒక గురుస్వామికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుంది. అదనంగా ఇద్దరు వంటవారికి, ఇద్దరు మణికంఠ స్వాములకు, ఒక లగేజ్ అటెండెంట్‌కి ఉచిత ప్రయాణ అనుమతి కల్పించబడుతుంది (వీరికి సీటు సౌకర్యం ఉండదు). భక్తులు మరిన్ని వివరాల కోసం కింది నంబర్లకు సంప్రదించవచ్చు. మా డిపో ప్రతినిధులు మీ చిరునామాకు వచ్చి శబరి యాత్ర వివరాలు చెప్పి, బస్సు బుకింగ్ విషయంలో సహాయం చేస్తారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సౌకర్యవంతంగా శబరి యాత్రను పూర్తి చేయగలరని డిపో మేనేజ్‌మెంట్ విజ్ఞప్తి చేసింది.ఫోన్ నెంబర్స్ 9391072283, 90634 01072.

## దక్షిణ కాశీలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి

- గంగాహారతి ఇస్తున్న అర్చకులు రాజేశ్వర శర్మ.



భిక్నూర్, నవంబర్ 06 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలో శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రం దేవాల యంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వివిధ రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు, వేకువ జామున వచ్చి ఈ ఆలయంలో మూలబావి యొక్క నీటితో స్నానాలు ఆచరించి, భక్తి శ్రద్దలతో దీప , ధూప నైవేద్యాలు స్వామివారికి సమర్పించి, దేవాలయం ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు, సాయంకాలం పుష్కరిణి కోనేరులో దీపోత్సవం, జ్వాలధరణం, గంగా హారతి, కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ పాముల లింబాద్రి, వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు, మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తునికి వేణు, ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, సిద్ధగిరి శర్మ, రాజేశ్వర శర్మ , ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ ప్రాంగణంలో శివనామస్మరణతో మార్మోగింది, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## విద్యారంగంలో విశిష్ట సేవలకు గౌరవాలు - డా. రాజు సంగని కి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 6 తెలంగాణ పత్రిక

విద్యారంగంలో నాలుగు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్, ఓక్‌లీ ఇంటర్నేషనల్ స్కూల్స్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ చైర్మన్ డా. రాజు సంగని కి దేశ-విదేశాల నుంచి ప్రతిష్టాత్మక గౌరవాలు లభించాయి. ఇటీవల ఆయనకు "విజనరీ ఎడ్యుకేషన్ లీడర్ ఆఫ్ ది ఇయర్" అవార్డుతో పాటు, అమెరికాలోని మేరీలాండ్ స్టేట్ యూనివర్సిటీ నుండి గణితశాస్త్రంలో డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. గణిత బోధనలో ఆయన చేసిన వినూత్న మార్పులు, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే కృషి, విద్యా రంగ అభివృద్ధిలో చూపిన అచంచల కట్టుబాటుకు గుర్తింపుగా ఈ గౌరవాలు లభించాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మహామహోపాధ్యాయులు జిష్ణు దేవ్ వర్మ డా.రాజు సంగని ని అభినందించారు. డా. రాజు సంగని విజయాలు విద్యా రంగంలో ఆయన దూరదృష్టి, కట్టుబాటు, మరియు నిరంతర అభ్యాస పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలిచాయి.

# లెక్చరర్ల పంచాయతీ విద్యార్థులపై భారం




- కళాశాలలో లెక్చరర్ పెడుతున్న ఇబ్బందికి - పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన విద్యార్థులు
- ప్రభుత్వ జూనియర్ కళాశాల కట్టించింది లెక్చరర్ల పంచాయతీక లేకా - విద్యార్థులకు చదువుక
- జిల్లా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేస్తారా లేక - విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తారా
- సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం

హుజురాబాద్ నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గత పది రోజుల నుంచి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయంపై సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల మధ్య విభేదాలు ఏర్పడి ఆ విభేదాలు కాస్త విద్యార్థులపై చూపించడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఎంపీసీ లెక్చరైన కవిత విద్యార్థుల పట్ల దురుసుగా వ్యవహరిస్తూ విద్యార్థులపై నానా రకాల మాటలతో ఇబ్బందులు పెడుతుంది పరీక్ష ఫీజు డేట్ వచ్చినప్పటికీ విద్యార్థులు ఫీజు చెల్లిస్తామని వెళ్తే నేను ఫీజు తీసుకోను, మీరు ఎవరికి చెప్తారో చెప్పండి నేను మీ అంతు చూస్తా అని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తుంది ఒక పక్క ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సంఖ్యలను పెంచడానికి ప్రభుత్వం చూస్తూ ఉంటే మరో పక్క ఈ యొక్క లెక్చరర్లు వారి వారి మధ్య విభేదాలతో అవి పిల్లల మీద తీస్తున్నారు ఈ విషయంపై నేరుగా ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి ప్రశ్నించగా ప్రశ్నించిన మాపైన కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు చెప్పుతూ ఫోన్లో ఫోటోలు వీడియోలు తీస్తూ నోటికి ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరించారు వార్త వివరాలు తీసుకుందామని వచ్చిన మీడియా సోదరుల పైన కూడా ఇష్టం




వచ్చినట్లు వ్యవహరించింది ఈ విషయంపై ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడితే ఆ మేడంకు ఇప్పటికి చాలా సార్లు చెప్పాము కానీ ఆమె మారట్లేదు అనే విషయం వారు తెలియజేశారు ఈ విషయంపై ఎవరికి చెప్పాలో తెలియక జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి విద్యార్థులతో కలిసి సిఐ గారికి తెలియజేయడంతో సానుకూలంగా స్పందించారు ఈ విషయంపై వెంటనే కలెక్టర్ స్పందించి ఈ విధంగా వ్యవహరించిన కవిత టీచర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ఏబీవీపీ టౌన్ ప్రెసిడెంట్ పలిక నిరూప్ ,ఆరిఫ్, శేషాంక్,అఫ్రిది , శివ, కళాశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ల అమల్లో జరుగుచున్న జాప్యాన్ని నిరసిస్తూ అంబేద్కర్ కు వినతి పత్రం

-బీసీ పోరాటం ఏ వర్గానికీ వ్యతిరేకం కాదు: 42% కోటా సాధనకే మా ఆరాటం!!

-పాత రిజర్వేషన్లతో ఎన్నికలు వద్దు: న్యాయ, రాజకీయ పోరాటానికి బీసీ జేఏసీ పిలుపు

-చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు అమలు చేయాలి: పొలాస నరేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరిన బీసీ నేతలు

వేములవాడ, నవంబర్, 06, తెలంగాణ పత్రిక:

42 శాతం రిజర్వేషన్ల అమల్లో జరుగుచున్న జాప్యాన్ని నిరసిస్తూ, రాజ్యాంగ నిర్మాత డా౹౹బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీసీ నేతలు వినతిపత్రం సమర్పించారు. బీసీ పోరాటం ఏ వర్గాలకు వ్యతిరేకం కాదని, జనాభా దామాషాన బీసీ హక్కులు, ఆత్మగౌరవం, వాటా, కోటా సాధనకై చేస్తున్న పోరాటమని వారు స్పష్టం చేశారు. కోర్టుల తీర్పులు ఎలా ఉన్నా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, రాజ్యాంగ బద్ధంగా బీసీలకు 42 శాతంతో ఎన్నికలు జరపాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసిన జీవో 9 తో జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమని బీసీ వ్యతిరేకులు కోర్టులను ఆశ్రయించగా, హైకోర్టు జీవో 9 చెల్లదని, జీవో 9 తో జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్ మరియు ఎన్నికల నోటిఫికేషన్ చెల్లదంటూ తీర్పు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా, పాత రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపాలని, ఎన్నికలు జరుపుటకు తేదీలను ప్రకటించాలని కోర్టు ప్రభుత్వాన్ని కోరుతూ, మళ్ళీ విచారణ ఈ నెల 24 కు వాయిదా వేయడం జరిగిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తో పాటుగా బీసీ జేఏసీ నేతలు కాడారి రాములు, ఇల్లందుల వెంకటేష్, పిన్నింటి హన్మాండ్లు తదితరులు తెలియజేశారు. కోర్టుల తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా, శాస్త్రీయంగా, పారదర్శకంగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ, స్థానిక ఎన్నికలు జరపాలని, అంతవరకు ఎన్నికలు జరుపక కోర్టులతో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేయాలని, పాత రిజర్వేషన్లతో, పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరపవద్దని ప్రభుత్వానికి బీసీ జేఏసీ నేతలు పొలాస నరేందర్, కడారి రాములు, ఇల్లందుల వెంకటేష్, పిన్నింటి హన్మాండ్లు తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని వారి, వారి ప్రసంగాల్లో విజ్ఞప్తి చేశారు. బీసీలు చేస్తున్న ఈ పోరాటం ఏ వర్గాలకు వ్యతిరేకం కాదని, జనాభా దామాషా ప్రకారం బీసీలకు మంత్రివర్గంలో, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ, ప్రమోషన్ల పరంగా రావాల్సిన కోటాకై, బీసీ సంక్షేమముకై రాష్ట్ర బడ్జెట్‌లో రావాల్సిన వాటాకై, పలు హక్కుల సాధనకై, ఆత్మగౌరవంకై చేస్తున్న పోరాటమని, ఈ పోరాటానికి అన్ని వర్గాలవారు, అన్ని మతాలవారు, రాజకీయాలకు అతీతంగా నేతలు, అఖిలపక్ష పార్టీలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, కోర్టులు మద్దతు తెలపాలని బీసీ జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు కడార్ల రాములు, ఇల్లందుల వెంకటేష్, పిన్నింటి హన్మాండ్లు, ఉయ్యాల భూమయ్య, చేను హెలపతి, సిహెచ్.రామస్వామి గౌడ్, కనపర్తి సుధాకర్, మల్లారం దేవయ్య, మొగిలోజు సత్యం, కుంభం రవీందర్, కత్రోజు జ్ఞానేశ్వర్, బుర్ర దశ గౌడ్, నాగరాజు, శ్రీరాముల నర్సయ్య, ముద్రకోల లింబాద్రి, ముద్రకోలా గణేష్, మల్లారం జి.లక్ష్మి నారాయణ, మోత్కుపల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## లంబాడ జాతి మనుగడ, పరిరక్షణ కోసం దేనికైనా సిద్ధం

-జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి, రాష్ట్ర భూ పరిరక్షణ సమితి అధ్యక్షులు సపావట్ సుమన్

మఠంపల్లి, నవంబర్ 6(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలంలో ఒక గిరిజన ప్రాంతం గుర్రంపోడు. గుర్రంపోడు ప్రాంతం చుట్టుపక్కల సుమారుగా 33 గిరిజన తండాలు ఉంటాయి. ముఖ్యంగా గిరిజనులు పసుపు పోషణ అటవీ సంపదపై ఆధారపడి జీవిస్తుంటారు. ఈ గుర్రం బోర్డు చుట్టుపక్కల ఉన్న గిరిజన తండాలు అటు అటవీ భూముల నుంచి ఇటు వ్యవసాయం, పసుపు పోషణ చేస్తూ జీవనం కొనసాగిస్తుంటారు. ఇదే ప్రాంతంలో కృష్ణ పరివాహక ప్రాంతం ఎక్కువగా ఉండటంతో, సున్నపురాళ్ల నిక్షేపాలు ఎక్కువగా ఉండటం ద్వారా సిమెంటు పరిశ్రమలు ఎక్కువగా ఏర్పడటం, వాటిలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతూ ఈ ప్రాంతం కాలుష్యం బారిన పడటం క్యాన్సర్ తో పాటు అనేక రకాల వ్యాధులతో ఈ ప్రాంత ప్రజలు సతమతమవుతుంటారు. స్థానిక పరిశ్రమ లలో ఉద్యోగాలు లేక స్థానిక పరిశ్రమలు వాటి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రకారం ఈ ప్రాంతంపై నిధులు ఖర్చు చేయక ఈ ప్రాంతం అంతా అస్తవ్యస్తమై హైదరాబాద్, విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు వలసవెళ్లి దీనావస్థలో జీవితాలను గడుపుతున్నారు.ఈ గుర్రంపోడు ప్రాంతంలో నాగార్జునసాగర్ ముంపుకు గురైనటువంటి మా లంబాడా గిరిజన సోదరులకు ఇదే ప్రాంతంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయటం జరిగింది. 1956లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత మా లంబాడ సోదరులకు ఈ ప్రాంతంలో పునరాగం కల్పించి కేవలం పాం పట్టాలి ఇచ్చారు గాని ఈ భూములపై పూర్తిస్థాయి అధికారం ఇవ్వలేదు. నాటి నుండి నేటి వరకు వారు ఆ భూములను సేద్యం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోగా, ఈ భూములపై అక్రమ దారులు పట్టాలు చేసుకుని మా గిరిజనులపై దాడులు చేయటం ప్రారంభించారు.ఈ క్రమంలో ఈ ప్రాంతం నుంచి ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతూ తెలంగాణ ఉద్యమం చేస్తూ, ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్నటువంటి డాక్టర్ కృష్ణ నాయక్ అడ్వకేట్ గారితో పరిచయం ఏర్పడి వారితో ఉద్యమ భాగస్వామి అయ్యాను. 2018 వ సంవత్సరంలో ఈ ప్రాంత గిరిజనులపై నాటి భూకబ్జాదారుడు రవీందర్ రెడ్డి యొక్క గుండాల దాడులు ఎక్కువయ్యాయి. మా గిరిజన సోదరులపై దాడులు చేసి మా మీదనే అక్రమ కేసులు పెట్టి మా లంబాడ సోదరులను జైలు పాలు చేశారు. ఒక తెలంగాణ ఉద్యమకారుడిగా మా ప్రాంత సమస్యలపై మా గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై స్పందించి నాడు హుజూర్నగర్ బై ఎలక్షన్ లో గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని ఉద్దేశంతో ఎన్నికల్లో పోటీ చేయడం జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ టీఆర్ఎస్ తర్వాత మాకు మూడవ స్థానం వచ్చింది. నాటినుండి నేటి వరకు జిల్లాలో, రాష్ట్రంలో గిరిజన లంబాడ సోదరులకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ వెళ్లి ఆ సమస్యను తెలుసుకొని ఆ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర



ప్రభుత్వ అధికారులు ప్రముఖులతో మాట్లాడటం సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతూ ఉంది. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ అయినటువంటి లంబాడ ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి, మా జాతికి మంత్రి పదవి ఇవ్వకుండా అన్యాయం చేస్తూ ఉంది. కాబట్టి లంబాడా జాతికి మంత్రి పదవియాలని ఉద్దేశంతో నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మా యొక్క డిమాండ్ ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి మా జాతికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని తెలియజేయడం కోసం జూబ్లీహిల్స్ లో పోటీ చేశాను. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి రాష్ట్రంలో అతిపెద్ద కమ్యూనిటీ అయిన లంబాడీలకు మంత్రి పదవి ఇస్తుందని ఆశిస్తున్నాం. ఇదే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం మా వంతుగా ప్రయత్నం చేస్తాము. పార్టీలు ఏదైనా ప్రభుత్వాలు ఏదైనా సమస్యల పరిష్కారమే మా అంతిమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ఈ క్రమంలో మాకు అన్ని కుల సంఘాలు మీడియా మిత్రులు ప్రతి ఒక్కరు సహకరిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

## సెమీకండక్టర్ హబ్‌గా భారతదేశం గీతం వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో ఐఐటీ భువనేశ్వర్ ప్రొఫెసర్ ఆశాభావం

పటాన్చెరువు నియోజకవర్గం నవంబర్ 6 తెలంగాణ పత్రిక

భారతదేశం ప్రపంచ సెమీకండక్టర్ హబ్‌గా రూపుదిద్దుకునే దిశగా వేగంగా పురోగమిస్తోందని ఐఐటీ భువనేశ్వర్ ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. విజయశంకర్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధస్సు/మెషీన్ లెర్నింగ్ – 5జీ నుంచి 6జీకి నడిచే కమ్యూనికేషన్, అనుసంధానిత ఇంటెలిజెన్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాలను గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విజయశంకర్ మాట్లాడుతూ, "28 నుంచి 22 నానోమీటర్ల వంటి అధునాతన నోడ్‌లలో కొత్త సదుపాయాలు ఏర్పడుతుండడంతో దేశంలో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2028 నాటికి మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లకు శక్తినిచ్చే స్వదేశీ చిప్‌లు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు అందుబాటులోకి వస్తాయి. టాటా ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమల భాగస్వామ్యంతో భారత్ ప్రపంచ సరఫరా గొలుసులో కీలక పాత్ర





పోషించనుంది" అని తెలిపారు. సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థ కృత్రిమ మేధస్సు, సమాచార, వైద్య, ఉపగ్రహ, రక్షణ రంగాల్లో ఆవిష్కరణలకు ఊతమిస్తుందని పేర్కొన్నారు. బలమైన తయారీ సౌకర్యాల ద్వారా వికసిత్, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధన దిశగా దేశం అడుగులు వేస్తోందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌చార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ కె. మంజునాథాచారి గీతంలోని కమ్యూనికేషన్ టెక్నాలజీ, పరిశోధన మౌలిక సదుపాయాల వివరాలు వెల్లడించారు. అధునాతన ప్రయోగశాలలు, లైసెన్సు పొందిన సాంకేతికతను గీతం వినియోగిస్తోందని చెప్పారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి 5జీ, 6జీ రంగాల్లో తాజా పరిణామాలను సమగ్రంగా అధ్యయనం చేయమని విద్యావేత్తలను ప్రోత్సహించారు. "ఏఐ/ఎంఎల్ తదుపరి తరం కమ్యూనికేషన్ వ్యవస్థలను ఎలా మలుస్తుందో అర్థం చేసుకోవడానికి విద్యావేత్తలు, పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకు రావడమే ఈ వర్క్‌షాప్ ఉద్దేశ్యం" అని కన్వీనర్ డాక్టర్ సీహెచ్. ప్రవీణ్‌కుమార్ తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ వర్క్‌షాప్‌లో ఐఐటీలు, ఇస్రో, డీఆర్‌డీవో, ఇతర ప్రముఖ సంస్థల నిపుణులు నైపుణ్యో పన్యాసాలు చేయనున్నారు. ప్రారంభోత్సవం అనంతరం డాక్టర్ ఇ. అరుణ్ జ్యోతి వందన సమర్పణ చేశారు.

## ఆరోగ్య సేవల బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలి: కలెక్టర్ పి. ప్రావీణ్య

– 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ–బ్రీఫింగ్ సమావేశం

సంగారెడ్డి నవంబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

జిల్లాలో ఆరోగ్య సదుపాయాల నాణ్యత పెంపునకు అధికారులు, వైద్య సిబ్బంది మరింత శ్రద్ధ తీసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ–బ్రీఫింగ్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమీక్షలో జిల్లాలోని ప్రాంతీయ ఆస్పత్రి, మాతా, శిశు సంరక్షణ కేంద్రాలను సందర్శించి మానవ వనరులు, ల్యాబ్ సదుపాయాలు, ఫార్మసీ, డైట్, ఆసుపత్రిలో వస్తున్న ఇన్, అవుట్ పేషంట్‌ల పరిమాణం, పారిశుద్ధ్యం, సేవల పై సమగ్ర సమీక్ష జరిపింది. భారత ప్రభుత్వ ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 5 వరకు ఈ సంగా రెడ్డి జిల్లాలో బృందం పర్యటించింది. పర్యటనలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు ఆరోగ్య సంస్థల్లో





అందిస్తున్న సేవలు, మానవ వనరులు, ఔషధాల లభ్యత, మాతృ – శిశు ఆరోగ్య సేవల అమలు, ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ సెంటర్ల ప్రగతి తదితర అంశాలను పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వా సుపత్రి, పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్, నారాయణ ఖేడ్ ఏరియా హాస్పిటల్,సదాశివ్ పేట సిహెచ్‌సి, ఆత్మకూరు, కంగ్టి, ఆర్‌సీ పురం ప్రాథమిక కేంద్రాలు, మార్ఫ్ నగర్ U-PHC, ఇందిరానగర్ బస్తీ దవాఖాన, ఆయుష్ డిస్పెన్సరీలను సందర్శించి వివరాలు సేకరించారు. CRM బృందానికి టీమ్ లీడర్‌గా ప్రాంతీయ డైరెక్టర్, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ,( తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ )డాక్టర్ అనురాధ మేడోజు వ్యవహరించారు. సభ్యులుగా డాక్టర్ సంతోష్ నాయక్ - PPP కన్సల్టెంట్, SHSRC డాక్టర్ రంజన్ దాస్- AYUSH ప్రతినిధి, NIIMH హైదరాబాద్ డాక్టర్ కవిత చౌదరి – సీనియర్ కన్సల్టెంట్, NUHM, MOHFW అరుణ్ శర్మ – ఫైనాన్స్ కన్సల్టెంట్, PM-ABHIM ఆర్తి నరేడా – కన్సల్టెంట్, IDSP, NCDC డాక్టర్ పర్వీన్ సుల్తానా – సీనియర్ మెడికల్ ఆఫీసర్ హైదరాబాద్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా కామన్ రివ్యూ మిషన్ బృందం సమర్పించిన సూచనలను జిల్లాలో అమలుపచ్చి వైద్య ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు .ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి నాగ నిర్మల , జి జి హెచ్ సూపరెంటెండెంట్ మురళీకృష్ణ, డిసిహెచ్ఓ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ డా. ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన సందర్భంగా రక్తదానం

– విద్యాసంస్థల సామాజిక బాధ్యత కార్యక్రమాలలో రక్తదానం ఒక కీలక భాగం

కోదాడ : నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)

శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్ పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన సందర్భంగా గురువారం కోదాడ పట్టణంలోని కరెంట్ ఆఫీస్ గణేష్ నగర్ లో గల శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ స్కూల్ బ్రాంచ్ నందు శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా శ్రీ తిరుమల బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపుకు స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు 30



మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ. ఈ రక్తదాన శిబిరం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు విద్యాసంస్థల సామూహిక బాధ్యతను ప్రతిబింబిస్తాయని. అలాగే ఝాన్సీ లక్ష్మీబాయి వారి పుట్టినరోజు సందర్భంగా ఈ విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం చైతన్య సంస్థల మంచి సాంస్కృతిక చరిత్రకు భాగమని అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు చైర్ పర్సన్ డా.ఝాన్సీ లక్ష్మీ బాయికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ ఈజిఎం. ఎం మురళీకృష్ణ, కోదాడ ఆర్ఐ సీపీ దండా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్స్ బి.గోపాల స్వామి, ఏ. వీరారెడ్డి, ఎల్. ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది తదితరులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో జాగ్రత్త అవసరం

– సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 6 తెలంగాణ పత్రిక

సోషల్ మీడియా వినియోగంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. గురువారం పటాన్ చెరు మండల పరిధిలోని బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బానూర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ కు ఆయన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ – "పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో, నగదు ఇన్వెస్ట్ చేస్తే లాభాలు వస్తాయని, స్టాక్ మార్కెట్, ట్రేడింగ్ పేర్లతో





మోసాలు చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల వాట్సాప్ ద్వారా ఏపీకె ఫైళ్లు పంపి వాటిని డౌన్‌లోడ్ చేయించుకుని ఫోన్లను హ్యాక్ చేసి డబ్బు కాజేస్తున్న ఘటనలు జరుగుతున్నాయి. వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలి" అన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే దొంగిలించిన నగదు నిలిపివేయగల అవకాశ ముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీఎల్ సీఐ విజయ్ కృష్ణ, మార్నింగ్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన పిఎంపి ఆర్ఎంపి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ కి ఘన సన్మానం

– బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల పిఎంపి ఆర్ఎంపి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ సత్యనారాయణ ను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించారు ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు పత్తి స్వామి నాగరాజుగౌడ్ సర్వోత్తమ్ నర్సింలు ఎల్లం రాజేష్ స్వామి రమేష్ దేవేందర్ నాయక్ రాజు నవీన్ సతీష్ నాయక్ తదితరులు ఉన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు రెండు కోట్ల 28 లక్షలు వెంటనే చెల్లించాలి

– సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

– 7 నహెచ్ఎం లతో జాయింట్ మీటింగ్ కు డీఈఓ అంగీకారం



కామారెడ్డి టౌన్, నవంబర్ 06 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డిలో జరిగిన ధర్నా కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికుల ందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే గారు హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకు తెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారు లైనా ఎమ్మెల్యే గారైన మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని ప్రకటనలో కోరారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ సరస్వతి ప్రమీల పరశురాములు దుర్గయ్య సత్తయ్య వాణి స్వప్న రెడ్డి రజిత షబ్బీర్ జావీద్ కార్మికులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సామినేని రామారావు హత్యను ఖండిస్తూ నిరసన



తల్లాడ, (తెలంగాణ పత్రిక) నవంబర్6

ఈ క్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సిపిఎం పార్టీలో సామినేని రామారావు ఉన్నంతకాలం మనం గ్రామంలో ముందుకు పోలేమని అక్కస్తో ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు రామారావును హతమార్చే విధంగా కుట్రలు చేసి హత్య చేయించారు హత్య గావించబడి ఎనిమిది రోజులు అవుతున్నా గానీ ఇంతవరకు నిందితులను గుర్తించలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు దీని వెనుక ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హస్తము ఉందని వల్లనే ఇప్పటివరకు నిందితులను పట్టుకోవడంలో పోలీసు వారు మీ సహాయత చూపిస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా హత్యకు సంబంధించి నిందితుల్ని గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖ పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలుపుకోవాలని పోలీసు శాఖకు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావుపులి కృష్ణయ్య పులి వెంకట నరసయ్య చల్లా నాగేశ్వరరావు సత్తెనపల్లి నరేష్ షేక్ మస్తాన్ కళ్యాణ పుకృష్ణయ్య తదితరులు పాల్గొన్నా.

## జీనెక్స్ ఆద్వర్యంలో క్షేత్ర ప్రదర్శన.




లక్షెట్టి పేట, నవంబర్ 06,తెలంగాణ పత్రిక :

మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని బుద్దె శంకర్ రైతు వ్యవసాయ క్షేత్రంలో గురువారం జీనెక్స్ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రాజా దొడ్డ రకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. రైతులు పెద్ద ఎత్తున వచ్చి సందర్శించి మేలైన అధిక దిగుబడినిచ్చే రకం అని తెలిపారు. ఈ రకం అధిక పిలకలు, అధిక కంకి, మొక్క బలంగా ఉండటం వల్ల రోగాలను తట్టుకొని గాలి, వానలకి పడిపోకుండా అధిక దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఏఎస్ఎమ్ రాజశేఖర్, సిబ్బంది రాజేష్ ,శివ డిస్ట్రిబ్యూటర్ శ్రీ వాణీ ఫర్టిలైజర్ శ్రీధర్, బాలాజీ సంతోష్ ఏజెన్సీస్ సందీప్, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన



లక్షెట్టిపేట, నవంబర్ 06,తెలంగాణ పత్రిక:

లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై గోపతి సురేష్ అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు లావాదేవీలు గాని ఇతర పర్సనల్ వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. మనకు తెలియని వ్యక్తులు ఫోన్లో చేసి ఏదైనా ఓటిపి వచ్చింది చెప్పమన్న ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదన్నారు. మనకు ఏదైనా బ్యాంకులో వైద్యులు ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి వాటిని సరిచూసుకోవాలని బ్యాంకు వాళ్లు ఎవరు కూడా ఫోన్లో మన అకౌంట్ సమాచారాలు అడగరని నిత్యం జరుగుతున్న సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు తోపాటు అధ్యాపకులు విద్యార్థులు పోలీసులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు బి యన్

- సూర్యాపేట జిల్లా కు బి యన్ పేరు పెట్టాలి
- అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు
- వరికుప్పల వెంకన్న



మోతె నవంబర్ 6 తెలంగాణ పత్రిక

తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు భీమిరెడ్డి నర్సింహా రెడ్డి పేరును సూర్యాపేట జిల్లా కు శ్రీరామ్ సాగర్ రెండవ దశకు పెట్టాలని అఖిల భారత వ్యవసాయకార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న అన్నారు గురువారం మండల కేంద్రం లో కర పత్రం ఆవిష్కరణ చేసిన అనంతరం అయన మాట్లాడుతూ బీమిరెడ్డి నర్సింహా రెడ్డి వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటానికి నాయకత్వం వహించి ప్రపంచానికి తెలంగాణ ఖ్యాతిని చాటిన మహానుభావుడని భూమి భుక్తి విముక్తి పోరాటమే కాకుండా ఉమ్మడి జిల్లా ప్రజలు సాగు త్రాగు నీటికోసం తుది శ్వాస విడుసు వరకు అప్పటి ప్రభుత్వాల తో కొట్లాడి సాగు త్రాగు నీటిని సాధించిన దిశాలి బి యన్ రెడ్డి అని అట్లాంటి గొప్ప నాయకునికి శ్రీరామ్ సాగర్ కాల్వ కు పేరు పెట్టడం తో యావత్ ప్రపంచం గర్విస్తుందని వెంకన్న చెప్పారు నవంబర్ 19న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే బహిరంగ సభను జయ ప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో పి డి యం రాష్ట్ర సహాయ కార్యదర్శి మొగిలి చర్ల అంజయ్య బి సి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చలిగంటి రామారావు డి వెంకన్న సి హెచ్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.ం

## అష్ట బీసీ జేఏసీ కార్యవర్గం ఎన్నిక



ముధోల్: 06నవంబర్(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలంలోని అష్ట గ్రామ బీసీ జేఏసీ కమిటీని గురువారం మండల బీసీ జేఏసీ ప్రధానకార్యదర్శి రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లోలం మురళి, ఉపాధ్యక్షులు గా సాకలి గంగాధర్, సుర్గుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పోశెట్టి, ఉప కార్యదర్శిగా గుండ్ల ముత్యం, కోశాధికారిగా శాల భోజన్న, ఉప కోశాధికారిగా కిలాజి మోహన్,ఎస్.కె మీనాజ్, సెక్రటరీగా ప్రసాద్, సలహాదారులుగా ఎస్.కే నజీబ్, ప్రశాంత్, కనకపురం ముత్యం,నవీన్, రాఘవులు, సాయి రెడ్డి, గంగా ధర్, చిన్నన్న, తిరుపతి, శంకర్ రత్నాకర్,మోగులజి ముత్యం,లను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు. బీసీల సమిష్టి కృషికి ప్రతి ఒక్కరు ఐక్యంగా పని చేస్తామన్నారు.

# పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి, అమలు చేయాలి

- టీచర్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి..
- టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నె బోయిన తిరుపతి డిమాండ్..

వీణవంక ప్రతినిధి, నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వీణవంక మండల ఆధ్వర్యంలో మండలంలోని ఎలబాక, చల్లూరు , మామిడాలపల్లి, గంగారం, వీణవంక, ఘన్ముకుల, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై టీచర్లతో సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ గత పిఆర్సి గడువు ముగిసి రెండేళ్లు గడిచినప్పటికీ కొత్త కమిషన్ రిపోర్టును బహిర్గతపరిచి పిఆర్ సీ ని ప్రకటించక పోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. ఉద్యోగులకు వెంటనే



పిఆర్సిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. ఉపాధ్యాయులకు హక్కుగా రావలసిన వివిధ రకాల ఆర్థిక బిల్లులను ప్రభుత్వం సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పెండింగ్లో ఉన్న టీచర్ల ఆర్థిక బిల్లులను మరియు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను తరగతిగది బోధనకు దూరం చేసే రకరకాల శిక్షణలను మరియు ఆన్లైన్ కార్యక్రమాలను విద్యాశాఖ రద్దు చేయాలని, పాఠశాలల్లో పర్యవేక్షణ కోసం డిప్యూటేషన్ పద్ధతిలో టీచర్లను నియమించకూడదని కోరారు. కేజీబీవీ టీచర్ల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూలు, గురుకుల టీచర్లకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, ఉపాధ్యాయులు టి పి టి ఎఫ్ నిర్వహించబోయే ఉద్యమాలలో అధిక సంఖ్యలో పాల్గొని సమస్యల పరిష్కారానికి కదిలి రావాలని కోరారు. ఈ సమావేశాలలో టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల బాలయ్య, టి పి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి గుంటి ఎల్లయ్య ,బాధ్యులు చంద్రశేఖర రావు, మర్రి అవినాష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయం నుండి వెళ్లిపోయేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది

తల్లాడ,( తెలంగాణ పత్రిక )నవంబర్6

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి సుదర్శన్ రావు, తల్లాడ వాసవి కళ్యాణమండపంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు అధ్యక్షతన సత్తుపల్లి డివిజన్ మహాసభ నిర్వహిం చారు , రైతులను వ్యవసాయం నుండి దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు, అమెరికా నుండి పత్తి గోధుమపాలు కోడిపంది మాంసాలు దిగుమతి అనుమతిస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ వ్యవసాయానికి మంగళం పాడుతుందని ఆరోపించారు, రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు కేంద్ర ప్రభుత్వ విధానాలు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ నిబంధనలు పత్తి రైతులను దోస పెడుతున్నాయన్నారు ఎకరానికి ఏడుపుంతాల పరిమితి ఎనిమిదిలో తేమ శాతం కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ పత్తి రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నాయని పత్తి కొనుగోలు నిరాకరణకై ప్రభుత్వం తీసుకొచ్చిన కఠిన నిబంధనలు ఎత్తివేసి





ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్కు 8110 రూపాయలు మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అధిక వర్షాలతో పత్తి నాణ్యత దెబ్బతిన్నదని, ఒకవైపు దిగుబడి తగ్గి రైతు లబోదివో అంటుంటే సిసిఐ నిబంధనలు మద్దతు ధరలు లేకుండా పోయాయి అన్నారు అన్ని నిబంధనలు ఎత్తివేసి మద్దతు ధరకు ప్రభుత్వం పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా కౌలు రైతులు సాగులో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని వారికి అవసరమైన సబ్సిడీలు బ్యాంకు రుణాలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు సాగు భూమి కలిగిన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం భూభారతలో భాగంగా అందజేయాల డిమాండ్ చేశారు పంటల ప్రణాళికల రూపొందించి అమలు చేయాలని కోరారు, సమస్యల పరిష్కారం కోసం రైతులు సంఘటితంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు, కార్యక్రమంలో, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సీనియర్ నాయకులు తాత భాస్కరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి, శీలం పకీరమ్మ,అయినాల రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు .

## ఫారెస్ట్ వర్సెస్ ఆదివాసీ: "మా హక్కులు మాకివ్వండి, లేదంటే ఉద్యమం"

- జన్నారంలో గిరిజన సంఘం వార్నింగ్

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 6 :

మం.జన్నారం: అటవీ ఉత్పత్తులపై హక్కుల కోసం ఆదివాసీ గర్జన మొదలైంది. తమకు చట్టబద్ధంగా సంక్రమించిన హక్కులను అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారుల వైఖరిపై తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం తీవ్ర స్థాయిలో మండిపడింది. దౌర్జన్యం, అక్రమ కేసులు ఆపకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసమ్ సచిన్ హెచ్చరించారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని టీఏజీఎస్ కార్యాలయంలో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆదివాసీల సమస్యలపై పోరాట వేదికగా మారింది. మండలం నలుమూలల నుంచి వచ్చిన సభ్యులతో పూసమ్ సచిన్ గ్రామాలలోని సమస్యలపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను, అటవీ శాఖ అధికారుల తీరును తప్పుబట్టారు. అడ్డుకుంటున్నది చట్టాన్నే: పూసమ్ సచిన్ ఆగ్రహం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసమ్ సచిన్ మాట్లాడుతూ... అటవీ హక్కుల చట్టం-2006 స్పష్టంగా అటవీ ఉత్పత్తుల



సేకరణ పై పేదలకు, ఆదివాసీలకు హక్కు కల్పించింది. అయినప్పటికీ, ఫారెస్ట్ శాఖ అధికారులు వెదురు, బంక (జిగురు) వంటి ఉత్పత్తులను తెచ్చు కోనీయకుండా ఆదివాసీలను అడ్డుకుం టున్నారు. "ఇది పూర్తిగా చట్టాన్ని నీరుగార్చడమే. పేదలు తమ జీవనాధారం కోసం అడవిపై ఆధారపడకుండా అడ్డుకోవడం దారుణం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం కుటుంబంలో ఎవరైనా చనిపోతే, దహన సంస్కారాల కోసం కట్టెలు కూడా తెచ్చుకోనీయకపోవడం దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు. తప్పుడు కేసులు పెడితే తిరుగుబాటు తప్పదు! అటవీ ఉత్పత్తుల సేకరణకు తక్షణమే అనుమతించాలని టీఏజీఎస్ డిమాండ్ చేసింది. ఫారెస్ట్ అధికారులు అక్రమ కేసులు బనాయించడం, దౌర్జన్యం చేయడం ఆపకపోతే గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రతరం చేయక తప్పదని సచిన్ హెచ్చరించారు. టైగర్ రిజర్వ్ డ్రామా వెనుక కుట్ర! "టైగర్ కారిడార్లు, అటవీ సంరక్షణ" వంటి పేర్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను అడవికి దూరం చేసే విధానాలను అవలంబిస్తున్నాయి. ఇది అన్యాయం. రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్ హక్కులను ఈ ప్రాంతం లో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, పోడు సాగుదారులపై దాడులు ఆపాలని, ఇల్లు లేని ఆదివాసీలకు ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివాసీల హక్కుల కోసం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పోరాటాలను ఆపబోదని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తుందని పూసమ్ సచిన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, జిల్లా ఉపాధ్యక్షులు మర్మల మల్లీశ్వరి, సిడం రమేష్, రెడ్డి బక్కన్న, అబ్దుల్లా సహా ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరం: కేరమేరి మండలం గ్రామాలకు త్రీఫేస్ కరెంటు కల్పించాలి - ఎన్హెచ్ఆర్సీ డిమాండ్

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 6 :

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, కేరమేరి మండలం పరిధిలోని పరందోలి, ముఖదంగూడ గ్రామ పంచాయతీల్లోని గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల ఆవేదన: వర్షాధారమే ఆధారం ముఖదంగూడ, పరందోలి గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పంట పొలాల్లో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం లేక పోవడం వల్ల కేవలం వర్షాధారంపైనే వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని వాపోయారు. విద్యుత్ తీగల సమస్య: గ్రామంలోని విద్యుత్ స్తంభాలపై తీగలు వేలాడుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువైందని గ్రామస్తులు తెలిపారు. సరఫరాకు అంతరాయం: వేలాడుతున్న విద్యుత్ తీగలు గాలి దుమారంతో ఒకదానికొకటి తగిలి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ పరిష్కారం కోసం విజ్ఞప్తి తక్షణమే స్థానిక మండల, జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని మరియు గ్రామానికి అత్యవసరమైన త్రీఫేస్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటు న్నారు. సమస్య పరిష్కారానికి పోరాటం



ఈ సమస్య ను జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించేంత వరకు పోరాడు తామని జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ ప్రకటించారు. ఈ పోరాటంలో కమిటీ సభ్యులు శశాంక్ మరియు సాయి కుమార్ కూడా పాల్గొంటారని తెలిపారు.

# విజయవంతంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీల సమావేశం

**తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 6:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం రోజున ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీల సమావేశం సుదీర్ఘ చర్చల అనంతరం విజయవంతమైంది. నాలుగు వర్గాలు ఏకమై 'తుడుం దెబ్బ'గా డిక్లరేషన్ ఇన్ని రోజులుగా నాలుగు వర్గాలుగా కొనసాగుతున్న తుడుం దెబ్బ సంఘాలు ఈ సమావేశంలో ఏకమయ్యాయి. సుదీర్ఘ చర్చలు, అభిప్రాయాల అనంతరం, ఈ నాలుగు వర్గాలు ఏకీకరణ కావాలని, ఇకపై ఒక్కటే తుడుం దెబ్బ సంఘంగా పోరాటాలు కొనసాగించాలని డిక్లేర్ చేశాయి. ఐక్య పోరాటాలతోనే ఆదివాసి హక్కుల సాధన సాధ్యమవుతుందని ఈ రాష్ట్ర కమిటీలు ఏకతాటిపైకి వచ్చాయి. ఈ కార్యక్రమానికి తుడుం దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్స పోచ్చయ్య గారి అధ్యక్షత వహించారు. తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీల



అధ్యక్షులు కోట్నక విజయ్ కుమార్, డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, ఈసం సుధాకర్ గార్లు, అలాగే వట్టం ఉపేందర్ గారి వర్గం యొక్క ప్రతినిధులు హాజరయ్యారు. హక్కుల సాధనకై ఐక్య ఉద్యమానికి పిలుపు లక్ష్యం: చట్టబద్ధత లేని లంబాడాలను తొలగించడం,5వ షెడ్యూల్ భూభాగాన్ని రక్షించడం, ఆదివాసి హక్కులను సాధించడం. నిర్ణయం: రాజకీయాలకు అతీతంగా ఆదివాసులు అందరూ ఏకమై ఉద్యమాన్ని ముందుకు సాగించాలని పిలుపునిచ్చారు. తుడుం దెబ్బ ఇక పై ఆదివాసి హక్కుల కోసంజులుం విసురుతుందని నాయకులు తెలిపారు. డిసెంబర్ 9న 'ఛలో కొమురం భీం ఆసిఫాబాద్' పోరు గర్జన సభ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ – "ఛలో కొమురం భీం ఆసిఫాబాద్" పోరు గర్జన సభ నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ఈ సభ అనంతరం భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించబోతున్నట్లు, మలిదశ ఉద్యమాలు ఇక తీవ్రతరం కాబోతున్నాయని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు అమలు చేసేదాకా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు పేర్కొన్నారు. పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకత్వం, అనుబంధ సంఘాల నాయకులు, ఆదివాసి ఉద్యోగ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు టాస్క్‌పై అవగాహన

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 6**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ అండ్ కెరీర్ గైడ్ అండ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ గా టాస్క్ కరీంనగర్ బ్రాంచ్ రిలేషన్ మేనేజర్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ టాస్క్ ప్రోగ్రాంని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ భాష పైన పట్టు సాధించాలని, ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీ కి అనుగుణంగా మార్చుకొని విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు కళాశాలలో విద్యార్థులకు అకాడమిక్ తో పాటు టాస్క్ పైన ఏ కార్యక్రమం అయినా



నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు హాజరైన రిసోర్స్ పర్సన్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ టాస్క్ లో జాయిన్ అయిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, కళాశాలలో చదువుతున్నప్పుడే కాకుండా డిగ్రీ పూర్తి అయిన తర్వాత కూడా టాస్క్ విద్యార్థులకు బయట ఉద్యోగాలకు కూడా తగిన ప్రాధాన్యత ఉంటుందనీ, 21 సెంచరీ ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, జాబ్ ఓరియెంటెడ్ స్కిల్స్ దీనిలో ఉంటాయని తెలిపారు. టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ ఒక క్వాలిఫికేషన్ సరిపోదని డిగ్రీ తో పాటు టాస్క్ లో చెప్పే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం ఈజీ అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్, పాక ధర్మపురి,డాక్టర్ ఆంజనేయులు, వి. వాణి, డాక్టర్ అడివిష్ణు, డాక్టర్ కే వి. బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్,సుచరణ్, కృష్ణ ప్రసాద్, దీపిక, జగన్నాధం,రవీందర్, రమ్య తదితరులు పాలుగోన్నారు.

# అండర్ 17 విభాగంలో అథ్లెటిక్ పోటీలు ప్రారంభం

**లక్షెట్టిపేట, నవంబర్ 06,తెలంగాణ పత్రిక:**

స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం అండర్ 17 విభాగంలో అథ్లెటిక్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల ద్వారా కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే క్రీడల్లో చురుకుగా పాల్గొన్నట్లయితే వారికి ఇష్టమైన క్రీడను తన లక్ష్యం వేయించుకొని భవిష్యత్తును తెలుసుకో తీర్చిదిద్దుకోవచ్చన్నారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల ఆర్ సి ఓ షేరు శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాల కళాశాలలో జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలను నిర్వహించడం జరుగుతు





ందన్నారు. ఈ పోటీలలో విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరుస్తారని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి శైలజ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తారు అన్నారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవడంతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అనంతరం అథ్లెటిక్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ అథ్లెటిక్ పోటీలలో జిల్లాలోని 12 గురుకుల పాఠశాలలు చెందిన దాదాపు 400 మంది విద్య క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మంగ, ఏటీపీ తిరుమల్, డిడబ్ల్యు వాణి ఆయా పాఠశాల కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మోడల్ అంగన్‌వాడీ రూపకల్పనలో భాగస్వామ్యం అవ్వండి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపు**

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికంగా, సురక్షితంగా, పిల్లల స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో "మోడల్ అంగన్‌వాడీ డిజైన్ ఛాలెంజ్" కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రస్తుత అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించినప్పుడు, సౌకర్యా లు, భద్రత, సౌందర్యం, ప్రాప్యత మరియు పర్యా వరణ స్థిరత్వం వంటి అంశాలలో మెరుగుదల కు విస్తృత అవకాశాలు ఉన్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ప్రారంభబాల్య సంరక్షణ మరియు విద్య కోసం అంగన్‌వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే ఈ డిజైన్ ఛాలెంజ్ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు. డిజైన్ రూపకల్పనకు మొత్తం వ్యయం రూ. 12 లక్షల నుండి రూ. 20 లక్షల మధ్య (కన్సల్టెన్సీ ఫీజులతో సహా) ఉండాలని సూచించారు. బిల్ట్‌అప్ ఏరియా సుమారు 600 చదరపు అడుగులు ఉండి, ఆట స్థలం, అధ్యయన ప్రాంతం, వంటగది, నిల్వ గది మరియు టాయిలెట్ వంటి అన్ని అవసరమైన సదుపాయాలు కలిగి ఉండాలని చెప్పారు. అలాగే ఈ డిజైన్ 30–40 మంది పిల్లలు మరియు 10 మంది పెద్దలు సౌకర్యవంతంగా ఉపయోగించగల విధంగా ఉండాలని సూచించారు. డిజైన్ సమర్పించే ఆర్కిటెక్టులు మరియు కన్సల్టెంట్లు ప్రాజెక్ట్ రూపకల్పనతో పాటు అమలు దశలో సాంకేతిక సహకారం అందించగల సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపికైన ఉత్తమ డిజైన్ జిల్లాలోని ఇతర అంగన్‌వాడీ కేంద్రాలకు నమూనా ప్రాజెక్టుగా ఉపయోగించబడుతుందని తెలిపారు. డిజైన్ ప్రతిపాదనలను 2025 నవంబర్ 12 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించవలసి ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల ఆర్కిటెక్టులు తమ ప్రతిపాదనలు collector-bdd@telangana.gov.in అనే ఇమెయిల్‌కి పంపవచ్చని తెలిపారు. సమర్పించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల సాంకేతిక నిపుణులతో కూడిన కమిటీ పరిశీలించనుంది. మూల్యాంకన సమయంలో కార్యాచరణ, ఆవిష్కరణ, స్థానిక పదార్థాల వినియోగం, ఖర్చు




సమర్థత, స్థిరత్వం మరియు ప్రతిరూపణ సాధ్యత వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు. కమిటీ తీసుకునే నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది. జిల్లాలోని చిన్నారుల అభివృద్ధి, భద్రత, సృజనాత్మక వాతావరణం మరియు విద్యా నాణ్యత పెంపు కోసం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యమైందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్య భావనతో ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు, డిజైన్ నిపుణులు ఈ డిజైన్ ఛాలెంజ్‌లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జిల్లాలో ఆవిష్కరణాత్మక దృక్పథానికి దోహదం చేసి, చిన్నారుల కోసం సురక్షితమైన మరియు స్ఫూర్తి దాయకమైన నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించడం లో మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.

## విద్యుత్ ఉద్యోగులు అంకురిత దీక్షతో పని చేయాలి

**– పవర్ డిప్లొమా ఇంజనీర్స్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షునిగా ఎన్నికైన, వై. వెంకటేశ్వరరావు**

**– అభినందించిన రాష్ట్ర మార్క్ పెడ్ మాజీ డైరెక్టర్, కొత్వాల**



**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, విద్యుత్ ఉద్యోగులు అంకురితదీక్షతో పని చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. తెలంగాణ రాష్ట్ర జెన్ కో పవర్ డిప్లొమా ఇంజనీర్స్ (తెలంగాణ జెన్కో) రాష్ట్ర కార్యవర్గానికి పాల్వంచకు చెందిన వై. వెంకటేశ్వరరావు (వై. వి.) (రిటైర్డ్ ఏ డి ఈ)ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఎస్. సీతారాంరెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీగా ఎస్. రాంచంద్రరావు, ఉపాధ్యక్షునిగా ఎం. నాగ శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా ఎస్.రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.నరేందర్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్. సురేంద్రా చారి, కేటీపీస్,7వ దశ జోనల్ సెక్రటరీగా డి.శ్యాం సుందర్ రావులి ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాత పాల్వంచలోని, కొత్వాల, స్వగృహంలో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులను,కొత్వాల, శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, చింతల చెర్వు రమేష్‌లి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై గుంతలకు సర్కార్ మరమ్మతులు చేయకుంటే కాంగ్రెస్ నాయకులను తిరగనివ్వం

**కూకట్‌పల్లి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక)**

రోడ్ల పై ఏర్పడిన గుంతలకు సర్కార్ మరమ్మతులు చేయకుంటే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ నాయకులను తిరగనివ్వబోమని కూకట్‌పల్లిలోని బాలాజీనగర్ 115 డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ అన్నారు. వర్షాల వల్ల కేపీహెచ్‌బీ కాలనీలోని రోడ్ నెంబర్ వన్ సితార హోటల్ నుండి హైటెక్ సిటీ వైపు వెళ్లే రద్దీ రోడ్లపై ఏర్పడిన పెద్దపెద్ద ప్రమాదకర గుంతలను స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి



పరిశీలించారు. హెవీ ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా హైదరాబాద్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తేలికపాటి వానలకు సైతం నగరం నీట మునుగు తుందని, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఆరోపించారు. గుంతలు పడి నెలలు గడుస్తున్నా, ప్రమాదాలు జరిగి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదంటూ సంబంధిత అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా పాలకులు మారి రోడ్లపై దృష్టి సారించి ప్రజల ప్రాణాలను కాపాడాలని, లేకపోతే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ నాయకులను తిరగనివ్వబోమని ఈ సందర్భంగా వినోద్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భగవంత్ రెడ్డి, 115 డివిజన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, గుప్త తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి, నవీన్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ప్రచారం నిర్వహించిన నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఏడవల్లి కృష్ణ**



**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాద్ ఉపఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపి జూబ్లీహిల్స్ వెంగల్ రావు నగర్ డివిజన్ లో విస్తృతంగా పర్యటించి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్, నాయకులు కట్ట సోమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## పలు మృతుల కుటుంబాలకు,పరామర్శించిన కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొనంనేని సాంబ శివరావు






కొత్తగూడెం ఆర్ సి నవంబరు 6 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మరణించిన మృతుల కుటుంబాలను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పరామర్శించి సంతాపం తెలిపారు. చుంచుపల్లి మండలం 3 ఇంక్లైన్ పంచాయతీకి చెందిన ఆర్ టీవీ రిపోర్టర్ సురేష్ తండ్రి కోదూరి బాబురావు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాబురావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన సింగరేణి మాజీ ఉద్యోగి బొంతు సుధాకర్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించి సుధాకర్ మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరగబోయే బై ఎలక్షన్లలో బోరబండ ప్రాంతం లో, ఇంటింటికి ప్రచారం

- బిజెపి పార్టీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూబ్లీ నియోజకవర్గంలో జరగబోయే బై ఎలక్షన్ లో, బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా,బోరబండ ప్రాంతంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీకి ప్రజలలో ఆదరణ పెరిగిందని ఏ ఇంటికి వెళ్లిన ఈసారి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని తప్పకుండా గెలిపిస్తాం,అని అంటున్నారని ప్రజలలో మంచి ఆదరణ భారతీయ జనతా పార్టీ పట్ల ఉందని ప్రచారంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు,హైదరాబాద్ సిటీలో ఉన్న అభివృద్ధి నోచుకోలేదని ఈసారి భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు పై ఓటు వేస్తావని జూబ్లీహిల్స్ ప్రజలు అంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్లమెంట్ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ నెంబర్ పైడిపాటి రవీందర్ కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, ఇల్లెందు మండల అధ్యక్షులు బట్టు రమేష్, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు, కంద్రపు త్రినాథ్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ రహీం, చంద్రుగొండ మండల ప్రధాన కార్యదర్శి %డ% అశ్వరావుపేట సోషల్ మీడియా కన్వీనర్ భూక్య రాంపండు, తదితరులు పాల్గొనడం జరిగింది

# బహుముఖ ప్రజ్ఞాశాలి గోపికమ్మ ఇక లేరు

- శోక సంద్రంలో శిక్షకులు.. కుటుంబ సభ్యులు

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, తెలంగాణ పత్రిక



ఆమె బహుముఖ ప్రజ్ఞాశాలి.. ఈ రంగం ఆ రంగం అని కాదు.. 20 కి పైగా రంగాలలో ప్రతిభ కనబరిచారు.. అంతేనా.. ఆ జ్ఞానం తన వద్దే ఉండకూడదు.. అందరికీ పంచాలని వేల మందికి శిక్షణ ఇచ్చారు.. అందరికీ ఉపాధి బాట చూపారు.. వృద్దాప్యం మీద పడ్డా వెరవక కేంద్రానికి వెళ్లి నిత్య విద్యార్థి లా అందరితో కలిసి పని చేశారు.. మహిళా లోకానికి ఆదర్శం.. కపిల మహిళా సొసైటీ వ్యవస్థాపకులు గోపిక ఇక లేరు.. వేల మంది శిక్షకులకు, భర్త కుటుంబ సభ్యులకు దూరంగా అమ్మ అని పిలిపించుకునే గోపిక అనంత లోకాలకు వెళ్లిపోయి అందరినీ అనాధలు చేసింది. నిజామాబాద్ నగరంలోని కపిల మహిళా సొసైటీ మహిళా సాధికారత కోసం గత 22 ఏళ్లుగా నిర్విరామ కృషి చేస్తోంది. ఈ సొసైటీ ద్వారా వేలాదిమంది మహిళలు వివిధ రకాల కోర్సులను నేర్చుకుని స్వయం ఉపాధితో నిలదొక్కుకున్నారు.. డి ఆర్ డి ఏ ద్వారా గురుకుల డ్రెస్సులను కుట్టడం గోపికమ్మ ఆధ్వర్యం లోని కపిల మహిళా సొసైటీ బాధ్యతగా పని చేసింది. డి ఆర్ డి ఏ ద్వారా గురుకుల డ్రెస్సుల ఆర్డర్ లభించింది. నిజామాబాద్ జిల్లాలోని 45 గురుకులాలకు పైగా స్టూడెంట్స్ కు చెందిన పిల్లల డ్రెస్ లు ప్రతి ఏటా కుడుతున్నారు.. ప్రతి సారి ఆగష్టు 15 కోసం 80 మందికి పైగా కుట్టు మిషన్ లపై పని చేస్తారు. వాటితో పాటు స్కూల్ డ్రెస్సులు గ్రాడ్యుయేషన్ డ్రెస్సులు కూడా కుడతారు.. అయ్యప్ప స్వామి, హనుమాన్ మాల, వినాయక చవితి దసరా పూజా డ్రెస్ల ఆర్డర్లు కూడా బాగానే వస్తున్నాయి.

పేద మధ్య తరగతి మహిళలు ఒంటరి మహిళలకు జీవనోపాధి ఇచ్చారు అయ్యవారు గోపిక. 1991 నుంచి టైలరింగ్ లో వేలమంది మహిళలు అమ్మాయిలకు శిక్షణ ఇస్తూ, 2003లో కపిల మహిళా సొసైటీని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ సొసైటీ సౌజన్యంతో పాటు నాబార్డ్, నెహ్రూ యువ కేంద్ర, ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ, స్కిల్ ఇండియాలోని ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, ఎంఎస్ఎంఈ తదితర పథకాల కింద శిక్షణ ఇస్తున్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగుల తయారీ, హ్యాండీ క్రాఫ్టు, క్రిస్టల్ క్రాఫ్ట్, చేతి కళలు, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగులపై పెయింటింగ్(స్క్రీన్ ప్రింటింగ్), పేపర్ బ్యాగులు, గ్లాసుల తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, రాఖీల తయారీ, బ్యాంగిల్స్ మేకింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ తీసుకున్న వారందరికీ సర్టిఫికెట్లు ఇస్తున్నారు..

**గాంధీ నుంచి కలాం వరకూ...**

గోపిక జీవితం మహిళలందరికీ ఆదర్శం.. ఆమె జీవితం తెరిచిన పుస్తకం.. అందరికీ శిక్షణ ఇస్తూ ఉపాధి నిస్తూ అందరికీ అమ్మ అయ్యారు.. వారందరినీ అనాధలు చేసి అనంత లోకాలకు వెళ్లిపోయారు. గోపికమ్మ గుండెపోటు తో తుది శ్వాస విడిచారు.. గాంధీజీ వరంగల్ కు వచ్చిన సందర్భంలో స్వదేశీ ఉద్యమం లో భాగంగా గోపిక నానమ్మకు ఒక కుట్టు మిషన్ లభించింది.. ఆ కుట్టు మిషను ఆమె గోపిక కు ఇచ్చారు.. హన్మకొండ కు చెందిన గోపిక ను కామారెడ్డి జిల్లా బాన్సువాడ దేశాయి పెట్ కు చెందిన శ్రీనివాస్ కు ఇచ్చి పెళ్లి చేశారు.. ఆయన నిజామాబాద్ గిరిరాజ్ కాలేజ్ ప్రిన్సిపల్ గా పని చేసి రిటైర్ అయ్యారు.. ప్రస్తుతం గోపిక నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రం లో బీసీ రాజ్యాధికార సమితి లో సలహాదారుగా పని చేస్తున్నారు.. భార్య గోపిక కు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు.. గోపిక ఆధ్వర్యంలో తయారు చేసిన రాఖీలు ఓసారి ఢిల్లీలో అప్పటి రాష్ట్రపతి కలాం సర్ మెచ్చుకున్నారు.. గోపిక గురుంచి తెలుసుకొని అభినందించారు..

**ఎందరికో ఆదర్శం..**

గోపిక సేవలకు గాను అనేక అవార్డులు వచ్చాయి. 2007, 2017లో గోపికకు ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డులు వచ్చాయి. కాగా చిన్నతరహా రుణాలు, అక్షరాస్యత, మాతాశిశు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుండడంతో జిల్లాకు వచ్చిన కలెక్టర్లందరూ గోపికను ఆదర్శంగా చూపించారు.. గోపిక మరణం ఆమె దగ్గర శిక్షణ తీసుకున్న వారందరినీ తీవ్రంగా కలిచి వేసింది.. అమ్మ దూరం కాలేదని మాలోనే ఉంటారని రోదిస్తున్నారు.. గోపిక సందడి లేక ఇప్పుడు కపిల మహిళా సొసైటీ మూగబోయింది...

# తరం మారిన కొన్ని కులాల ఆచారాలు మారలే

- ఇప్పటికీ బాల్యవివాహాలు జరిగేనా
- కొన్ని కులాలలో కఠినమైన ఆచారాలు...

తెలంగాణ, పత్రిక నవంబర్ 6 జగిత్యాల జిల్లా ప్రతినిధి

సంచార జాతులలో శతాబ్దాలుగా వస్తున్న కుల ఆచారాలు ఇప్పటికీ మారని పరిస్థితి ఇప్పటికీ మనం చూస్తున్న కొన్ని ప్రాంతాలలో పలు కులస్తులు వారు వారి పెద్దల ఆచారాల పట్ల వాళ్లు వ్యవహరిస్తూ ఇప్పటికీ కులాంతర వివాహాలు జరిగిన గాని వారిని కులం నుండి బహిష్కరించడం బాల్యవివాహం చేయడం అది వారిలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మారని పరిస్థితి ఆ కాలంలో భర్త చనిపోయిన భర్తతోపాటు తన భార్య అయిన అతనితో చితిమంటలో కాలిపోవాల్సిందే అప్పటి ఆచారాలు అంత కఠినంగా ఉన్నా వారు ఒక వరంగానే దానిని పొందుతూ వచ్చారు. తప్ప ఆచరణ మాత్రం మరువబోవు అని ఇప్పటికీ కొన్ని కులాలలో అవి రహస్యంగా జరుగుతూనే ఉన్నాయి.

**బాల్యంతర వివాహం :** చిన్నప్పుడు పుట్టగానే చిన్న వయసులోనే వివాహం చేసి అత్తారింటికి పంపే వారు. భర్త చనిపోగానే ఆమె వేరే పెళ్లికి అర్హులు కాదు అని హెచ్చరించేవారు.

**భర్త చనిపోయిన తర్వాత :** తాను ఏ వివాహానికి వెళ్లిన తన భర్తతో ఉన్నంతసేపే తనని భర్త చనిపోవడం గాని వదిలేయడం గాని చేయగానే ఇస్త్రీకి మరో పెళ్లి చేసుకున్న ఆ కులములో ఆమెకు మంచి చెడ్డకు ఎవరూ పిలవరు భర్త వేరే పెళ్లి చేసుకోవచ్చు కానీ స్త్రీకి ఒక్కసారి పెళ్లి చేసుకోగానే మరో పెళ్లికి అవకాశం ఇచ్చే వాళ్ళు కాదు ఒకవేళ అవకాశం ఇచ్చిన కూడా తన కడుపులో పుట్టిన సంతానానికి మాత్రం మంచి చెడుకు పిలిచేవారు.

**కులంతర వివాహం :** స్త్రీ గాని పురుషుడు గాని కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారిని కులం నుండి వెలివేసి వారిని ఏడు సంవత్సరాల పాటు వారి ఇంటిని ఎవరు వెళ్లేవారు కాదు తన ఇంట్లో చావైనా బ్రతుకైనా వాళ్లే చూసుకునేవారు తప్ప ఆ కులస్తులు వచ్చి మంచి చెడ్డ పనికి ఎవరు వచ్చే వాళ్ళు కాదు వారు కులం లోకి రావాలంటే కుల పెద్దల సాక్షిగా పంచాయతీ నిర్వహించి వారి ద్వారా డబ్బులు స్వీకరించి కులంలోకి ఆహ్వానించేవారు. కులంలోకి వచ్చిన కూడా వారిని మంచి పనులకు పిలిచేవారు కాదు వారి పుట్టిన సంతానంను మాత్రం పిలిచి గౌరవించేవారు.

**మరణించిన వారి పరిస్థితి :** కులంతా వివాహం చేసుకున్న వారి ఇంట్లో ఎవరైనా మరణించిన వారి ఇంటి చుట్టుపక్కల ఎవరూ వెళ్లేవారు కాదు ఎందుకంటే కొన్ని కులాలలో ఆచారం ఇప్పటికీ కొనసాగుతుంది. మనుషులంతా ఒక్కటే అని సామెత మరిచిపోయి కులం మత్తులో పడి మనుషులు మనిషినే మర్చిపోయా పరిస్థితిని మనం కొన్ని కులాలలో ఇప్పటికీ చూస్తున్నాం. కుల ఆచారాలతో చాలామంది చనిపోవడం జరిగేది. వారు మాత్రం వారి కుల ఆచారాలను విడిచిపెట్టబోమని వారు ఎవరు తప్పు చేసినా వారిని క్షమించేది లేదు కుల బహిష్కరణ చేయడమే తన పూర్వికులు నేర్పిన విద్య అని ఇప్పటికీ కొనసాగుతున్నారు.

# ప్రమాదంలో చేతి కదిలికలను కోల్పోయిన, వ్యక్తికి సంక్లిష్టమైన డబుల్ - లెవెల్ ముంజేయి పుర నిర్మాణ సర్జరీ విజయవంతంగా నిర్వహించిన

- హైటెక్ సిటీ యశోద ఆస్పటల్ డాక్టర్,పి, ప్రకాష్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హెూటల్ శ్రీకృష్ణ లో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వారు ప్రెస్ మీట్ నిర్వహించి, మాట్లాడుతూ, హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లోని, ప్లాస్టిక్ మరియు పుర నిర్మాణ శాస్త్ర చికిత్స విభాగం శాస్త్ర చికిత్స నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించింది, 41 సంవత్సరాల, వెల్డర్ భూక్య లింగమూర్తికి, సంక్లిష్టమైన డబల్ - లెవెల్ పోర్న్ ఆర్మ్ పునర్నిర్మాణాన్ని విజయవంతంగా నిర్వహించింది, అతను పనిలో ఉన్నప్పుడు ఐరన్ యంత్రం వలన ప్రమాదవశత్తు తీవ్రంగా గాయపడ్డాడు, స్థానిక హాస్పిటల్ లో ప్రథమ చికిత్స పొందిన తర్వాత, పేషెంట్ ని యశోద హాస్పిటల్ కి తీసుకొని వచ్చారు, పేషంట్ కి లోతైన గాయాలు అయ్యాయి, అయితే చేతి కండరాలు కోల్పోవడం మరియు గాయం చలనం లేకపోవడం వంటివి కనిపించాయి, వ్యాక్సిమల్ మరియు డిజిటల్ ముంజెయ్ రెండింటిలోనూ బహుళ స్నాయువులు నరాలు మరియు, నాలాలను అన్వేషించడానికి





మరమ్మతు చేయటానికి వెంటనే శాస్త్ర చికిత్స చెయ్యాలనే నిర్ణయం తీసుకున్నాను, డాక్టర్, పి, ప్రకాష్, కన్సిడెంటెడ్ ప్లాస్టిక్, పునర్నిర్మాణ శాస్త్ర చికిత్స నేతృత్వంలో జరిగిన ఈ ప్రక్రియలో అధునాతన పునర్నిర్మాణ పద్ధతులను ఉపయోగించి, క్లిష్టమైన నిర్మాణల మైక్రో సర్జికల్, మరమ్మత్తు జరిగింది, ఈ శాస్త్ర చికిత్స విజయవంతమైంది, రక్త ప్రసరణ బాగా పునర్దించబడింది, చేతి వేళ్ళు వాల్కు లారిటీ ( శరీర కణజాలకు పోషకాలు మరియు ఆక్సిజన్ అందించటం ) సంరక్షించబడింది,

**యశోద హాస్పిటల్ గురించి**

గత 30 సంవత్సరాలుగా హైదరాబాదులోని, యశోద హాస్పిటల్ ప్రపంచ స్థాయి పరికరాలతో, నాలుగు బ్రాంచీలు( సికింద్రాబాద్, సోమాజిగూడ, మరియు మల్లక్ పెట్,హైటెక్ సిటీ,) 4 వేల పడకల కలిగి ఉన్న, అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వైద్య అవసరాలకు అనుగుణంగా, అవసరమైన వైద్యులచే, అధునాతన సాంకేతికాలతో, ఇప్పుడు అందరికీ చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు సురుకైన నాయకత్వం, మరియు బలమైన నిర్వాహన వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యమైన పరిణామాలు అందించే దిశగా అతి ఉత్తమ కేంద్రముగా మన యశోద హాస్పిటల్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్, అభివృద్ధి చెందింది,

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జన విజ్ఞాన వేదిక వార్షిక సమావేశం

**మంగపేట,నవంబర్ 06( తెలంగాణ పత్రిక):**

జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ వార్షిక సమావేశం కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన జడ్పిహెచ్ఎస్ కమలాపురం పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు వైజ్ఞానిక అభిరుచులను పెంచుకోవాలని మూఢనమ్మకాల పట్ల జాగ్రత్త కలిగి ఉండాలని సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని ప్రయోగాలు చేయడంలో ముందుండాలని కోరారు.ఇందులో మొదట వైజ్ఞానిక సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన ధర్మ ప్రకాష్ ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల కలిగే నష్టాల గురించి పర్యావరణ సమస్యలు ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయ పరిసరాలు పరిరక్షించుకోవాల్సిన అవసరం గురించి



ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల కలిగే అటవీ విధ్వంసం జీవ వైవిధ్య విధ్వంసం నేల నష్టం మరియు భూభాగ ఆకృతి మార్పు గాలి కాలుష్యం శబ్ద ప్రకంపనలు నీటి కాలుష్యం మానవ ఆరోగ్యం పంటల ఉత్పత్తి జలజీవాలు లేదా జలచరాలు ప్రమాదంలో పడ్డ తీరుతెన్నులను చాలా చక్కగా విశదీకరించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ ఈ సంవత్సర కాలంలో జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ చేసిన అన్ని పనులను కూలంకషంగా ప్రధాన కార్యదర్శి నివేదిక ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు చెంచయ్య, ధర్మ ప్రకాష్, అధ్యక్షులు కోయ్యాడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, చెకుముకి టాలెంట్ టెస్ట్ జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు, మహిళా సమతా సొసైటీ కన్వీనర్ అనిత గారు ఆరోగ్య కమిటీ కన్వీనర్ మునిగాల రాకేష్ సోషల్ జస్టిస్ కమిటీ కన్వీనర్ నరేష్, ఇంకా అనేకమంది ఉపాధ్యాయులు ప్రసాద్ సునీత ప్రేమ్ బులక్ష్మి విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్**

**-ఈరోజు సంగారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన చేయడం జరిగింది**

**తెలంగాణ దినపత్రిక ఆందోల్ నియోజకవర్గం (నవంబర్ 6)**

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ తెలంగాణలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు దాదాపు 6 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం తన ఎన్నికా ప్రణాళికల్లో (మానిఫెస్టో) స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ, ఈ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో పూర్తి అశ్రద్ధ చూపుతోంది. ఈ ఆలస్యం వల్ల విద్యార్థులు భారీ మొత్తాల్లో ఫీజు



రుణాల్లో చిక్కుకుని, చదువు ఆపివేసే పరిస్థితికి దిగబడ్డారు. ఇది ప్రభుత్వం ఇచ్చిన హామీలను మోసం చేయడమే కాక, విద్యార్థుల భవిష్యత్తును బెదిరించే చర్య! అని అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ పై అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయడం లేదని అన్నారు. విద్యార్థుల పైన ఎందుకు ఇంత కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు అదే విదంగా ఒక వైపు ప్రైవేట్ కాలేజీ లు స్కాలర్షిప్ల కోసం బంద్ నిర్వాహిస్తుంటే మరోపక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలపై విజిలెన్స్ దాడులు నిర్వాహిస్తు ప్రైవేట్ కళాశాల యజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేయిస్తు వేదిస్తున్నా పరిస్తితి ఉంది . విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్లు అడిగితే ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం డబ్బులు కడితేనే మేము సర్టిఫికెట్లు ఇస్తాం అని విద్యార్థులను చాలా ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలాను అడ్డుకుంటామని అన్నారు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మోహన్ ,చందు, రాజకుమార్, ఆకాష్ ,వినయ్,నవీన్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతాం

**(తెలంగాణ పత్రిక నవంబర్ 6 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)**

టిజీయుఈఈయు – సీఐటీయూ ఖమ్మం జిల్లా జనరల్ బాడీలో యూనియన్ నాయకుల పిలుపులో పాల్గొని ప్రసంగించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. ప్రసాద్ యూనియన్ లోకి బారి చేరికలు కిఖమ్మం : విద్యుత్ శాఖ లో అనేక సమస్యలు ఉన్నాయని వీటి ద్వారా ఉద్యోగులు , కార్మికులు క్రింది స్థాయి కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వీటిని తక్షణం పరిష్కరించుకుంటే ఆందోళన చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలియపరిచినది . బి .పుష్ప రాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఖమ్మం జిల్లాలో క్రింది స్థాయి జూనియర్ లైన్మెన్ , జూనియర్ అసిస్టెంట్ పోస్టులు , సబ్ స్టేషన్ లలో ఆపరేటర్ ఖాళీగా ఉన్నాయని దీనిద్వారా పని భారం మిగతా వారిపై పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూనియన్ తెలిపింది . కొత్త గా సబ్ స్టేషన్ నిర్మించే వాటిలో ఉద్యోగులను నియమించలేదని దీని ద్వారా కార్మికులు ఉద్యోగులు అధిక శ్రమ పడాల్సి వస్తుందని అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని , సెలవులు ఇవ్వకుండా కార్మికుల్ని , ఇబ్బందులకు గురి చేస్తున్నారని కమిటీ ఆరోపించినది . వెంటనే వీటి



స్థానంలో నియామకాలు చేపట్టకపోతే ఖమ్మం స్.ఈ ఆఫీస్ ముందు ఆందోళనలు చేయనున్నట్లు కమిటీ తెలిపింది . సంస్థల్లో వెంటనే అన్ని క్యాడర్ల ప్రమోషన్ ఇవ్వాలని కమిటీ డిమాండ్ చేసింది . కిందిస్థాయి కార్మికులకు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని , అనేక సంవత్సరాలుగా వీరు పని చేస్తున్నారని , గత ప్రభుత్వాఓ , యాజమాన్యాలు వీరికి తీవ్ర అన్యాయం చేశాయని కావున తక్షణం వీరి సమస్యల పరిష్కరించి , ఉపాధి కల్పించాలని , వారు విద్యుత్తు బిల్ కలెక్టర్లు , అన్మాన్ కార్మికులు , మీటర్ రీడర్లు , ఎస్పీఎం , స్టోర్ , కార్మికుల ఉన్నారని , వీరికి కనీస వేతనాలు 26 వేలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు . ఆర్టిజన్లనే గ్రేడ్ చేంజ్ చేసి వీరిని కన్వర్షన్ చేయాలని , తక్షణం ఖాళీ పోస్టర్లలో వీరిని భర్తీ చేయాలని ఆర్టిజన్ అనే పదం లేకుండా అందరిని సంస్థల్లో విలీనం చేసుకోవాలని కమిటీ విజ్ఞప్తి చేశారు . కొత్తగా సెక్షన్ ఆఫీసులు డివిజన్ ఆఫీసులు , రెవెన్యూ ఆఫీసులు వచ్చాయని వీటికి అనుగుణంగా క్షేత్రస్థాయి సిబ్బందిని , అదనపు పోస్టులు మంజూరు చేయలేదని , కాళీ పోస్టులే భర్తీ చేయకుండా కార్మికులని ఇబ్బందులుపెట్టి శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని , తక్షణం అదనపు పోస్టులు సాంక్షన్ ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేశారు . భారీ చేరికలు , యూనియన్ పట్ల పోరాటాల పట్ల ఆకర్షితులై జూనియర్ లైన్మెన్లు మీటర్ రీడర్లు అన్ మేన్ కార్మికులు . బిల్లు కలెక్టర్లు , అనేకమంది యూని యన్ లో చేరారు . వీరికి జిల్లా నాయకులు అధ్యక్షులు పుష్ప రాణి , కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు , వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డా. వెంకటేశ్వరరావు , ఆర్టిజన్ల నాయకులు గంటా శ్రీనివాసరావు సత్తుపల్లి నాయకులు ఉగ్గం వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు , వైరా నాయకులు రాజేష్ , ఖమ్మం నాయకులు సీతయ్య , సత్యనారాయణ రెడ్డి , కమలాకర్ లు వీరికి యూనియన్ కండవా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు . వీరి కోసం యూనియన్ బలంగా పోరాడుతుందని రాబోయే రోజులలో శాఖ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల సమస్యల పరిష్కరించే వరకు నిరంతరం పోరాడుతుందని భవిష్యత్తులో జిల్లాలో ఉన్న ఉద్యోగులందర్నీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు చేయనున్నట్లు కమిటీ తెలిపింది . ఈ సమావేశంలో, రామయ్య , లాలయ్య , మధు , రామకృష్ణ , వీరయ్య , నరేష్ , మహిళా ప్రతిని ధులు , రాధ , సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యాజమాన్య దినోత్సవము

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 06**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో గురువారం ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ ట్రాక్టర్ యాజమాన్యం దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 6న జరుపుకుంటారు. ఈ దినోత్సవం వేడుకల వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ యజమానులైన రైతుల కృషిని, ప్రాముఖ్యతను గుర్తించడం. ట్రాక్టర్లు కేవలం వ్యవసాయానికే కాకుండా, ఫ్రంట్‌బ్లేడ్, వరికోత మిషన్లు వంటి వాటితో వేలాది మందికి ఉపాధిని కల్పిస్తున్న విషయాన్ని హైలైట్ చేయడం. ట్రాక్టర్ల రాకతో వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులను అభివృద్ధిని స్మరించుకోవడం. చాలా గ్రామాల్లో, ట్రాక్టర్ యజమానులు డీజే సౌండ్‌లతో భారీ ఊరేగింపులు వంటి కార్యక్రమాలను



ఉత్సాహంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రెండ్ల గంగరాజు, ఉపాధ్యక్షులు గోగురి తిరుపతిరెడ్డి,చెపురి లచ్చయ్య,విలసాగర్ వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజు, క్యాషియర్ చేపూరి మహేష్ ,కార్యవర్గ సభ్యులు గోదల మనోహర్ ,మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,గుడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కష్టం తెలిసిన వ్యక్తి బండి సంజయ్ కుమార్

**-విద్యార్థుల ఫీజు భరిస్తానని చెప్పడం హర్షించదగ్గ విషయం**

**-బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి బాద నరేష్**

**ముస్తాబాద్ నవంబర్ 06(తెలంగాణ పత్రిక)**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థి,విద్యార్థులకు పరీక్ష ఫీజుకు అయ్యే ఖర్చు భరిస్తానని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలుపడం హర్షించదగ్గ విషయమని ముస్తాబాద్ బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ అన్నారు.గతంలో కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 20వేల సైకిల్ పంపిణీ చేసిన ఘనత ఉందని అన్నారు.కష్టం విలువ తెలిసిన వ్యక్తి అని,సామాన్య కార్యకర్త స్థాయి నుండి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి వరకు ఎదిగిన తీరు అందరికీ తెలిసినదేనని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థి,విద్యార్థుల పక్షాన మరియు ముస్తాబాద్ మండల తరపున నుంచి బండి సంజయ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# సామాజిక ప్రజావేదిక లో అక్రమాలు

**-ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్**

**-రూ.73194 రీకవరీ**



**ముధోల్:06నవంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. మండలంలోని 19 గ్రామపంచాయతీ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన 2024ఏప్రిల్ నుంచి 2025 వరకు రూ.4.59 కోట్లతో జరిగిన వివిధ పనులపై బృందాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో విజయలక్ష్మి పలు అంశాలపై మాట్లాడారు. సభ్యులు తనిఖీ నివేదికలను అధికారు లకు చదివి వినిపించారు. పంచాయతీ కార్యదర్శులు, టీఏలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదన్నారు. అనంతరం డీఆర్‌డీవో మాట్లాడుతూ ముధోల్ మండల కేంద్రంలో నిర్వహించిన సామాజిక తనిఖీల్లో ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలు పాల్పడినట్లు తెలిపారు.అలాగే రికార్డులను సక్రమంగా లేకపోవడం ,మాస్టర్ల కొట్టివేత,ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లను పెట్టుకొని వారి సౌలభ్యం కోసం అక్రమాలకు పాల్పడడం జరిగిందన్నారు. ఒకరికి రెండేసి జాబ్ కార్డులు ఉండడం, పనులకు రాకున్నా డబ్బులను స్వాహా చేసుకోవడం బయటపడిందన్నారు. దీంతో తనిఖీల్లో నిర్లక్ష్యం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పై పూర్తి విచారణ చేపట్టాలని ఎంపీడీవో కు ఆదేశించారు.. ఈ సామాజిక తనిఖీల్లో రూ .14వేలు జరిమానాలు విధిం చినట్లు తెలిపారు. రికార్డుల పరంగా రూ.71,194 పెనాల్టీ రీకవరీకి ఆదేశించారు. ఎంపీడీవో లవకుమార్,ఎంపీవో శివకుమార్, ఏపీవో శిరీష తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్ధవార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు

**-ప్రిన్సిపల్ శ్రీనివాసులు**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,06 (తెలంగాణ పత్రిక):**



వెల్దుర్తి శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 10వ తేదీ నుండి 15 వరకు అర్ధవార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు విధిగా పరీక్షకు హాజరుకావాలని సూచించారు. వార్షిక పరీక్షల కోసం విద్యార్థులు ఈనెల 14వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని, స్కాలర్షిప్ కోసం ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు

# బుగ్గ జాతరకు జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్

**మంచాల నవంబరు 06 మంచాల 6 (తెలంగాణ పత్రిక):-**

తెలంగాణలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామిని రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ పరిసరాలను,గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న పరిశుధ్య పనులను పరిశీలించారు.భక్తుల రద్దీ దృష్ట్యా పారిశుధ్య నిర్వహణకు సిబ్బందిని పంపించే ప్రయత్నం చేస్తామన్నారు.ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యదర్శికి పారిశుద్ధ్యంపై పలు సూచనలు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి,ఆరుట్ల పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,పలు పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## తూతు మంత్రంగా ప్రజా వేదిక

**- ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్ సరికాదు**



**ముధోల్:06నవంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 2024- 25 సామాజిక ప్రజావేదిక తనిఖీ తూత మంత్రంగా నిర్వహించినట్లు ముధోల్ మండల నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ముధోల్ లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ సృజనను సస్పెండ్ చేయడంపై మండిపడ్డారు. ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు, అవినీతి పాల్పడినట్లు జిల్లా అధికారి ఎలాంటి విచారణ జరుపకుండా సస్పెండ్ చేయడం సరికాదని డిమాండ్ చేశారు. విచారణ చేపట్టి ఫీల్డ్ అసిస్టెంట్ సృజనను విధుల్లో తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటివార్ రమేష్,గడ్డం సుభాష్, నారాయణ, మోహన్ యాదవ్ ఉన్నారు.

## బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కల్వకుంట గ్రామ జ్యోతిరావు పూలే విగ్రహం ముందు బీసీ నాయకులు నిరసన



**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,06 (తెలంగాణ పత్రిక):**

బీసీ రిజర్వేషన్ల సాధనకు రాష్ట్ర బిసి జేఏసీ పిలుపు మేరకు మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహం ముందు బీసీ సంఘాల నాయకులు నోటికి నల్ల గుడ్డ కట్టుకుని నిరసన తెలిపారు. సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ... బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు బీసీల హక్కుల కోసం బీసీ సంఘాలు నిరంతర పోరాటం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల శ్రీరామ్, మంగలి లక్ష్మీ నరసింహ , మద్దెల లక్ష్మణ్, రంగ కృష్ణ, మంగలి పరశురాములు , రంగ మల్లేష్, నర్సింలు, బాస భూపాల్, మద్దెల భాను, చాకలి సిద్దయ్య , మన్నే మైపాల్, మన్నే స్వామి, కొమరయ్య , రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**-సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి**



**దేవరుప్పుల నవంబర్ 6 (తెలంగాణ పత్రిక):**

ఇటీవల తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ టి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు రూ. 50 వేలు చొప్పున వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుఫాన్ వల్ల ఇండ్లు కూలిన పేదలందరికీ వెంటనే ఇండ్లు మంజూరి చేయాలని ఆయన అన్నారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని వెంటనే వారందరికీ నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ ఆడేపు ఆండాలు కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సింగారపు రమేష్, మండల నాయకులు ఆర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 6**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ తాహసిల్దార్ మారుతి రెడ్డి పరిశీలించారు ధాన్యం మ్యాచరు వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కొనుగోలులో వేగవంతం చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, ఎమ్మార్వో మారుతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి డైరెక్టర్, రాజనర్సు, రాజు గౌడ్, రాజమల్లు రైతులు పాల్గొన్నారు

# అపరిశుభ్రతతో అస్తవ్యస్తంగా ఏరియా హాస్పిటల్







**-పట్టించుకోని హాస్పటల్ సూపర్డెంట్ .**
**-పరీక్షల కిడ్స్ లేక పేద ప్రజలకు వైద్యం కరువు.**
**-హాస్పటల్ ను సందర్శించి సిబ్బందిని ప్రశ్నించిన.**
**-బిజెపి పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్.**

**నర్సంపేట నవంబర్ 6 తెలంగాణ పత్రిక**

ప్రభుత్వ ఆసుపత్రులు పేదల ఆరోగ్య సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తాయి ఉచిత లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు మందులు రోగనిర్ధారణ పరీక్షలు అందుతాయని ఆర్థికంగా వెనుకబడిన వారు వస్తుంటారు, కానీ పేద ప్రజలు అంటే లెక్కలేదన్నట్టుగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ పనితీరు గాలిలో దీపముల ఉందని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన బిజెపి పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ ఆస్పత్రి సూపర్డెంట్ పనితీరు పై దియపట్టారు, బాల్నే జగన్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో నిర్లక్ష్యం, గత కొన్ని నెలలుగా వాటర్ లీకేజీ తో వాటర్ అంతా వృధా అవుతున్నా పట్టించుకోని హాస్పటల్ సూపర్డెంట్ వైద్య సిబ్బంది. హాస్పటల్లో పేషెంట్లకు వినియోగించినటువంటి బ్లేడ్స్ నిడిల్సు, వేస్టేజ్ మొత్తము వంటశాల గది ప్రక్కన బయట డబ్బాలలో వేయడం వల్ల ఆసుపత్రికి వచ్చే ప్రజలు హాస్పిటల్ కు రోగాన్ని తగ్గించుకోవడానికి వస్తారు, కానీ ఇక్కడ రోగాన్ని తగిలించుకోవలసిన పరిస్థితి వస్తుందని, అలాగే రోగులు టెస్టుల కోసం వస్తే మిషన్స్ కరబైన వని వైద్యులు చెబుతున్నారని. పేద ప్రజలకు వైద్య పరీక్షలు అందట్లేదని .ఇంత నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న సూపర్డెంట్ వైద్య సిబ్బంది పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని వెనుకబడిన ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని. బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ డిమాండ్ చేశారు.

## యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన: టౌన్ ఏసీపీ

**(తెలంగాణ పత్రిక నవంబర్ 6 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)**






ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి హజరైన ఏసీపీ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు. ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని సూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు.చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట సోదరభావంతో కలిసిమెలిసి విద్యను అభ్యసించాలని ,అత్యుత్సాహానికిపోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

## 4 కోట్ల విలువ చేసే భూమిని వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేసిన కోదండరెడ్డి

**యాచారం నవంబర్ 06 (తెలంగాణ పత్రిక):-**





ఇచ్చిన మాట ప్రకారం తన సొంత భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేశారు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.గురువారం ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారికంగా వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేశారు.రెండు నెలల క్రితమే తన సొంత గ్రామం ఐన యాచారం గ్రామంలోని 4 కోట్ల విలువ చేసే 2 వేల గజాల స్థలాన్ని,అందులో వున్న భవనాన్ని వ్యవసాయశాఖకు రాసివ్వనున్నట్లు ప్రకటించారు.యాచారం మండలంలోని రైతులు పండించే ఉత్పత్తుల నిల్వ,ఇతర వ్యవసాయ పరికరాలు,పనిమొట్లు పెట్టుకోడానికి ఎంతో ఉపయోగకరంగా వుంది.ఇక శాశ్వతంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలంటే ప్రభుత్వానికి రాసిస్తే బాగుంటదనే ఆలోచనతో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.గతంలోనే ఈ విషయాన్ని స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి వివరించారు.ఐతే దానికి సంబందించిన అధికారికంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది.ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ హర్షన్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ జరిగింది.ఈ ప్రక్రియలో వ్యవసాయ శాఖ తరుపున రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా,ఏడీఏ సుజాత,ఏవో రవినాధ్ పాల్గొన్నారు.

# సైబర్ జాగ్రుకత దివాస్ - అవగాహన కార్యక్రమం




**వెల్గటూర్ నవంబర్ 06(తెలంగాణ పత్రిక)**

ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని సైబర్ జాగ్రుకత దివాస్ సందర్భంగా, అక్షర పాఠశాల రాజారాంపల్లి, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

**ముఖ్యమైన అంశాలు:**

**నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫార్ములు (వ్యాపార పెట్టుబడి మోసం)**
**పార్ట్‌టైమ్ ఉద్యోగాల మోసాలు (పెట్టుబడి మోసం)**
**ఏపీకే ఫైల్స్/తెలియని లింకుల ద్వారా మోసం**
**డిజిటల్ అరెస్ట్ (ఆన్‌లైన్ బ్లాక్‌మెయిల్ మోసం)**

అనే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు.ఈజీ మని కి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడలేదు, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విద్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహ ఉండాలని, మొదట్లో డబ్బులు వస్తున్నట్లు చూపించి, ఆతర్వాత ఆన్‌లైన్ మోసాలకు హెచ్చరిక గుర్తించాలన్నారు. అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరగాళ్ల బలంగా.. వివిధ సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చింది ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం లేదు, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడాలని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవసరం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్‌లు, ఏపీకే ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి కాంప్లయింట్ నమోదు చేయాలి.



# సైబర్ జాగృత దివస్ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన

**-ప్రజలు ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఆన్లైన్ ట్రేడింగ్ ,బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు**

**-సైబర్ డి.ఎస్.పి సుభాష్ చంద్రబోస్**





**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,06 (తెలంగాణ పత్రిక):** ఈ రోజు మెదక్ టౌన్‌లోని ఇందిరా గాంధీ స్టేడియంలో "సైబర్ జాగృత దివస్" సందర్భంగా జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్టేడియంకు వచ్చే వాకర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అమర్ మాట్లాడుతూ, రోజురోజుకీ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని, చిన్న పొరపాట్లు కూడా పెద్ద నష్టాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ట్రేడింగ్ మరియు బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎక్కువగా మోసపోతున్న ముఖ్యమైన మూడు రకాల సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి పెట్టుబడులు దోచుకునే నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్‌ల గురించి వివరించారు. ప్రసిద్ధ కంపెనీల పేరుతో నకిలీ IPOలు చూపించి ప్రజలను మోసం చేసే పద్ధతులు వివరించారు. ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మొదట చిన్న మొత్తంలో పెట్టుబడి అడిగి, అధిక లాభలను వస్తాయని నమ్మబలికి తరువాత పెద్ద మొత్తాలు వసూలు చేసే మోసాల గురించి వివరించారు. ప్రజలు ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండటానికి కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు: గుర్తు తెలియని లింకులు లేదా యాప్‌లను డౌన్‌లోడ్ చేయకూడదు. బ్యాంక్ OTPలు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదు. నమ్మదగని ఆఫర్లు లేదా ఉద్యోగ ప్రకటనలను నమ్మకూడదు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కి కాల్ చేయాలి లేదా వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలి. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ సిబ్బంది సయ్యద్ సతీష్ సాయిబాబా పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించిన ఏ మానస

**-పి ఈ టి సుజాతను అభినందించిన..**

**-విద్య సంచాలకులు డాక్టర్ ఈ నవీన్ నికోలాస్**

**నల్లబెల్లి నవంబర్ 6 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి మండలములోని కేజీబీవీ నల్లబెల్లి పాఠశాలలో పనిచేస్తున్న పి ఈ టి కొక్కు సుజాత 14 సంవత్సరాలుగా విశిష్టమైన నిబద్ధత తో సేవలందిస్తున్నారు విద్యార్థినులలో వ్యక్తిగత క్రీడలు ప్రోత్సహిస్తూ విద్యార్థినిలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుంది సుజాత శిక్షణలో తన శిష్యురాలు ఏ మానస రెజ్లింగ్ లో తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించడం జరిగింది, ఇట్టి విషయాన్ని పురస్కరించుకొని సమగ్ర శిక్షణ తెలంగాణ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాఠశాల విద్య సాంచలకులు డాక్టర్ ఈ నవీన్ నికోలస్ ఐఏఎస్ మాట్లాడుతూ సుజాత మా ఆత్మగౌరవం గౌరవనీయాన్ని ముఖ్యమంత్రి దృష్టిలోని సాధికారత స్ఫూర్తిని నిజంగా ఆచరణలో చూపుతున్నారు అని వ్యక్తం చేస్తూ సుజాత డాక్టర్ ఈ నవీన్ నికోలస్ ను సత్కరించడం జరిగింది. అలాగే కేజీబీవీ నల్లబెల్లి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఏ సునీత ఉపాధ్యాయులందరూ సత్కరించడం జరిగింది.




జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించడం

# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు అరెస్ట్

**-పోలీస్ సిబ్బందిని అభినందించిన డిఎస్పి**

**ముస్తాబాద్ నవంబర్ 07(తెలంగాణ పత్రిక)**




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో గురువారం రోజున మండల ఎస్సై సిహెచ్ గణేష్ తన సిబ్బందితో బంధనకల్ గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు టీవీఎస్ ఎక్సెల్ బండ్లపై అనుమానస్పదంగా తిరుగుతుండగా వారిని పట్టుకున్నారు.వారిని విచారించగా 1)పర్వతం శ్రీను(35) తండ్రి రాజయ్య గ్రామం దుబ్బాక, 2)బాలసంతా నూనె సాయికుమార్(23) తండ్రి యాదగిరి అని తెలిపారు.పాత ఇనుప సామాన్లు కొని అమ్మడం వలన వచ్చిన డబ్బులు కుటుంబ పోషణకు మరియు జల్సాలకు సరిపోవటం లేదని ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని ఎలక్ట్రికల్ మోటార్లు,కరెంటు వైర్లను రాత్రి సమయంలో దొంగలించి అమ్ముకోవాలని నిర్ణయించుకొని ఇట్టి విషయాన్ని వారికి తెలిసిన బడే అనిల్ తండ్రి ఆంజనేయులు గ్రామం సంగుపల్లి, గజ్వేల్ మరియు మోతె సాయిలు తండ్రి ఎల్లయ్య గ్రామం సరుకుల అని వారితో చెప్పగా వారు కూడా దొంగతనం చేయుటకు ఒప్పుకున్నారని తెలిపారు.వీరు నలుగురు కలిసి 2వ తేదీన తెర్లుమద్ది శివారులోని అర్జున్ స్టోన్ క్రషర్ లో దొంగతనంగా ప్రవేశించి 3 సెల్ ఫోన్లు ఎత్తుకు వెళ్లారని,అదే రోజు ముస్తాబాద్ శివారులోని శ్రీ తిరుమల రైస్ మిల్ నందు 4 కరెంట్ మోటర్లు దొంగిలించారని,ఆ తరువాత తేదీ 21/10/2025 రోజున తెర్లమద్ది లోని అర్జున్ స్టోన్ క్రషర్ లోకి ప్రవేశించి రాత్రి సమయంలో 7 టిప్పర్ బ్యాటరీలు,1 ట్రాక్టర్ బ్యాటరీ,స్టోన్ కట్టర్ సీజన్ 2,బీటీ లింక్ చైన్లు 2 మరియు ఇతర ఐరన్ సామాన్లు దొంగిలించారని వీటితో పాటుగా ముస్తాబాద్, పోతుగల్, మద్దికుంట, చీకోడ్, మొర్రాపూర్ ఇంకా చాలా గ్రామాలలో వ్యవసాయ బావుల వద్ద గల కరెంటు మోటార్లను ఎత్తుకెళ్లారని,ఎత్తుకెళ్లిన వస్తువులను అమ్ముటకు గురించి తీసుకపోవుటకు పర్వతం శీను, బాలసంత నూనె సాయికుమార్ అనువారు వారి యొక్క టీవీఎస్ ఎక్సెల్ బండ్ల మీద బంధనకల్ కు రాగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి దొంగలించిన 2 సెల్ ఫోన్లు, 7 టిప్పర్ బ్యాటరీలు,1 ట్రాక్టర్ బ్యాటరీ,2 స్టోన్ కట్టర్ సీజిల్,2 బిటి లింకు చైన్లు,6 కరెంటు మోటార్లు మొత్తం రికవరీ చేసిన సొత్తు విలువ సుమారుగా 4,07,000 రూపాయల విలువ ఉంటుందని సిరిసిల్ల డిఎస్పి కె. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.దొంగతనం చేదించినందుకు పోలీస్ సిబ్బంది ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ ని,కానిస్టేబుల్ సిహెచ్ రాజశేఖర్,టి.నరేష్,ఎండి ఖాసింలను డిఎస్పి అభినందించారుమిగతా నేరస్తులు పరారీలో ఉన్నారని తెలిపారు.

# అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు పెరిగిన వేలం పాటలు



**ఆత్మకూర్ : నవంబర్ 06, (తెలంగాణ పత్రిక):** మినీ మేడారం గా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరలో వేలంపాటలను గురువారం ఎండోమెంట్ సహాయ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరి ముక్కలను పోగు చేసుకునేందుకు వేలం పాట గత జాతరలో 78,216 రూపాయలు కాగా ఈ జాతరలో రెండు లక్షల 15 వేలకు పాట తీసుకోవడం జరిగింది. అలాగే పుట్టు వెంట్రుకలు ప్రోగు చేసుకునే హక్కు గత జాతరలో 1,35000 రూపాయలు కాగా ఈ జాతరలో 1,50,000 వేలకు పాట పోయింది. అలాగే సైకిల్ స్టాండ్ హక్కు కోసం గత జాతరలో ఒక లక్ష 71,000 రూపాయలు కాగా ఈసారి జాతరకు మూడు లక్షల 23 000 పాటకు దక్కింది. అలాగే పేలాలు పుట్నాలు అమ్ముకోవడానికి గత జాతరలో 5500 పాట కాగా ఈసారి జాతరకు 6100 రూపాయలకు ఖరారు జరిగింది. మొత్తం నాలుగు వేలంపాట గత జాతరలోమూడు లక్షల 89 వేల 716 రూపాయలు కాగా ఈసారి వేలం పాటల్లో 6 లక్షల 94,100 రూపాయలకు పాటలు ఖరారయ్యాయి. గత జాతర కంటే మూడు లక్షల 4 వేల 384 రూపాయల ఆదాయం అదనంగా చేకూరిందని జాతర ఈవో అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. బెల్లం కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు, లడ్డు పులిహోర అమ్ముకునే హక్కు కోసం జరిగిన వేలం పాటల్లో ఎవరు పాల్గొనకపోవడంతో వాయిదా వేసామని తిరిగి ఈనెల 25వ తేదీన వేలంపాట నిర్వహిస్తామని ఈవో తెలిపారు. వేలం పాటలకు వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వీర సునంద సుధాకర్ రెడ్డి మాజీ చైర్మన్ బోరిగం స్వామి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఏలియా, జాతర పూజారులు గోనెల సారంగపాణి, బొల్లెపల్లి సాంబశివరావు, గోనెల రవీందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన ఎస్సై మల్లేష్

**కోదాడ : నవంబర్ 06 (తెలంగాణ పత్రిక)**

జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ స్థానిక జయ పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్స్, మహిళల భద్రత, బాలికా చైతన్యం,సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. టీ సేఫ్ యాప్ పై విద్యార్థినిలు అవగాహన కలిగియుండాలని అన్నారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణు, షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ లు సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నర్మాల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తాహసిల్దార్ మారుతిరెడ్డి



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 6:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలోనీ గురుకుల పాఠశాలను గురువారం రోజున తాహసిల్దార్ మారుతి రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు విద్యార్థులకు అందుతున్న భోజనం తో పాటు అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు తాహసిల్దార్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ ఉన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు



**లోకేశ్వరం నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లోకేశ్వరం పోలీసులు తెలిపారు. గురువారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వాడటం సర్వసాధారణమైందని అన్నారు. స్మార్ట్ ఫోన్ల వల్ల లాభం ఎంత ఉందో నష్టం కూడా అంతే ఉందని తెలియజేశారు. చరవాణులకు అపరిచితుల నుంచి వచ్చే ఏపీకె ఫైళ్లను తెరిచి చూడొద్దని సూచించారు. అదేవిధంగా వన్ టైం పాస్వర్డ్ లను ఎవరితో పడితే వారితో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లయితే తక్షణమే 1930 కి గానీ, డయల్ 100 కు గానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు, ఆడపిల్లలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీమ్లను సంప్రదించాలని తెలియజేశారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్లు రాజేశ్వర్, రామారావుసాయి ప్రశాంత్, సర్దార్ మరియు గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

## ప్రజా వేదిక కు ప్రతి గ్రామం నుండి రావాలి

**-యం పి డి ఓ ఆంజనేయులు**

**మోతె నవంబర్ 6 తెలంగాణ పత్రిక**

గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 15వ ప్రజా వేదిక ను శుక్రవారం ఉదయం 10 గంటలకు యం పి డి ఓ కార్యాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని యం పి డి ఓ ఆంజనేయులు తెలిపారు 01/04/2024 నుంచి 31/03/2025 వరకు మండలం లోని వివిధ గ్రామాలలో జరిగిన పలు పనులపై సుమారు 14రోజుల పాటు గ్రామాలలో ప్రజా తనిఖీ చేయడం జరిగిందని మండలం లోని ప్రతి గ్రామ ప్రజా తనిఖీ వివరాలు వెల్లడించడం జరుగుతుందని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసిన ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు.

## మిత్రుడికి అండగా నిలిచిన తోటి మిత్రులు



**దేవరుప్పుల, నవంబర్ 6 (తెలంగాణ పత్రిక):** మిత్రుడికి అండగా నిలిచారు తోటి మిత్రులు..మండలం లోని పెద్దమడూర్ గ్రామానికి చెందిన రుద్రోజు బ్రహ్మచారికి ఇటీవల ప్రమాదవశాత్తు చేయి విరిగింది కొద్ది రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎన్నో పద్యంలో తనతో చదువుకున్న తోటి పదవ తరగతి మిత్రులు విషయం తెలుసుకొని బ్రహ్మచారి ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. అనంతరం బ్రహ్మచారి తో పాటు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకపు శేఖర్ గౌడ్, బోనగిరి పరుశరాములు, వర్రె ఐలయ్య, వర్రె కృష్ణ, మానుపాటి ఉపేందర్, మేకపోతుల యాకయ్య, గనుపాక నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పైన అవగాహన సదస్సు నిర్వహించిన

-ఎస్ఐ ,కృష్ణ సాగర్ రెడ్డి



**గొల్లపల్లి నవంబర్ 06తెలంగాణ పత్రిక**

గొల్లపల్లి మండలం లోని శ్రీ రాములపల్లి గ్రామంలో సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరుగు పలు వీధి విధానాల గురించి తెలియజేస్తూ, సైబర్ క్రైమ్ అయిన తర్వాత తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను, సూచనలను తెలియజేశారు. ఇటీవల క్రిప్టో కరెన్సీ, ఆన్లైన్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్, ఆన్లైన్ గేమింగ్, ఏపీకే ఫైల్స్, ఫేక్ ఇన్సూరెన్స్, పార్ట్ టైం జాబ్స్, డీప్ ఫేక్ ఫొటోస్ అంటూ పలు విధాలుగా జరిగే సైబర్ నేరాల గురించి వివరిస్తూ, తగిన సూచనలు తెలియజేశారు. ఒకవేళ సైబర్ నేరం జరిగినట్లయితే 1930 కు ఫోన్ చేసి గాని, Www.cybercrime.gov.in పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఈ సదస్సులో గ్రామస్తులు, యువకులు పోలీస్ సిబ్బంది.

## అయ్యప్ప కోవెలలో అన్న వితరణ



**అనంతగిరి: నవంబర్06 (తెలంగాణ పత్రిక)**

అనంతగిరి మండల కేంద్రంలో తెలంగాణ లో శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ ముప్పైఒకటవ (31) రోజు సుమారుగా 350 మందికి పైగా స్వాములు బిక్ష స్వీకరించినారు.గురువారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలుగా ఖానాపురం వాస్తవ్యులు ఆశీర్వాదం గురుస్వామి,కోటమ్మ దంపతులు వారి కుమారుడు రాహుల్ వ్యవహరించినారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, కుందురు జైపాల్ రెడ్డి,ప్రసాద్, భూపతి రావు, గింజుపల్లి సురేష్, గింజుపల్లి రఘు, జగన్, కనగాల వీరయ్య, స్వాములు ,తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థులు

**నంగునూరు, నవంబర్ 6(తెలంగాణ పత్రిక):**



రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన బి.షణ్ముఖ ప్రియ, బి.హారిణి ప్రియ, బి.అఖిల, బి.అశ్విని, ఎం.వైష్ణవి ఈ నెల రెండవ తేదీన సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని సెంట్ మేరీస్ హైస్కూల్లో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ సాఫ్ట్ బాల్ బాలికల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచారు. దీంతో వేరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వీరు ఈ విద్యార్థులు ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జగిత్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రమేశ్ తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీడీ రాజ్ కుమార్ ను, రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను ఆప్ కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు అభినందించారు.

## రోడ్డు మరమ్మత్తులకు మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ ముందుకు

**ఇల్లంతకుంట, నవంబర్ 6 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట నుంచి ఎర్నాన్‌పల్లె వరకు ఉన్న రహదారి గుంతలమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి దుస్థితిని గమనించిన మాజీ సర్పంచ్ బిళ్ళమీది పరుశురాం, ఉప సర్పంచ్ బత్తిని స్వామి గౌడ్ స్వయంగా ముందుకు వచ్చి గుంతలలో మట్టి పోసి మరమ్మతులు చేయించారు.ఈ కార్యక్రమంలో కమటం లక్ష్మయ్య, కమటం రాజయ్య, కంటం పరశురాం, ఎం.డి. బిక్కన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక కల సాకారమైంది: డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీకి ఉద్యమకారుడి హృదయపూర్వక సన్మానం

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 6:**

శ్రమ విలువను గౌరవించిన యువ నాయకత్వం - మంచిర్యాల జిల్లాలో హృద్యమైన దృశ్యం మంచిర్యాల (తెలంగాణ): అధికారం, ఆడంబరం పక్కనపెట్టి... ఒక సామాజిక కార్యకర్త, ఒక ఉన్నత అధికారిని ఆత్మీయంగా సన్మానించిన అపూర్వ దృశ్యం ఇది. ఆ యువ అధికారి సాధించిన విజయం కేవలం వ్యక్తిగతం కాదు, అది ఎంతో మందికి ఆదర్శప్రాయం. అందుకే, తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న మేకల అక్షయ్ కుమార్ మనస్ఫూర్తిగా ఆ యువ డిప్యూటీ కలెక్టర్‌ను గౌరవించారు.- 'గ్రూప్-1' కల సాకారం: విలాయత్ అలీ ప్రస్థానం ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 నియామకాల ద్వారా డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించి, మంచిర్యాల జిల్లాకు కేటాయించబడిన యువ అధికారి విలాయత్ అలీ (ట్రెయినీ) విధుల్లో చేరారు. ఉన్నత లక్ష్యాన్ని ఛేదించి, ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఈ పదవిని అలంకరించిన ఆయన విజయం... కష్టపడే ప్రతి యువకుడికి ఓ సందేశం. ఆ పదవిలో కూర్చున్న వ్యక్తి కేవలం అధికారి కాదు, భవిష్యత్తు తరానికి మార్గదర్శకుడు.



ఉద్యమ వారసత్వం - ఆత్మీయ సన్మానం జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడైన మేకల అక్షయ్ కుమార్, విలాయత్ అలీని కలవడానికి ప్రత్యేకంగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి వచ్చారు. ఒక వైపు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన అనుభవం ఉన్న ఉద్యమకారుడు, మరొక వైపు ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పాత్ర పోషించడానికి వచ్చిన యువ అధికారి... వారి కలయిక అద్భుతం. గురువారం రోజున, అక్షయ్ కుమార్ డిప్యూటీ కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, పూల మాల వేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేకల అక్షయ్ కుమార్ మాటల్లో: "ప్రజలకు సేవ చేయాలనే గొప్ప ఆశయంతో ఉన్నతమైన గ్రూప్-1 ఉద్యోగాన్ని సాధించిన విలాయత్ అలీ గారు మా అందరికీ స్ఫూర్తి. ఆయన నిజాయితీ, కృషి ఎందరో నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలుస్తుంది. జిల్లాకు ఆయన సేవలు ఉపయోగపడాలని కోరుకుంటూ శు భాకాంక్షలు తెలియజేశాం." ఈ సన్మానం, ఉన్నత పదవులకు కులం, మతం, ప్రాంతం అడ్డుకాదని, శ్రమ, పట్టుదల మాత్రమే విజయానికి సోపానాలని మరోసారి నిరూపించింది. కొత్తగా విధుల్లో చేరిన యువ అధికారికి స్థానిక యువత అందించిన ఈ అభినందన, ఆయనపై మరింత బాధ్యతను పెంచింది. డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీని కలిసిన వారిలో చింతగూడ గ్రామ వాసి కుంద నవీన్ కూడా ఉన్నారు.

## భక్తుల అపార విశ్వాసం: గూడెం శ్రీ సత్యనారాయణ స్వామికి భారీ ఆదాయం

**తెలంగాణ పత్రిక దండేపల్లి నవంబర్ 6 :**

మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు ద్వారా దేవస్థానానికి భారీ ఆదాయం సమకూరింది. గురువారం రోజున 42 రోజులకు సంబంధించిన హుండీలను లెక్కించగా, భక్తుల అపారమైన విశ్వాసానికి ప్రతీకగా రూ. 13,96,261/- (పదమూడు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల అరవై ఒక్క రూపాయలు) మొత్తం ఆదాయం వచ్చింది. కానుకల వివరాలు: నగదు ఆదాయం: రూ. 13,96,261/-



బంగారం: 9 గ్రాములు వెండి: 890 గ్రాములు దేవస్థానం అభివృద్ధి, భక్తులకు కల్పించే సౌకర్యాల కోసం ఈ నిధులను వినియోగించనున్నారు. లెక్కింపు ప్రక్రియను ఆలయ కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జి. రమేష్, సీఐ రమణమూర్తి, ఎస్ఐ తహసీనోద్దీన్, పోలీస్ సిబ్బంది, అర్చకులు, శ్రీ సత్యనారాయణ స్వామి సేవ సమితి సభ్యులు, అన్నమయ్య సేవ సమితి సభ్యులు, శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ భారీ ఆదాయం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంపై భక్తులకు ఉన్న నమ్మకాన్ని, ఆరాధనా భావాన్ని మరోసారి చాటిచెప్పింది.

## విద్యా ప్రగతిలోముందడుగుబిబిపిండిప్రోలు జూనియర్ కళాశాల ఓజేటి కార్యక్రమం

**(తెలంగాణ పత్రిక నవంబర్ 6 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)**

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన విద్యార్థుల ప్రయోగిక నైపుణ్యాల అభివృద్ధికి పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విభాగం నూతన దిశగా అడుగులువేస్తుంది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న ఆంధ్ర జాబ్ ట్రైనింగ్ ఓజేటి కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు తమ విద్యార్థులను కోర్సులకు సంబంధించిన వివిధ సేవా సంస్థల కార్యాలయాలు, పరిశ్రమల వద్ద తీసుకువెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తమ చదువుతోపాటు ప్రాక్టికల్ పరిజ్ఞానం ని కూడా పొందుతూ భవిష్యత్తులో ఉపాధికి దారితీసే నైపుణ్యాలను



అలవర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగిక పరిజ్ఞానం కూడా విద్యార్థుల అభివృద్ధికి ఎంతో అవసరం అందుకే ఓజేటి కార్యక్రమాల ద్వారా వారు నేర్చుకుంటున్నారు విషయాలను ప్రత్యక్షంగా అనుభవించాలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఉపాధికి



ఉపయోగపడే అనుభవం లభించిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ అధ్యాపకులు చంద్రమౌళి ఎన్ఎస్ఎస్ పిఓ నారాయణరావు అధ్యాపకే తరులు గోగినపల్లి వీరభద్రం చామకూరి ఉపేందర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు

-ఎస్సై ఎం శ్రీధర్ రెడ్డి

**భీమారం నవంబర్ 6 ( తెలంగాణ పత్రిక):**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో జెడ్పి హెచ్ ఎస్ సైబర్ నేరాల, గంజాయి, మూఢనమ్మకాలు, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, ట్రాఫిక్ రూల్స్, ఉన్నత చదువుల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వాడటం సర్వసాధారణమైందని




అన్నారు. స్మార్ట్ ఫోన్ల వల్ల లాభం ఎంత ఉందో నష్టం కూడా అంతే ఉందని తెలియజేశారు. చరవాణులకు అపరిచితుల నుంచి వచ్చే ఏపీకె ఫైళ్లను తెరిచి చూడొద్దని సూచించారు. అదేవిధంగా వన్ టైం పాస్వర్డ్ లను ఎవరితో పడితే వారితో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లయితే తక్షణమే 1930 కి గానీ, డయల్ 100 కు గానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు, ఆడపిల్లలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీమ్లను సంప్రదించాలని తెలియజేశారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం శ్రీధర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

-తిరుమలాయపాలెం పోలీసులు చైతన్య యజ్ఞం.

**(తెలంగాణ పత్రిక నవంబర్ 6 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)**

సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్య కలిగించేదిగా తిరుమలాయపాలెం పోలీసులు ముందడుగు వేశారు. పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని క్రాస్ రోడ్డు ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీలో విద్యార్థులకు యువత కోసం ప్రత్యేక సైబర్ అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయని మల్టీ లెవెల్ మార్కెటింగ్ ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్స్ ఫ్రాడ్లు బ్యాంకు ఓటీపీ మోసాలు ఫేక్ లింకులు వంటి పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారు ఈ తరహా మోసాల నుంచి తప్పించుకోవాలంటే అప్రమత్త తప్ప మరో మార్గం లేదని హెచ్చరించారు. అలాగే తెలియని




లింకులు బుక్ చేయకూడదు వ్యక్తిగత వివరాలు బ్యాంకు లేదా సమాచారం ఎవరికి ఇవ్వకూడదు ఏదైనా సైబర్ మోసానికి గురైై వెంటనే సైబర్ హెల్ప్ లైన్ 19 30కు కాల్ చేయాలి లేదా డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ సైబర్ క్రైమ్ గివ్ ఇన్ వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు




చేయాలని తెలిపారు. ఈ సదస్సులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సైబర్ భద్రతపై ప్రశ్నలు అడిగి అవగాహన పొందారు పోలీసులు సైబర్ నేరాలు కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనిత , పుల్లయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీరోలు సహకార పరపతి సంఘం సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

-బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి
(తెలంగాణ పత్రిక నవంబర్ 6 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)





వరి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రైవేటు వ్యాపారుల వద్ద వరి ధాన్యాన్ని విక్రయించి ఇబ్బందులు పడొద్దు అని ప్రభుత్వం నిర్ణయించిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వరి ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకొని రైతులు లబ్ధి పొందాలని బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి అన్నారు. గురువారం బీరోలు సొసైటీ పరిధిలోని సుబ్లేడు కాకరవాయి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతులు ప్రభుత్వం రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేస్తుందని వారు పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోకుండా సొసైటీ కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని సన్న రకానికి 2.389 మద్దతు ధరతో పాటు బోనస్ 500 ఇస్తుందని లావులకి 20 రూపాయలు తక్కువ ఇస్తుందని ఆయన తెలిపారు. ప్రైవేటు వ్యాపారుల వద్ద వరి ధాన్యాన్ని విక్రయిస్తే కాటాలు తేడా ఉంటాయని నగదు రైతుకు చెల్లించే క్రమంలో మోసాలు జరుగుతాయని అలాంటి ఏమి కొనుగోలు కేంద్రాల్లో ఉండవని ఆయన తెలిపారు. నేరుగా రైతు ఖాతాలో నగదు జమవుతుందని వివరించారు. యాసంగి వరి ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ డబ్బులు పడాల్సి ఉందని అతి త్వరలో ప్రభుత్వం రైతు ఖాతాలో జనం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లూథర్ విల్సన్, ఏవో నా రెడ్డి సీతారామరెడ్డి, ఏ ఈ ఓ బాలకృష్ణ, సాధన, సొసైటీ డైరెక్టర్ గుండాల లింగయ్య, అన్నం వెంకటరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు సంఘ బత్తుల సుమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ, సర్వేర్ అప్పారావు, ఆర్ ఐ లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు :ఇందిరమ్మ ఇండ్ల కార్యదర్శి వి.పి గౌతమ్

నర్సాపూర్ ప్రతినిధి. నవంబర్ 6తెలంగాణ దినపత్రిక





నర్సాపూర్ నియోజకవర్గంలో నీ పెద్ద చింతకుంట , కూల్చారం మండలంలోని రాంపూర్, కౌడిపల్లి మండలంలోని ధర్మసాగర్, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరు పై ఎంపీడీవోలు, , పంచాయతీ కార్యదర్శులతో కలెక్టరేట్లోని ప్రజావాణి హాల్లో సమీక్షించారు. ఈ సందర్భంగా హౌసింగ్ కార్యదర్శి వి,పి గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మార్కౌట్ పనులు వంద శాతం పూర్తి చేయాలని, ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలనే లక్ష్యంతో అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి అర్హత గల కుటుంబం త్వరితగతిన తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టని వారికి వారం రోజులు గడివిచ్చారు. వారం రోజుల తర్వాత కూడా ఇందిరమ్మ నిర్మాణం మొదలు పెట్టని యెడల లబ్ధిదారుల స్థానంలో వేరే లబ్ధిదారులకు కేటాయించే విధంగా చూడాలన్నారు. ఎంపిడిఓ లుతమ తమ మండలాల్లో పర్యవేక్షిస్తూ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి ని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ఆన్నారు. ఇంజనీరింగ్ అధికారులు, గృహనిర్మాణ శాఖ,మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా, గ్రామాల వివరాలు ప్రతిరోజూ అప్డేట్ చేయాలని, వంద శాతం లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక మానిటరింగ్ బృందాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదలకు సొంత గృహం కల స్వప్నం సాకారం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. లబ్దిదారులు ఇళ్ల నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తితే నిర్మాణానికి అవసరమైన నిధులను మహిళా సంఘాల (స్వయం సహాయక సంఘాలు) ద్వారా లోన్ రూపంలో లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారులు ఇళ్లు సమయానికి పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని, మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సాయం అందించడం వల్ల గ్రామీణ మహిళల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందన్నారు .జీపీ, వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులలో పురోగతిని తీసుకురావాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో లక్ష్యాలు అధిగమించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరా అత్యంత వేగంగా లబ్ధిదారుల అకౌంట్లో జమ అవుతుందని చెప్పారు.సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పిడి మాణిక్యం, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ డి ఈ లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

(తెలంగాణ పత్రిక నవంబర్ 6 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)



భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం , తమ ప్రాణాలను తృణపాయంగా అర్పించిన వీరులను స్మరించుకుంటూ పులుగుజ్జు వెంకటస్వామి అధ్యక్షతన గురువారం పిండిప్రోలు గ్రామంలో జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పిండిప్రోలు సీనియర్ నాయకుడు గోకినపల్లి శేషయ్య సంతాప సభలో మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భూస్వాములను గ్రామాల నుండి తరిమికొట్టిన చరిత్ర కలిగిన పిండిప్రోలు గ్రామంలో శేషయ్య వారితో పాల్గొని ఉద్యమాలను నడిపించిన చరిత్ర కలిగిన శేషయ్య మరణం తీరని లోటు అని అన్నారు. శేషయ్య నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు నమ్మకమైన కార్యకర్తగా ఆదర్శంగా ఉన్నాడని అలాంటి నిజమైన కమ్యూనిస్టు కార్యకర్తలని ఎప్పటికి స్మరించుకుంటామని అన్నారు. అధికారంలోకి వస్తే కేంద్రంలో సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ఇవాళ వాటి జోలికి పోవట్లేదు అని రాష్ట్రంలో తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్ గ్యారంటీలు అమలు చేస్తామని ఆశలు పెట్టి గ్యారంటీలకు తూట్లు పొడిచిన ఘనచరిత్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. వ్యవసాయ కూలీలకు విస్తరణ 12000 రూపాయల జీవన భృతి వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో గంజాయి. డ్రగ్స్. మద్యం ఏరులై పారుతున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని వెంటనే వాటి మీద తగు చర్యలు తీసుకొని అరికట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు రేపాకుల శివలింగం. తిమ్మిడి హనుమంతరావు. గోకినపల్లి లలితక్క. గోకినపల్లి సరోజిని. మాస్ లైన్ మండల్ కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. నామ వీరభద్రం. ఆరంపల వెంకన్న. ఎడ్లపల్లి నవీన్. బానోత్ శంకర్. రాయిండ్ల చిరంజీవి. పోలే పొంగు ఉప్పలయ్య. మీగడ సత్యం. కత్తుల మల్లయ్య. పోతుగంటి సతీష్. రాయల్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన పెంపొందించిన

-ఎస్సై రావుల రణధీర్ రెడ్డి
నర్సంపేట దుగ్గొండి నవంబర్ 6 తెలంగాణ పత్రిక







సైబర్ నేరాలపై విద్యార్థులు అవ గాహన కలిగి ఉండాలని ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి అన్నారు. స్థానిక దుగ్గొండి శ్రీ ఆదర్శవని స్కూల్లో విద్యార్థులకు గురువారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయని. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని. సైబర్ నేరాలపై మహిళలు, చిన్న పిల్లలపై నేరాలు ఎక్కువయ్యాయన్నారు. విశృంకల పాశావికమైన ఆలోచనల విధానాల వలన ఇటువంటివి చోటు చేసుకుంటున్నా యని, వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనస్సుల్లో మార్పు రావాలని ప్రేరేపించారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల చెప్పిన మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి ప్రిన్సిపాల్ బిక్షపతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్య కీలకమైనది....

- సిద్ధిపేట డీఐఈవో రవీందర్ రెడ్డి



నంగునూరు, నవంబరు 6(తెలంగాణ పత్రిక):
విద్యార్థి దశలో ఇంటర్ విద్య చాలా కీలకమైనదని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డీఐఈవో) రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్లో బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, అక్కెనపల్లి మోడల్ స్కూల్, నర్మెట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం డీఐఈవో రవీందర్ రెడ్డి తనిఖీ చేశారు. ఆయా కళాశాలల్లో రికార్డులను, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు బాగా ప్రిపేర్ కావాలని చెప్పారు. విద్యార్థులు 100 శాతం కళాశాలకు హాజరు అయ్యేలా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ ఆదేశాల మేరకు కళాశాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల అకాడమిక్ కార్యక్రమాలతో పాటు, విద్యార్థులు పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారు అనే అంశంపై ప్రత్యేక దృష్టి నిలిపినట్లు తెలిపారు. విద్యార్థులు శత శాతం తరగతులకు హాజరయ్యే విధంగా వారిలో ప్రోత్సాహం నింపేందుకు తనిఖీ చేపట్టామని చెప్పారు. కళాశాలల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.56 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. వీటిలో నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.14 లక్షల నిధులను కేటాయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు శివకోటి, అక్కనపల్లి మోడల్ స్కూల్ ప్రధానాచార్యుడు జానయ్య, నర్మెట కేజీబీవీ ఎస్ఓ పద్మ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇప్పటికైనా ఏసిపి సైదయ్య సైలెంట్ అయితూరా..??

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 06:



ఉత్తర మండల మహంకాళి డివిజన్ ఏసీపీ సైదయ్య పై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఆయనను సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ చేసింది. ఇటీవల సైదయ్య పై అవినీతి ఆరోపణలు రావడంతో ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. గోపాలపురం ఏసీపీకి మహంకాళి ఏసీపీ సుబ్బయ్య కి అదనపు బాధ్యతలు అప్పగించింది. కాగా,ఇటీవల నెలవారీ మామూలు ఇవ్వడం లేదని కొందరు ఎస్సైలకు ఛార్జి మెమోలు జారీ చేయడం, వాటిని తొలగించాలంటే చెప్పినట్టు నడుచుకోవాల్సిందేనంటూ వేధించారని ఏసీపీ సైదయ్యపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్‌లో ఏ కేసు నమోదు చేసినా వాటా ఉండాలంటూ అల్టిమేటం ఇవ్వటంతో సిబ్బంది పైఅధికారులకు సమాచారం ఇచ్చారు.దీంతో ఆయనపై బదిలీ వేటు వేసినట్లు సమాచారం.

## నిరుపేద కుటుంబ అమ్మాయి పెళ్లికి సహాయం అందించిన ముస్తాబాద్ పోచమ్మ యూత్



ముస్తాబాద్ నవంబర్ 06(తెలంగాణ పత్రిక)
ముస్తాబాద్ మండల కేంద్రంలోని గోపాల్ పల్లి గ్రామానికి చెందిన చింతల శ్వేత అనే అమ్మాయి వివాహానికి ముస్తాబాద్ పోచమ్మ యూత్ సభ్యులు సహాయం అందించారు.ఎదునూరి భానుచందర్ సహకారంతో వారి వంతుగా ఒక పట్టు చీర,దావీరెడ్డి రాజిరెడ్డి సహకారంతో 50 కిలోల బియ్యం పోచమ్మ యూత్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందచేశారు.ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఈ అమ్మాయి వివాహానికి అండగా ఉండాలని పోచమ్మ యూత్ తరపున కోరారు.

## రాఘ వితార (ఖుషి) ని ఆశీర్వదించిన మాజీ మంత్రి దయాకర్ రావు

దేవరుప్పుల, నవంబర్ 6 (తెలంగాణ పత్రిక):



మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కుమార్తె రాఘ వితార (ఖుషి ) జన్మ దినాన్ని పురస్కరించుకొని ఆమెను హైదరాబాదులోని మల్లాపూర్ లోని శ్రీకాంత్ గౌడ్ నివాసంలో రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ పుట్టినరోజు వేడుకలో పలువురు కార్పొరేటర్ లు, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు హాజరై చిన్నారి రాఘ వితార ను ఆశీర్వదించారు.

## రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ, ఎం.డి రజాక్ - బ్రదర్స్, రుద్రంపూర్ వారి సహకారంతో

**-జెడ్పి హై స్కూల్ రుద్రంపూర్ నందు ఉచిత కంటి శిబిరం సద్వినియోగం చేసుకోండి**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం శరత్ మాక్సివిజన్ మరియు హైదరాబాద్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ది. 07/11/20025 శుక్రవారం రోజున ఉదయం 09:00 గం:ల నుండి సాయంత్రం వరకు జెడ్పి హై స్కూల్ రుద్రంపూర్ నందు ఉచితంగ మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు,ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయబడును, ఈ అవకాశన్ని చుట్టుపక్క గ్రామాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాల్సిందిగా రాజ్ మహమ్మద్ జాన్ బి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్ ప్రకటనలో తెలియజేశారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి రావాలని.. శ్రీశైలం మల్లికార్జున స్వామివారి సన్నిధిలో పూజలు చేసిన..

**-నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్**



నర్సంపేట నవంబర్ 6 తెలంగాణ పత్రిక

శ్రీశైలం దేవస్థానం శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి. శ్రీనివాస్ ఈ సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఉన్నత పదవులు అధిరోహించాలని అదే విదంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషలతో జీవించాలని స్వామి వారిని కోరుకున్నట్లు అయన తెలిపారు ఈ సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శించుకొని భక్తితో పూజలు చేయడ0 జరిగింది.

## 3.230 కేజీల గంజాయి పట్టివేత...ముగ్గురి అరెస్టు..



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 06:

కంటోన్మెంట్ నియోజకవర్గం బోల్లారం ముత్యాలమ్మ దేవాలయం సమీపంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం మేరకు డీటీఎఫ్ సీఐ సౌజన్య సిబ్బంది కలిసి 3.230 కేజీలగంజాయిని పట్టుకున్నారు.భరత్ కప్పా, ఉమేష్ అనే ఇద్దరి వద్ద 2.080 కేజీల గంజాయిని,శశికాంత్ అనే వ్యక్తి వద్ద 1.150 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.1.60 లక్షల విలువ ఉంటుందని అంచనావేశారు. గంజాయిని నిందితులను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్ అప్పగించినట్లు సీఐ సౌజన్య తెలిపారు. గంజాయి,యాష్ అయిల్‌ను పట్టుకున్న సిబ్బందినిఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం,ఈఎస్ పంచాక్షరీ అభినందించారు..

## 96 గ్రాముల హాశీష్ అయిల్ పట్టివేత..

**-బ్కెక్‌తోపాటు ఒక వ్యక్తి అరెస్ట్....**



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 06:



న్యూ బోయిన్ పల్లి నుంచి సుచిత్ర రోడ్డులో ఒక వ్యక్తి హాశీష్ అయిల్ తీసుకుని వెళుతున్నాడని సమాచారం మేరకు సికింద్రాబాద్ డీటీఎఫ్ సీఐ సౌజన్య, సిబ్బంది కలిసి బోయిన్ పల్లి క్రాస్ రోడ్డు వద్ద గురువారం ఉదయం మాటువేసి పట్టుకున్నారు.స్కూటీ పై వెలుతున్న చింటు అలియాస్ హరిబాబు అనే వ్యక్తిని నిలిపి తన సంచిలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో 16 హాశీష్ అయిల్ బాక్స్‌లుఉన్నాయి.మొత్తంగా 96 గ్రాముల హాశీష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న హాశీష్ అయిల్ విలువ రూ. 50 వేల మేర ఉంటుందని ఏఈఎస్ శ్రీనివాస్‌రావు తెలిపారు.ఈ తనిఖీల్లో సీఐ సౌజన్యతో పాటు ఎస్సై శివకృష్ణ సిబ్బంది ఉన్నారు.నిందితుడిని హాశీష్ అయిల్‌ను సికింద్రాబాద్ స్టేషన్‌లో అప్పగించారు.ఈ హాశీష్ అయిల్ విశాఖ పట్నం మన్నెం ప్రాంతంలో పండించే గంజాయి నుంచి తీశారని ఈ అయిల్‌ను హైదరాబాద్ లో అమ్మకాలు సాగిస్తున్నారని ఏఈఎస్ తెలిపారు..

## గోవిందారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి వికాస్ అవగాహన సదస్సు

**-సీనియర్ ఉపాధ్యాయులు జైనుద్దీన్ ఆధ్వర్యంలో**

భీమారం తెలంగాణ పత్రిక నవంబర్ 6



విద్యార్థి వికాస్ 2025 %-% అకాడమిక్ సక్సెస్ ప్రోగ్రామ్ జెడ్‌పిహెచ్‌ఎస్ హై స్కూల్, గోవిందరం లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జైనుద్దిన్ మొహమ్మద్ (సర్టిఫిడ్ కెరీర్ ఎనాలిస్ట్ కౌన్సిలర్ అఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్) ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులను విద్యా ప్రావీణ్యం పరీక్షా విజయానికి మార్గనిర్దేశం చేయడం ప్రధాన లక్ష్యంగా సాగింది. లక్ష్య నిర్ధారణ, సమయ నిర్వహణ, పరీక్షా వ్యూహాలు స్మార్ట్ స్టడీ టెక్నిక్స్ వంటి అంశాలపై దృష్టి సారించబడింది. ఈ సూచనలు విద్యార్థులకు బోర్డు పరీక్షలకు ముందు తమ ప్రదర్శనను మెరుగుపరచుకోవడంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడంలో సహాయపడ్డాయి. విద్యార్థులు చురుకుగా పాల్గొని, కార్యక్రమంలో ఇచ్చిన విలువైన సూచనలను ప్రశంసించారు. జెడ్పి హెచ్ ఎస్ గోవిందారం హెడ్ మాస్టర్ అస్పాక్ హుస్సేన్ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని, అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను కేంద్రీకృతంగా ఉండేలా చేసి, చదువులో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణ కలిగిస్తాయని వారు తెలిపారు. జైనోద్దీన్ మొహమ్మద్ విద్యార్థులకు స్పష్టమైన లక్ష్యాలను నిర్ణయించుకోవడానికి, సమర్థవంతమైన అధ్యయన పద్ధతులను అనుసరించడానికి, పరీక్షలకు తెలివిగా సిద్ధం కావడానికి ప్రేరేపించారు ఈ కార్యక్రమం ఏపీ ఏ ఇండియా , విద్యార్థుల కెరీర్ మార్గదర్శకత్వం కౌన్సిలింగ్‌లో దేశంలో అగ్రగామి వేదికగా గుర్తించబడిన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది. అంటూ విద్యార్థిని విద్యార్థులకు జైనుద్దీన్ మహమ్మద్ దిశా నిర్దిశ ఈ కార్యక్రమంలో తెలపడం జరిగింది.

## ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి విక్రయాలను పరిశీలించిన కలెక్టర్ డా. సత్య శారదా

వరంగల్ జిల్లా నవంబర్ 6 తెలంగాణ పత్రిక :





వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి క్రయ విక్రయాలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా గురువారం పరిశీలించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న పత్తి లావాదేవీలను, క్రయవిక్రయాలను ప్రత్యక్షంగా చూసిన అనంతరం మార్కెట్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా పత్తి ధర, మార్కెట్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో పత్తి తడిసిందని ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా, రైతుల నుండి ట్రేడర్లు కొనుగోలు చేసిన తదుపరి పత్తి తడిసిందని, రైతులకు ఎలాంటి నష్టం జరగలేదని అన్నారు. రైతులకు నష్టం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, పత్తి గింజలు, బళ్ళు వర్షానికి తడవకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, తగినంత తార్పాలిన్లు (తాత్కాలిక కవర్లు) ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్ యార్డ్ అధికారులు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె స్పష్టం చేశారు.తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అధికారులకు సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగించాలని, రైతులకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వర్షాల కారణంగా తడిసిన పత్తి నాణ్యతను దృష్టిలో ఉంచుకొని రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్యక్షులు రవీందర్ రెడ్డి, మార్కెట్ అంజిత్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని పై ఉక్కుపాదం

**-ప్రభుత్వ ఉద్యోగులందరీ తో అవినీతిపై ప్రతిజ్ఞ**
**-అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**
**-ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు ప్రభుత్వ ఉద్యోగులు**
**-వివిధ శాఖల్లో పేరుకు పోతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకలించడమే లక్ష్యం**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 06 తెలంగాణ పత్రిక





అవినీతిని అంతమొందించి జిల్లాలో పారదర్శకత పాలనే లక్ష్యంగా ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా అధికారులు,లేదా వాళ్ల సిబ్బంది , అధికారులకు అవినీతి ఆలోచన ఉంటే విరమింప చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులకు సూచించారు. ప్రజల పట్ల ఉద్యోగులు జాలి కరుణ కలిగి ఉండి వృత్తిపట్ల నిబద్ధతగా ఉండాలన్నారు. పేదలను పీడించే అవినీతి ఉద్యోగుల భరతం పడతామన్నారు. ఉద్యోగులందరూ నీతి నియమాలు అలవర్చుకోవాలని సూచించారు. వీరి శాఖలో పేరుకు పోతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకలించడమే లక్ష్యంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు ప్రభుత్వ ఉద్యోగులేనని తెలిపారు. అధికారులందరూ ఏకధాటిగా అవినీతిపై ఉక్కు పాదం మోపాలన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. అనంతరం అవినీతిపై ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో , జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగారావు, మెదక్ ఆర్డిఓ రమాదేవి ,అధికారులు, తదితరులు ఉన్నారు.

## మౌళిక సమస్యల పరిష్కారానికి సిపిఐ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతిని కలిసిన

**-చింతకింది కుమారస్వామి బృందం**

నల్లబెల్లి నవంబర్ 6 తెలంగాణ పత్రిక



మండల కేంద్రమైన నల్లబెల్లిలో పేరుకుపోయిన మౌళిక సమస్యలను పరిష్కరించాలని ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి నేతృత్వంలో సిపిఐ సిపిఎం మండల కార్యదర్శులు కడియాల క్రాంతి కుమార్,బొడిగె సమ్మయ్య, ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి పరికి కోర్నేలు, బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు కోల లింగయ్యలతో కలిసి ఎంఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో దొంతి మాధవరెడ్డి ఎంఎల్ ఏ ని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చింతకింది కుమారస్వామి నల్లబెల్లిలో పేరుకుపోయిన సమస్యలను వివరించారు.మెయిన్ రోడ్డు పొడవునా డ్రైనేజీ సిస్టం మొత్తం దెబ్బతిన్నదని గతంలో కట్టిన సైడ్ కాలువలు పూర్తిగా కూలిపోయి మట్టితో నిండిపోయి రోడ్డుకి ఇరువైపులా పిచ్చి మొక్కలతో నిండి పోయిందన్నారు. డివైడర్ సిస్టంతో వేసిన సిసి రోడ్డుకు బయట ఉండవలసిన విద్యుత్ స్తంభాలు కొలతల ప్రకారం రోడ్డుకు అవతల ఉండే విధంగా చర్యలు చేపట్టకుండానే యధావిధిగా స్తంభాలను అలాగే ఉంచి సీసీ రోడ్డు వేయడం వలన విద్యుత్ స్తంభాలు రోడ్డులో అస్తవ్యస్తంగా ఉండడం వలన వాహనదారులకు ఉండవలసిన రోడ్డు వెడల్పు వినియోగంలోకి రాక వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు అంతే కాకుండా అంతర్గత రోడ్ల నిర్మాణం తగినంత వెడల్పుగా లేకపోవడం వలన ఒక వాహనం ఎదురైతే మరో వాహనం వెళ్లకుండా వెనక్కి రావలసిన పరిస్థితి ఉందన్నారు అంతర్గత రోడ్లకు ఇరువైపులా సైడ్ కాలువలు లేకపోవడం వలన వర్షపు నీరు ఇండ్లలో వాడిన డ్రైనేజీ నీటితో దుర్గంగా మారిందన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ లో నాటిన చెట్ల మొక్కలు సంరక్షణ లేక ఎండిపోవడమే కాకుండా గ్రీనరీ స్థానంలో గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయింది అన్నారు సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయాలన్నారు. చుట్టూ 31 గ్రామపంచాయతీలు ఇతర మండలాలకు సంబంధించిన గ్రామాల ప్రజలు ప్రతిరోజు వ్యాపార వాణిజ్య అవసరాల కోసం మండల కేంద్రానికి రావడం వలన ప్రజలకు రోడ్డు విశాలంగా ఉన్నప్పటికీ అసౌకర్యంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రతి సోమవారం మండల కేంద్రంలో సంత ఉండటం మూలంగా సంతకు ప్రత్యేకంగా స్థలం లేకపోవడం వలన రోడ్డు మీదనే చిరు వ్యాపారులు సంతగా ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నడుపుకోవడం వలన సంతకు వచ్చే ప్రజల రద్దీతో రోడ్డు నడవడానికి ద్విచక్ర వాహనాలు కూడా పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలకు సోమవారం వచ్చిందంటే ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.తహిసిల్దార్,ఎంపిడివో, గ్రామ పంచాయతీ, పాఠశాలల ఆవరణలో సిసి లేకపోవడం వలన నీళ్లు నిలిచి అధికారులకు విద్యార్థులకు ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు ఈ కార్యాలయాలలో వెంటనే సిసి వేయాలన్నారు.సంతను రోడ్డు మీద కాకుండా బయట ఏర్పాటు చేయడానికి కావలసిన స్థల సేకరణతో పాటు మంచినీరు మరుగుదొడ్ల వసతులను కల్పించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది అన్నారు అలాగే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు చేతివృత్తుదారులకు ప్రతి మండల కేంద్రంలో 50 వ్యాపార కేంద్రాలను నిర్మించి వృత్తిదారుల సముదాయాన్ని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం పండ్లు కూరగాయలు చికెన్ , చేపలు, సెలూన్ షాపులు, బంగారు వెండి నగలు, వడ్రంగి, కమ్మరి కుమ్మరి రజక చేతివృత్తులకు సంబంధించిన మడిగలను నిర్మించుటకు స్థలన సేకరణ చేయుటకు గాను కృషి చేయాలనీ కోరగా,దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు.ప్రాధాన్యతా క్రమంలో నల్లబెల్లిలో పనులు ప్రారంభించడానికి సంబందిత అధికారులను వెంట పెట్టుకొని నల్లబెల్లి సందర్శిస్తామన్నారు.సానుకూలంగా స్పందించిన దొంతి మాధవరెడ్డి గార్కి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకతీతంగా గ్రామంలో ముఖ్యమైన మౌళిక సమస్యల పరిష్కారానికి గ్రామంలోని అన్ని పార్టీలు, సామాజిక, ప్రజాసంఘాల నాయకులు, గ్రామ ముఖ్యులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరం కలిసే గ్రామాభివృద్ధికి తోడ్పడేలా త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ చేపడతామన్నారు

# జూబ్లీహిల్స్ పబ్లిక్ పల్స్.. గులాబీదే గెలుపు..

-సర్వేలన్నింటా బీఆర్ఎస్‌దే విజయం...
-ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌దే.. విజయమంటున్న సర్వేలు..
-కాంగ్రెస్ అంతర్గత సర్వేలోనూబీఆర్ఎస్ పార్టీకే ఓటర్ల పట్టం...
- కేసీఆర్ పార్టీకి 55.2% మంది జై కొట్టారన్న 'కేకే స్ట్రాటజీస్'..
-కారుకు 50.5% ముస్లింల సపోర్ట్ ఉందన్న 'బిలియన్ కనెక్ట్'..
-ఓటా మీడియాహౌస్ తాజా సర్వేలోనూ గులాబీకి 48% ఓట్లు..
-46.5% ఓట్లతో గులాబీదేవిజయమన్న 'ఐఐటీయన్ల సర్వే'..
-పీపుల్స్ ఇన్‌సైట్ సర్వేలో 44.03% ఓట్లతో బీఆర్ఎస్‌దే జోరు..
-43% మంది మద్దతుతో బీఆర్ఎస్‌కు తిరుగులేదన్న 'చాణక్య'..
-42.8% ఓట్లతో కారు జెట్‌స్పీడ్‌తో ఉందన్న కోడ్‌మో సర్వే..
-45 రోజుల వ్యవధిలో జరిగిన అన్ని సర్వేల్లోనూ కారుదే జయం..
-బుల్డోజర్ కన్నా, కారే కావాలంటున్నరు...

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 06:

జూబ్లీహిల్స్ ఓటర్లు. రెండేండ్ల కాంగ్రెస్ నిర్లక్ష్యపు పాలన కన్నా పదేండ్ల బీఆర్ఎస్ ప్రగతి పాలనకే తమ ఓటు అని తేల్చి చెప్తున్నరు. అందుకే కేకే నుంచి చాణక్య దాకా,కోడ్‌మో నుంచి ఓటా వరకు సర్వేలన్నింటా కారు జోరే కనిపిస్తున్నది.గల్లీ గల్లీలో గులాబీ గాలి వీస్తున్నది. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు.ఇక,సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటరు సమాయత్తమయ్యాడు.మరో ఐదు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో చెయ్యి పార్టీకి చెయ్యివ్వాలని నిర్ణయించుకొన్నాడు. దీన్ని ధ్రువపరుస్తూ గడిచిన 45 రోజులుగా జరిగిన ప్రతీ సర్వేలోనూ బీఆర్ఎస్ పార్టీకే ఓటరన్న పట్టంగట్టాడు. కేసీఆర్ పాలనలోనే మంచిగ ఉందని తేల్చిచెప్పాడు. ఎన్నికల సర్వేలకు విశ్వసనీయ సంస్థలుగా పేరున్న 'కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్', 'కోడ్‌మో కనెక్టింగ్ డెమోక్రసీ', %-%చాణక్య స్ట్రాటజీస్', 'బిలియన్ కనెక్ట్', ఎస్ఏఎస్ గ్రూప్ సంస్థకు చెందిన 'ఐఐటీయన్ల టీమ్', 'ఆర్ఆర్ పొలిటికల్' సర్వే, తాజాగా 'ఓటా మీడియా హౌస్', 'పీపుల్స్ ఇన్‌సైట్' నిర్వహించిన సర్వేల్లోనూ తమ ఓటు గులాబీ పార్టీకేనని కుండబద్దలు కొట్టాడు. మొత్తంగా రానున్న జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కారు జెట్‌స్పీడ్‌తో దూసుకుపోయి విజయపతాకాన్ని ఎగురవేయడం దాదాపుగా ఖాయమైంది. విచిత్రమేమిటంటే కాంగ్రెస్ అంతర్గత సర్వేల్లోనూ.. హస్తం పార్టీ కంటే బీఆర్ఎస్ పార్టీనే ముందంజలో ఉన్నట్టు తేలడం గమనార్హం.

**అన్ని సర్వేలదీ ఒకే మాట..**

బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ఇటీవల కాలంలో పలు ప్రముఖ సర్వే సంస్థలు ఓటర్ల మనోగతాన్ని వెలువరించాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో




ప్రజానాడి ఎలా ఉన్నదో తెలుసుకోవడానికి సెప్టెంబర్‌లో 'కోడ్‌మో కనెక్టింగ్ డెమోక్రసీ' అనే సంస్థ టెలిఫోనిక్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 42.8 శాతం మంది బీఆర్ఎస్‌కే తమ ఓటు అని ప్రకటించారు. మళ్లీ కేసీఆరే సీఎం కావాలని 46 శాతం మంది ఓటర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లు ఏ పార్టీకి మద్దతు తెలుపుతున్నారో తెలుసుకోవడానికి గత నెల 10 నుంచి 21 వరకు 82మంది సభ్యుల బృం దంతో 'బిలియన్ కనెక్ట్' అనే సంస్థ మైనార్టీల అభిప్రాయాలపై ప్రత్యేక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో 50.5 శాతం మంది మైనార్టీలు బీఆర్ఎస్‌కే మద్దతు ప్రకటించడం విశేషం. సెప్టెంబర్ నెల మూడో వారంలో కాంగ్రెస్ కూ డా అంతర్గత సర్వే నిర్వహించింది. ఆ సర్వేలో నూ బీఆర్ఎస్ పార్టీనే ముందంజ లో ఉన్నట్టు స్పష్టమైంది. ఈ సర్వేలో కాంగ్రెస్ కంటే 3 శాతం ఓట్లతో కారు దూసుకుపోతున్నది.

**కేసీఆర్ పార్టీకే జేజేలు..**

'కేకే సర్వేస్ అండ్ స్ట్రాటజీస్' అనే సంస్థ జూబ్లీహిల్స్‌లో సెప్టెంబర్ 18 నుంచి అక్టోబర్ 30 వరకు విస్తృతస్థాయిలో సర్వే నిర్వహించింది. అన్నివర్గాల మెజారిటీ ప్రజలు బీఆర్ఎస్‌కే మద్దతు పలికినట్టు ఈ సర్వే సంస్థ పేర్కొన్నది. ఈ ఉప ఎన్నికలో గెలువడానికి బీఆర్ఎస్‌కు 100 శాతం స్కోప్ ఉందన్న కేకే సర్వేస్ సీఈవో కిరణ్ కొండేటి.. కేసీఆర్ పార్టీని ఢీకొట్టి గెలువడం కాంగ్రెస్‌కు అసాధ్యమని నిగ్గుతేల్చా రు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు 55.2 శాతం మంది ఓటర్లు జై కొట్ట గా,కాంగ్రెస్‌కు 37.8 శాతం మంది ఓటర్లు మద్దతు ప్రకటించినట్టు తెలిపారు. బీజేపీ వైపునకు 7 శాతం మంది ఉన్నట్టు పేర్కొన్నారు.

బీ ఆర్ఎస్,కాంగ్రెస్ మధ్య ఏకంగా 17.4 శాతం ఓటింగ్ తేడా ఉన్నదని తేల్చిచెప్పారు. ఇక చా ణక్య స్ట్రాటజీస్ సర్వే సంస్థ తాజాగా విడుదల చేసిన ప్రీ పోల్ సర్వేలో బీఆర్ఎస్‌కు 43 శాతం మంది జూబ్లీహిల్స్ ఓటర్లు మద్దతు ప్రకటించినట్టు తేలింది. కాంగ్రెస్‌కు 38 శాతం మంది, బీజేపీకి 10 శాతం మంది ఓట్లు వేయవచ్చని సర్వే సంస్థ అభిప్రాయపడింది. కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పార్టీకి 5 శాతం ఓట్లు ఎక్కువగా పోల్ అయ్యే అవకాశం ఉన్నట్టు సర్వే పేర్కొన్నది. ఇక సర్వేలో పాల్గొన్న 9 శాతం మంది స్వింగ్ ఓటర్లుగా పేర్కొన్న సంస్థ.. ఈ స్వింగ్ ఓటర్లలో మె జార్టీ మంది బీఆర్ఎస్‌కే మద్దతు ప్రకటించే అవకాశం ఉన్నట్టు అభిప్రాయపడిం ది. స్వింగ్ ఓ టర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉండటమే దీనికి కా రణంగా వివరించింది. అంటే ఈ లెక్కన బీఆర్ఎస్‌కు మరో 4 శాతం ఓట్లు అదనంగా వచ్చే అవకాశం ఉన్నట్టు సంస్థ అంచనా వేసింది.బి

**జెట్ స్పీడ్‌లో కారు..**

హైదరాబాద్‌లోని ఎస్ఏఎస్ గ్రూప్‌నకు చెందిన ఐఐటీయన్ల బృందం అక్టోబర్ 27 నుంచి నవంబర్ 3 వరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించింది. బీఆర్ఎస్‌కే తమ ఓటు వేయనున్నట్టు సర్వేలో పాల్గొన్న 46.5 శాతం మంది తేల్చిచెప్పారు.కాంగ్రెస్‌కు 42.5 శాతం మంది



మద్దతు ప్రకటించగా, బీజేపీకి 8.25 శాతం ఓట్లు వచ్చే అవకాశమున్నట్టు సర్వే పేర్కొన్నది. ఇతరులకు 2.75శాతం మంది ఓటు వేయవచ్చని అంచ నా వేసింది. మొత్తంగా కాంగ్రెస్ కంటే 4 శాతం ఎక్కువ మెజార్టీతో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని సర్వే సంస్థ కుండబద్దలు కొట్టింది.తాజాగా ఓటా మీడియా హౌస్ విడుదల చేసిన సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు తేలింది. జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు 'పీపుల్స్ ఇన్‌సైట్' నిర్వహించిన సర్వే తేల్చింది. ఈ సర్వేలో బీఆర్ఎస్ పార్టీకి 44.03%, కాంగ్రెస్‌కు 39.44%, బీజేపీకి 13.94% ఓటు షేర్ కానున్నట్టు వెల్లడించింది. ఇలా.. పలు సర్వేల్లో కారు పార్టీ జెట్‌స్పీడ్‌తో దూసుకుపోతున్నట్టు తేలింది.బి

**కేసీఆరే కావాలంటూ..**

'మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ ది పీపుల్' పేరిట ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ సంస్థ ఇటీవల నిర్వహించిన సర్వేలోనూ కాంగ్రెస్‌పై ఓటర్లు తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.బి తెలంగాణకు తదుపరి ముఖ్యమంత్రి ఎవరు ఉండాలన్న ప్రశ్నకు.. కేసీఆరే కావాలని ఏకంగా 66.66 శాతం మంది ఓటర్లు ముక్తకంఠంతో తేల్చిచెప్పగా.. రేవంత్‌కు కేవలం 20.03 శాతం మందే మద్దతు ప్రకటించారు. ఇక రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం,అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన,సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్నకు 67.7 శాతం మంది ప్రజలు కేసీఆర్ పాలనే బాగున్నదని మెచ్చుకున్నారు. రేవంత్ పాలన బాగుందని 19.79 శాతం మంది మాత్రమే తెలిపారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఏ పార్టీ అమలు చేయగలదన్న ప్రశ్నకు.. బీఆర్ఎస్ పార్టీ అని 65.62 శాతం మంది పేర్కొనగా.. కాంగ్రెస్‌కు 18.75 శాతం మందే మద్దతిచ్చారు.

**సర్వేలు చెప్పినట్టే..**

జూబ్లీహిల్స్‌లో సర్వేలు నిర్వహించిన ఆయా సంస్థలకు అపారమైన విశ్వసనీయత ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. నిరుడు ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని కూటమికి 160 సీట్లు వస్తాయని కేకే సర్వేస్ అంచనా వేసింది. ఫలితాల్లో దాదాపుగా అవే రిజల్ట్స్ రిపీట్ అయ్యాయి. ఇక, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వస్తుందని కేకే సంస్థ అంచనా వేయగా అప్పుడు కూడా అలాగే జరిగింది. కాంగ్రెస్ తరఫున రాజస్థాన్, మహారాష్ట్రలో కోడ్‌మో సంస్థ గతంలో సర్వే నిర్వహించింది.ఇటీవలి ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున కూడా మళ్లీ సర్వే చేపట్టింది. కోడ్‌మో సంస్థ సర్వేల్లో వచ్చిన ఫలితాలే,ఆయా ఎన్నికల్లో రిపీట్ కావడం విశేషం.ఇక చాణక్య స్ట్రాటజీస్ విడుదల చేసిన పలు సర్వేలు, బిలియన్ కనెక్ట్ మైనార్టీ సర్వేలు,'పీపుల్స్ ఇన్‌సైట్' సర్వే, ఓటా మీడియా హౌస్ సర్వేలు పలు సందర్భాల్లో నిజమైనట్టు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.హైదరాబాద్‌కు చెందిన ఎస్ఏఎస్ గ్రూప్ అన్నిరకాలుగా ఎంతో కచ్చితత్వంతో ఐఐటీయన్ల పర్యవేక్షణలో చేపట్టిన సర్వేపై పలువురు ధీమా వ్యక్తంచేస్తున్నారు...

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వినూత్న ప్రచారం చేసిన ఎమ్మెల్యే జారె

-కొయకా కొయక నేను కోడి కోసి అని ఓటర్లను ఆకర్షించిన ఎమ్మెల్యే



అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 6, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల భాగంగా వినూత్న రీతిలో ప్రచారం చేశారు చికెను కొట్టే షాపు కాడ కొయక కోయక నేను కోడి కోసి వండుకుంటే అనే పాటని పాడుతూ స్థానిక వాటర్లను అక్కడున్న ప్రజానీకాన్ని అలరిస్తూ స్థానిక షాపు యజమానులను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో ముందుకు వెళ్ళుతూ కార్యకర్తలను నాయకులను ఉత్సాహపరుస్తూ తను కూడా అంతే ఉత్సాహంతో ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో దమ్మపేట మండల నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, తాళ్ళ శంకర్, కాకా రమేష్,మల్ల చిన్న, శివా, చంటి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో దుండగుల బీభత్సం



నవంబర్ 6, తెలంగాణ పత్రిక.

యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు బీభత్సం సృష్టించారు. ఉదయం సిబ్బంది కార్యాలయానికి రాగానే కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసమైనట్లు గుర్తించారు. వెంటనే మున్సిపల్ అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. వార్త తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు ప్రారంభించారు. దుండగుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉందని పోలీసులు తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్లు పని ప్రారంభించని వారికి అవగాహన కల్పించిన అధికారులు




కామారెడ్డి ,నవంబర్ 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో గల ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులకు గురువారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. దోమకొండ మండలంలోని లింగుపల్లి గ్రామపంచాయతీ నందుదోమకొండ గ్రామపంచాయతీ నందు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడినవి ఇంకా ముగ్గులు పోసుకొని వారు ముగ్గ పోసుకొని పనులు ప్రారంభించని వారికి అవగాహన సమీక్ష సమావేశం ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన పేద ప్రజలకు ఐదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన వారు ఇల్లు లేని నిరుపేదలు వెంటనే ఇట్టి పనులను ప్రారంభించుకొని నిర్ణీత కాలంలో పూర్తి చేసుకున్నచో వెనువెంటనే ప్రభుత్వం నుండి డబ్బులు దశలవారీగా సంబంధిత లబ్ధిదారి ఖాతాలో ధమజేయపడుతుందని తిట్టి అవకాశాన్ని నిరుపేదలైన ఇండ్లు లేని వారు సద్వినియోగం చేసుకోవాలని ఇట్టి విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయకుండా ఇట్టి పథకాన్ని అమలు చేయుటలో ఎవరు కూడా వృధాగా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత రెడ్డి స్వామి నరసింహులు తిరుమల గౌడ్ సాయి రెడ్డి పెంటయ్య తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

కామారెడ్డి , నవంబర్ 6,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

పోక్సో కేసులో ఓ నిందితునికి కోర్టు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.30వేలు జరిమానా విధించినట్లు కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. బిచ్కుంద మండలంలోని ఓ గ్రామంలో 2022 సెప్టెంబర్ 18న స్కూల్‌కు సెలవు ఉండగా బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో, అదే మండలంలోని ఫత్లాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు యగు జల్దేవార్ శ్రీనివాస్ ఇటు రాఅంటూ పిలిచి బాలికను అతని ఇంట్లోకి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. బాలిక భయపడి గట్టిగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్న నానమ్మ వచ్చి తలపులు గట్టిగా కొట్టగా, నిందితుడు బాధితురాలిని బెదిరిస్తూ జరిగిన విషయాన్ని



ఎవరికైనా చెబితే చంపేస్తానని పారిపోయాడు. తరువాత సాయంత్రం తల్లిదండ్రులు వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చినప్పుడు బాలిక జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. 2022 సెప్టెంబర్ 19న బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పరిశోధనలో భాగంగా కుటుంబ సభ్యులను, గ్రామస్తులను విచారించి జల్దేవార్ శ్రీనివాస్ ను నేరస్తునిగా గుర్తించి ఫోక్సో చట్టం కింద అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కేసులో సాక్షులను విచారించి, సరైన సాక్ష్యాలను సేకరించి నేరస్తుడి పై కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేయడం జరిగిందన్నారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి సీహెచ్ వర ప్రసాద్ నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 30 వేల రూపాయలు,జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని, అధికారులను ఆయన అభినందించారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి





నవంబర్ 06 (తెలంగాణ పత్రిక) ప్రతినిది

?నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తురకబడి) ప్రాంగణంలో రోటరీ క్లబ్ సౌజన్యంతో సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారు గురువారం లాంఛనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఆరోగ్యకరమైన శుద్ధ జలాన్ని అందించిన రోటరీ క్లబ్ ప్రతినిధులను మనస్ఫూర్తిగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లలో అనవసరమైన వీడియోలకు బదులుగా, విజ్ఞానాన్ని పెంచే అవసరమైన వీడియోలు చూడాలని విద్యార్థులకు హితవు పలికారు. పాఠశాల విద్యార్థులకు ఆట స్థలాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన సిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, విద్యార్థులకు భోజన వసతి కోసం ప్రత్యేకంగా షెడ్ ఏర్పాటు చేసేందుకు తన సంసిద్ధత వ్యక్తం చేశారు.?అనంతరం, వాటర్ ప్లాంట్ దాతలైన దంగేటి సత్యనారాయణమూర్తి, వెంకటేశ్వరరావు ను చింతకాయల విజయ్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లు అప్పారావు, చైర్మన్ బాద స్వప్న, ఎంఈఓ నాగేంద్ర, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జంపన నాగేంద్ర రాజు, క్లబ్ అధ్యక్షులు ఎల్లమెల్లి శ్రీనివాసరావు, వార్డ్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఎంటర్టెన్యూర్షిప్ రోజు" అవగాహన సదస్సు




నవంబర్ 06 (తెలంగాణ పత్రిక) ప్రతినిది

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ వారి ఆధ్వర్యంలో " జాతీయఎంటర్ పెన్యూర్ షిప్ రోజు" పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రత్న భారతి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హెచ్ ఓ డి వి అప్పలనాయుడు , బిపిచ్చమ్మ కామర్స్ శ్రీనివాసరావు , నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రత్నభారతి మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమ0 లో గ్రానైట్ ఇండస్ట్రీ ఎండి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎంటర్ప్రెనేర్ షిప్ అనేది విద్యార్థులు ఎంతో లోతుగా అవగాహన కలిగి ఉండాలని ,ఈరోజు ప్రాముఖ్యత ప్రపంచ0 భారతదేశంలో మారుతున్న పరిస్థితులను సవివరంగా విద్యార్థులకు వివరించి ప్రేరణ కల్పించి, పలు ఉదాహరణలతో కూడిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.పిచ్చమ్మ ,డి మాల్యాద్రి, సీనియర్ ఆధ్యాపకులు హెచ్ సుధీర్, డాక్టర్ సంధ్య శ్రీ ,డాక్టర్ జ్యోతి, డాక్టర్ రాధాకృష్ణ,వెంకటేష్ , డాక్టర్ వాసురాజు, రామలక్ష్మి ,సరస్వతి , సూపర్డెంట్ శ్రీనివాసరావు ,కెమిస్ట్రీ సంతోష్ ,కోమల, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జనాభా ప్రకారం బిసి రిజర్వేషన్లు కేటాయించాలి

-కామారెడ్డి జిల్లాబీసీ జేఏసీ

కామారెడ్డి , నవంబర్ 6,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని కామారెడ్డి బీసీ జేఏసీ నాయకులు గురువారం డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే, అంబేద్కర్ విగ్రహాల వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం గురువారం మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూబీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.



చట్టబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చి బీసీల హక్కులను నెరవేర్చాలన్నారు. తమిళనాడు తరహాలో 50 శాతం సీలింగ్ ఎత్తేసి బీసీలకు జనాభా దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యమాన్ని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా ఉద్యమాన్ని నడిపిస్తామన్నారు. త్వరలోనే వెయ్యి మందితో కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గాల వారీగా బీసీల చైతన్యం కోసం యాత్ర చేపడతామని తెలిపారు. అన్ని సంఘాలు, అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలను కలుపుకొని నిరంతరం పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సాప శివరాములు, నీల నాగరాజు

# మృతుని కుటుంబానికి .. అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉన్న దౌడు రఘు కు వైద్య ఖర్చులకోసం

-రెండు కుటుంబాలకు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు

పరకాల నియోజకవర్గం నవంబర్ 6 తెలంగాణ పత్రిక

గీసుకొండ గ్రామానికి చెందిన సారంపల్లి గోపాల్ రెడ్డి, మరణించాడని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి అలాగే దౌడు రఘు తండ్రి ఎల్ల స్వామి అనారోగ్యాని గురయ్యాడని ( బ్రెయిన్ సర్జరీ) తెలుసుకొని ప్రజా సేవకులు, పేదల పెన్నిధి అల్లం బాలకిషోర్ రెడ్డి ఒక్కొక్కరికి 5,000 /- చొప్పున మొత్తం 10000 /- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్, అల్లం మర్రెడ్డి రడం భరత్ పిఎసిఎస్



రడం శ్రీధర్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దౌడు బాబు , కోల కుమార స్వామి మేకల యాకుబ్ .పొగాకు భిక్షపతి, దొనికేల రాములు,దౌడు సునీల్, రామా కుమారా స్వామి, దౌడు నర్సయ్య, రాగిరి రాజేందర్,మంద అనిల్,దౌడు రాజు, కురిమిల్ల,



వేణు, ఎండి షరీఫ్,దౌడు రాజేష్ , పాకనాటి సురేష్,కోట ఐలయ్య , దౌడు భిక్షపతి ,దౌడు రాంబాబు , కోట నగేష్ , దౌడు దేవేందర్,మేకల బాబు సరంపెల్లి రాజిరెడ్డి,చినగారి ఆనందం, చాపర్తి రాజు, చాపర్తి వరుణ్ దౌడు ఉప్పలయ్య, మేకల దయాకర్ నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

# నేడు "వందేమాతరం" సామూహిక గీతాలాపన

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

సంగారెడ్డి నవంబర్ 06 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి

మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) సంగారెడ్డి కలెక్టరేట్ జిల్లా కార్యాలయల ఆవరణలో ఉదయం 10 గంటలకు సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్, గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు,



ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఉదయం 10 గంటలకు వందేమాతర గేయాన్ని ఆలపించాలని సూచించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగావందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం సంబంధిత ఫోటోలు , వివరాలను అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని అధికారులను ఆదేశించారు.

# నేడు జిల్లావ్యాప్తంగాభారత జాతీయ గీతం "వందేమాతరం"

-సామూహిక గానం

కామారెడ్డి ,నవంబర్ 6, ( తెలంగాణ పత్రికప్రతినిధి)

శుక్రవారం ఉదయం 10 గంటలకు కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించా లని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గానం – నవంబర్ 7 శుక్రవారం ఉదయం 10 గంటలకు భారత జాతీయ గీతం "వందేమాతరం" రచయిత శ్రీ బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించిందని ఈ కార్యక్రమాన్ని ఐడి పోసిలో



ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భాన్ని రాష్ట్రవ్యాప్తంగా సముచితంగా స్మరించుకోవడానికి, నవంబర్ 7, 2025 ఉదయం 10:00 గంటలకు అన్ని కలెక్టరేట్ లో, ప్రభుత్వ కార్యాలయాలలో వందేమాతరం అధికారిక వెర్షన్‌తో సామూహిక గానం నిర్వహించాలని, అన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ, ప్రైవేట్ లలో సామూహిక గానం ఆలపించాలని , ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ అదనపు కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమం ద్వారా భారత జాతీయ గీతానికి గౌరవప్రదమైన నివాళి అర్పించడం, దేశభక్తి భావనను బలపరచడం లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొందన్నారు.

# వందేమాతరానికి 150 ఏళ్ళు

-తల్లీ నీకు వందనాలు

-పుట్టా శ్రీనివాస రావు

నవంబర్ 6, ( తెలంగాణ పత్రికప్రతినిధి)

స్వతంత్ర ఉద్యమ సమయంలో సమరయోధులకు స్ఫూర్తినిచ్చి ఉద్యమానికి మరింత ఊపు అందించిన వందేమాతరం గీతం అవతరించి శుక్రవారం నాటికి 150 ఏళ్లు పూర్తయింది. దీంతో దేశవ్యాప్తంగా సంబరాలు నిర్వహించుకోవాలని కేంద్రం ఆదేశించింది. వందేమాతరం అన్న పిలుపు "అమ్మ" అనే పిలుపులోని ఆప్యాయత, ప్రేమ, భక్తిని కలగజేస్తుంది. వందేమాతరం గేయం ఇది కేవలం ఒక పాట కాదు,అది ఒక జాతిని మేల్కొలిపిన శక్తి.ఆధ్యాత్మిక వేత్తలు దీన్ని 'సాక్షాత్తు ఋషి వాక్కు'గా విశ్లేషిస్తే,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న విప్లవమకారులు దీన్ని "పోరాట స్ఫూర్తి గేయం"గా పరిగణించారు. దేశమాతకు అంకితమైన "వందేమాతరం" గీతానికి నవంబర్ 7వ తేదీకి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు వందేమాతరం పూర్తి గేయం



నేర్చుకుందాం.వందేమాతరం 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఈనెల 7న ఉదయం10 గంటలకు దేశ ప్రజలంతా వందేమాతర గేయం ఆలపించాలని కేంద్రం కోరింది. 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ గీతాన్ని 1875లో బంకించంద్ర ఛటోపాధ్యాయ రచించారు. 2025 నవంబర్ 7న భారతదేశం వందేమాతరం గీతానికి 150 సంవత్సరాల ఉత్సవాన్ని జరుపుకుంటున్నది. చారిత్రక ప్రాధాన్యం వందేమాతరం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. 1896లో కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ మొదటిసారి ఈ గీతాన్ని ఆలపించారు.స్వాతంత్ర్య సమరయోధులు దీనిని సమర నినాదంగా, ఐక్యత, త్యాగానికి ప్రతీకగా ఉపయోగించారు.వందేమాతరం "ఆనందమఠ్" నవలలో భాగంగా రాయబడింది.1950 జనవరి 24న భారత రాజ్యాంగ పరిషత్తు వందేమాతరాన్ని జాతీయ గీతంగా ప్రకటించింది. వందేమాతరం గీతం మన భారతదేశ ప్రజలు, వారి ఐక్యత, జాతీయ గౌరవానికి, దేశభక్తిని పెంపొందించే అద్భుతమైన గీతంగా నిలుస్తోంది.